వాణిజ్ గ్రాంథాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

రాజమహేంద్రవరం
: fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

29-3-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 56 పేజీలు: 12 వెల: 6.50

అమెరికా అధ్యక్షుల్లో టాప్ బిలియనీర్ ట్రంప్
అరవింద్ కేజ్రీవాల్‌పై మరో కేసు నమోదు

5లో



# విలవిల్లాడిన మయన్మార్, థాయ్‌లాండ్

శుక్రవారం మయన్మార్‌లో పలు భవనాలు నేలమట్టమైన దృశ్యం



భూకంప బాధితులకు సహాయకార్యక్రమాలు చేస్తున్న దృశ్యం

**• పలుమార్లు భూకంపాలతో రెండు దేశాల్లో తీవ్ర నష్టం • రిక్టర్ స్కేలుపై 7.7 తీవ్రత • పలు భవనాలు, వంతెనలు, ఆలయాలు నేలమట్టం • 150 మంది పైగా మృతి, 700 మందికి పైగా గాయాలు**

**బ్యాంకాక్, మార్చి 28:** లిప్తపాటు కాలంలోనే రెండుదేశాల్లో తీవ్రస్థాయిలో నెలకొన్న భూకంపాలు అనేక భవనాలను నేలమట్టంచేసాయి. శిథిలాల కింద చిక్కుకున్న ప్రజల ఆర్తనాదాలతో ఆ నగరాలు నిండిపోయాయి. వెయ్యిపడకల ఆసుపత్రికూడా నిమిషాల్లో కుప్పకూలి పోయింది. ఎంతమంది విగత జీవులయ్యారో కూడా వివరాలుఅందనిపరిస్థితి. మైన్మార్, బ్యాంకాక్‌లలో జరిగిన భూకంపాలు తీవ్రత రిక్టర్‌స్కేలుపై 7.7గా నమోదయింది. మైన్మార్‌లో వరుసగా రెండుసార్లు కంపించిన భూమి తీవ్రత ఎక్కువగా ఉంది. వరుసగా మొదటిసారి 6.4, రెండోసారి 7.7స్థాయితీవ్రతతో ఉన్నట్లు జియలాజికల్ సర్వే అధికారులు ప్రకటించారు. థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లోసంభవించిన భూకంపం తీవ్రత7.3గా నమోదయింది. భారత్ సహా ఆగ్నేయాసియా దేశాల్లోకూడా ఈ ప్రభావం కనిపించింది. భూకంపంధాటికి మైన్మార్‌లో సుమారు 150మందికిపైగా చనిపోయినట్లు సమాచారం. మైన్మార్‌లో వెయిపడకల ఆసుపత్రి క్షణాల్లో నేలకూలడంతో దట్టమైన మట్టిపొగ ఆవహించింది. దీన్నిచూసి భయకంపితులైన ప్రజలు ఆప్రాంతం నుంచి పరుగులుతీసారు. బ్యాంకాక్‌లోని అత్యంత రద్దీగా ఉన్న చౌటుచక్ >>2

# 2029నాటికి 20 లక్షల ఉద్యోగాలు: మంత్రి లోకేష్



ఉద్యోగాల కల్పనపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో లోకేష్

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 2029నాటికి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. 20లక్షల ఉద్యోగాల కల్పనపై ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉపసంఘం రెండో సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఇప్పటి వరకు వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనతో పాటు ఎంవోయూల స్థితిగతులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు మంత్రులకు వివరించారు. మైనింగ్ రంగంలోనూ విస్తృతఅవకాశాలు ఉన్నాయని, ఈరంగంపైనా దృష్టిసారించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. **8లక్షల73వేల 220 కోట్ల పెట్టుబడులు:** ఇప్పటి వరకు >>2

## ఎఐ, డీప్ టెక్నాలజీకి
# కేంద్రంగా ఎపి

ఐఐటి మద్రాస్ భాగస్వామ్యంతో ఎపిలో క్వాంటమ్ వ్యాలీ

అమెరికా సంపన్న ప్రాంతాల్లో తెలుగు, తమిళులే అధికం

చెన్నైలోని ఐఐటిలో జరిగిన స్కాలర్స్ సమ్మిట్‌లో సిఎం చంద్రబాబు



చెన్నై ఐఐటి సదస్సులో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు



ఐఐటి సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

**విజయవాడ,మార్చి28.ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ రాజధాని అమరావతిలో ఐఐటీ మద్రాస్ సహకారంతో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తామని, 1995లో హైదరాబాద్ హైటెక్ సిటీని స్థాపించిన విధంగా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ, డీప్ టెక్నాలజీకి కేంద్ర బిందువుగా మార్చుతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భారతదేశంలో 65 శాతం మంది ఏఐ వినియోగిస్తున్నారని, ఇది ప్రపంచ సగటు 30 శాతం కన్నా అధికమన్నారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి కొత్త సాంకేతికతలో విద్యార్థులు ముందుండా >>2

# భారతీయ శక్తిమంతుల జాబితాలో ప్రధాని మోడీ-1, సిఎం చంద్రబాబు-14



ప్రధాని మోడీ (1) సిఎం చంద్రబాబు (14) అమిత్‌షా (2) రాహుల్‌గాంధీ (9)



పవన్ కల్యాణ్ (72)

ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్- 2025 సర్వే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి28:** గత ఏడాది ఈ జాబితాలో చోటు దక్కించుకోని ఏపి సిఎం నారా చంద్రబాబునాయుడు ఈసారి 14వ స్థానంలో నిలిచారు. తన పరిపాలనా నైపుణ్యం ప్రభావంతమైన రాజకీయంతో తెలంగాణ ముఖ్య >>2

# రేపు పి-4 విధానం మొదలు

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సచివాలయం వెనుక ఈనెల 30వ తేది ఆదివారం మధ్యాహ్నం పి4 విధానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించనున్న నేపథ్యంలో అందుకు సంబంధించి ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. పి4(ప్రభుత్వ,ప్రైవే >>2







శుక్రవారం మయన్మార్, థాయిలాండ్‌లో సంభవించిన భూకంపాలకు ధ్వంసమైన పలు భవనాలు



క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్న దృశ్యం

# మయన్మార్, థాయిలాండ్

మార్కెట్‌లో ఈ భవనం కూలిందని, తమ బృందాలు తక్షణమే అక్కడకు చేరుకుని రక్షణ చర్యలు ప్రారంభించినట్లు ఉన్నతాధికారి చెప్పారు. రిక్టర్ స్కేలుపై 6.4తీవ్రతతో రావడంతో ప్రజలను నివాసాలనుంచి ఖాళీచేయించారు. థాయిలాండ్ భూకంపంలో నలుగురు మృతిచెందారని, 700 మందికిపైగా గాయపడినట్లు ప్రభుత్వం ప్రకటించింది. చైనాలోకూడా ఈ భూప్రకంపనలు సంభవించాయి. మైన్మార్‌లో భూకంపం 10 కిలోమీటర్ల లోతున సంభవించిందని అమెరికా జియలాజికల్‌సర్వే, జర్మనీ జిఎఫ్‌జడ్ కేంద్రాలు వెల్లడించాయి. దేశంలోని రెండో అతిపెద్ద నగరం మందాలై ఈభూకంప ప్రాంతానికి సమీపంలో ఉంది. మాజీ రాయల్‌పేలస్ భవనాలు ధ్వంసం అయ్యాయి.భూకంపాలు తరచూ వస్తుండటంతో ఎక్కువశాతం భవనాలు తక్కువ అంతస్తుల్లోనే నిర్మించుకుంటుంటారు. 90 ఏళ్ల నాటి వంతెన కూడా కూలిపోయింది. మైన్మార్ అతిపెద్దనగరం యాంగాన్‌లో కూడా అధికశాతం భవనాలు బీటలు వారాయి. కొన్ని దెబ్బతిని కూలిపోయాయి. మైన్మార్ రాజధాని నాయ్‌పైతాలో కూడా మతపరమైన భవనాలకు భూకంపప్రభావం ఒత్తిడి ఆకాశహర్మ్యాలు అధికంగా ఉన్న బ్యాంకాక్‌లో నివాసితులు ఎత్తయిన ప్రాంతంలో ఉండటానికి ఇష్టపడుతుంటారు. థాయిలాండ్ ప్రధానమంత్రి పేతోంగ్‌తార్న్ షినవత్రా అత్యవసర సమావేశం నిర్వహించి భూకంప ప్రభావంపై తక్షణ చర్యలుచేపట్టాలని ఆదేశాలు జారీచేసారు. రెండుదేశాల్లోనూ ఈభూకంప ప్రకంపనల ధాటికి పలు భవంతులు నేలమట్టం అయ్యాయి. ఒక భారీ భవంతిపై అంతస్తులో ఉన్న స్విమ్మింగ్‌పూల్‌లోని నీరు కిందకుపడిపోయిన దృశ్యాలు వైరల్ అయ్యాయి నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం పేకమేడలా కూలిపోయింది. మొత్తం 43 మంది కార్మికులు ఈభవనం శిథిలాలకింద చిక్కుకున్నట్లు అంచనా. బ్యాంకాక్ భూకంప ప్రభావంతో థాయిలాండ్ ప్రధాని బ్యాంకాక్‌లో అత్యవసరపరిస్థితిని ప్రకటించారు. నగరంలో మెట్రోరైలు సేవలు నిలిపివేసారు. అనేకభవనాలకు పగుళ్లు ఏర్పడటంతో ఉద్యోగులు, ప్రజలు వాటిలోకి వెళ్లేందుకు భయపడుతున్నారు. ఇప్పటికీ ప్రజలు వీధుల్లోనే ఉన్నారు. బ్యాంకాక్‌లో కూలిపోయిన భారీభవనం కింద సుమారు 320 మందివరకూ పనివారున్నట్లు అంచనా. ఇక మైన్మార్‌లో అయితే రాజధాని నాయ్‌పైథాలో ప్రధాన రహదారులు ప్రకంపనలకు చీలిపోయాయి. మాండలేప్రాంతంలో ప్రాణనష్టం అధికంగా ఉంటుందనిఅధికారులు చెపుతున్నారు. రెండేళ్లక్రితం మైన్మార్‌లో వచ్చిన భూకంపం కారణంగా 53 వేలమందిప్రాణాలు కోల్పోయారు. ఈసారి కూడా అదే తీవ్రతతో రావడంతో ప్రాణనష్టం భారీగా ఉంటుందని అంచనా. రాజధానిలో కూలిన వెయ్యిపడకల ఆసుపత్రితోపాటు మాండలే నగరంలోని ఐకానిక్ వందేళ్లబ్రిడ్జి, ఎత్తయిన ఆలయాలు, గోపురాలు భూకంప తీవ్రతకు కుప్పకూలాయి. బ్యాంకాక్‌లో నిర్మాణంలో ఉన్న ఎత్తయిన వంతెన కూలి 100మందికిపైగా గల్లంతయ్యారని థాయిలాండ్ రక్షణ మంత్రి వెల్లడించారు. ఇక మైన్మార్‌లోని మాండలే నగరంలో అనేకభవనాలు కూలిపోయాయి. 13 మందిమృతిచెందితే 300 మందికిపైగా గాయపడినట్లు అధికారులు చెప్పారు.

ప్రపంచంలో భూకంపాలు అత్యధికంగా సంభవించే దేశాల్లో మైన్మార్‌కూడా ఉంది. ఇండియన్ టెక్టానిక్ ప్లేట్, బర్మా మైక్రోప్లేట్‌మధ్య సుమారు 1200 కిలోమీటర్లప్రదేశం ఉంది. ఇక్కడ అనేకపర్యాయాలు భూకంపాలు సంభవించాయి. గత వందేళ్లలో మైన్మార్‌లో ఆరు తీవ్రకంటే ఎక్కువగా 14 భూకంపాలు వచ్చినట్లు బ్రిటిష్ జియలాజికల్ సర్వే కేంద్రం శాస్త్రవేత్త బ్రియాన్ బాప్టై వెల్లడించారు. శుక్రవారం ఒక్కరోజే ఆరుభూకంపాలు నమోదయిందని నేషనల్‌సెంటర్‌ఫర్ సిస్మాలజీ ప్రటించింది. 7.7 తీవ్రత ఎక్కువ ఉందని, అతి తక్కువగా 4.3 తీవ్రతతో నమోదయినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. రెండేళ్లక్రితం తుర్కియే, సిరియాల్లో సంభవించిన భూకంపం ఇదే తీవ్రత అంటే 7.8 తీవ్రతతోనే నమోదయింది. అయితే వాటిలో 53వేలమందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

**స్పందించిన భారత్, తోడుగా ఉంటాం: ప్రధానిమోడీ**

మైన్మార్, థాయిలాండ్ దేశాలను వరుసభూకంపాలు వణికించిన భూప్రళయంపై ప్రధాని నరేంద్రమోడీ స్పందించారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో రెండు దేశాలకు భారత్ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. భూకంప ప్రభావంపై ఎంతో ఆందోళనగా ఉందని, అక్కడి ప్రజలంతా సురక్షితంగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు మోడీ తెలిపారు. వారికి అవసరమైన సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని, సహాయక చర్యలపై ఆదేశ ప్రభుత్వాలతో నిరంతరం సంప్రదింపులు జరపాలని కేంద్ర విదేశాంగశాఖను కోరినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను కూడా ప్రారంభించినట్లు విదేశాంగ శాఖ ప్రకటించింది.

# 2029నాటికి 20 లక్షల ఉద్యోగాలు మంత్రి లోకేష్

>> కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా 8 లక్షల 73 వేల 220 కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని, తద్వారా 5లక్షల 27 వేల 824 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ పోర్టల్‌ను సమర్థంగా తీర్చిదిద్దాలని అధికారులను లోకేశ్ ఆదేశించారు. భూ కేటాయింపులు, అనుమతులకు సంబంధించిన అన్ని వివరాలు ట్రాకర్‌లో ఉంచాలన్నారు. దేశంలో ఉన్న అన్ని పెద్ద కంపెనీలను రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానించాలన్నారు. ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన కంపెనీలు మరింత విస్తరించేలా వారిలో నమ్మకం కల్పించాలని ఈ సందర్భంగా లోకేశ్ తెలియజేశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపిస్తున్నారని, వారికి అవసరమైన భూకేటాయింపులతో పాటు అనుమతులు, రాయితీలు త్వరితగతిన మంజూరు చేయాలని సూచించారు. ఎంఎస్‌ఎంఈలను పెద్దఎత్తున ప్రోత్సహించాలని ఐటీఐ, పాలిటెక్నిక్‌ల ద్వారా పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను అందించాలని దిశానిర్దేశం చేశారు. పర్యాటక రంగంలో పెట్టుబడుల ఆకర్ష ణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని లోకేశ్ అధికారులను ఆదేశించారు. మైనింగ్ రంగంపైనా విస్తృత అవకాశాలు ఉన్నాయని ఈ రంగంపైనా దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి.నారాయణ, ఎంఎస్‌ఎంఈ, సెర్ప్‌శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఉన్నతాధికారులు అజైయ్‌జైన్, ఎన్.యువరాజ్, కాటమనేని భాస్కర్, ప్రవీణ్ కుమార్, సాయికాంత్ వర్మ, ఎమ్.అభిషిక్త్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ శక్తిమంతుల జాబితాలో
# ప్రధాని మోడీ-1, సిఎం చంద్రబాబు-14

>> మంత్రి రేవంత్ రెడ్డి అత్యంత శక్తిమంతమైన నాయకునిగా నిలిచారు. ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 2025 సంవత్సరానికి సంబంధించి దేశంలోని వివిధ రంగాల్లో అత్యధిక శక్తిమంతులైన 100 మంది ప్రముఖులతో జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 28వ స్థానం దక్కించుకున్నారు. 2024 సంవత్సరపు జాబితాలో 39 స్థానంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది కాలంలోనే ఏకంగా 11 స్థానాలు ఎగబాకి 28వ స్థానానికి చేరుకోవడం విశేషం.

దేశంలో రాజకీయ, వ్యాపార, క్రీడా, వినోద రంగాల్లో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు ఈ జాబితాలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర పాలనలో తీసుకువచ్చిన మార్పులు, వ్యూహాత్మక రాజకీయ కార్యకలాపాలు, దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో పోషిస్తున్న ప్రముఖమైన పాత్రతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ గుర్తింపు లభించింది. ఇప్పుడు జాతీయ విధానాల రూపకల్పనలో మరింత ప్రభావం చూపుతున్నారనడానికి ఇదే నిదర్శమని వారు పేర్కొన్నారు.

**మరోసారి అగ్రస్థానంలో నిలిచిన ప్రధాని మోడీ, ర్యాంకింగ్‌లో చంద్రబాబు,పవన్‌లకు కూడా చోటు** మోస్ట్ పవర్‌ఫుల్ ఇండియన్స్ జాబితాలో ప్రధాని నరేంద్రమోడీ మరోసారి టాప్‌లో నిలిచారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రూపొందించిన 2025 టాప్ 100 ఇండియన్ ప్రభావశీలుర జాబితాలో ప్రధాని ఫస్ట్ ప్లేస్‌లో నిలిచారు.జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత చరిత్రాత్మకంగా మూడోసారి కేంద్రంలో ప్రధానిగా పగ్గాలు చేపట్టడం ఆయన పట్ల ప్రజాధారణ తగ్గకుండా చేసిందని ఈ నివేదిక పేర్కొన్నది. రెండో స్థానంలో అమిత్‌షా,మూడో స్థానంలో కేంద్ర మంత్రి జైశంకర్,నాలుగో స్థానంలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ నిలవగా లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ 9వ స్థానంలో నిలిచారు. తెలుగు రాష్ట్రాల నుంచి తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి,ఏపి సిఎం చంద్రబాబునాయుడు,ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసి,టాలీవుడ్ స్టార్ అల్లు అర్జున్ మినహా మిగతా తెలుగువారి ఎవరికీ చోటు దక్కలేదు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడించటానికి కూటమి అవసరమని గ్రహించిన చంద్రబాబు 2024 అసెంబ్లీ,లోక్‌సభ ఎన్నికల్లో జనసేన,బిజెపితో పొత్తు పెట్టుకుని విజయం సాధించారు. మళ్లీ జాతీయ రాజకీయాల్లో కీలక మిత్రపక్షంగా నిలిచారు. స్వర్ణాంధ్ర-2047ను అమలు చేయడం. సూపర్ 6 హామీలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఈ నిదేవిక పేర్కొన్నది.

ఏపీ డీప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ గత ఏడాది ఈ జాబితాలో చోటు లేకపోయినా ఈసారి 73వ స్థానంలో నిలిచారు. ఈ జాబితాలో తెలంగాణ,ఏపీ తాజా మాజీ సిఎంలు కెసిఆర్,జగన్‌కు చోటు దక్కలేదు. అలాగే కెటిఆర్,లోకేశ్‌కు సైతం స్థానం దక్కలేదు. బిహార్‌లో అధికారంలో లేకపోయినా ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ 86,యుపి మాజీ సిఎం అఖిలేశ్ యాదవ్‌కు 87వ స్థానాలు దక్కాయి.

ఇటీవల ఢిల్లీ సిఎంగా బాధ్యతలు చేపట్టిన రేఖా గుప్తా ఈ జాబితాలో 65వ ర్యాంక్‌లో నిలిచారు. టాలీవుడ్ యాక్టర్ అల్లు అర్జున్ జాబితాలో 92వ స్థానంలో నిలిచారు. టాలీవుడ్ నుంచి మిగతావారెవరికి స్థానం దక్కలేదు. క్రికెటర్లలో రోహిత్‌శర్మ 48,విరాట్ కోహ్లీకి 72,బూమ్రా 83 స్థానం దక్కించుకున్నారు. అలియా బట్ 100వ స్థానంలో ఆఖరులో నిలిచారు.వీరితో పాటు 10,11వ స్థానాల్లో ముకేశ్ అంబానీ,గౌతం ఆదానీలు నిలిచారు. చెస్ విశ్వనాథ్,సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నాతో పాటు తదితరులు జాబితాలో చోటు దక్కించుకున్నారు.

# రేపు పి-4 విధానం మొదలు

>> ట్,(ప్రజల,భాగస్వామ్యం)తో సమాజంలోని పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఈకార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోంది.ముఖ్యంగా సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను దత్తత తీసుకుని వారికి అండగా నిలిచి పేదరికం నుండి పైకి తీసుకురావాలనే ఆశయంతో పి4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఇప్పటికే ఈ పీ4 విధానంపై ప్రభుత్వం ప్రజల నుంచి సూచనలు,సలహాలు స్వీకరించడం జరుగుతోంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న పి4 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉగాది పర్వదినం నాడు అమరావతి వేదికగా నిలవనుంది.30వ తేదీ సాయంత్రం 5గం.ల నుండి రాత్రి 7గం.ల వరకూ ఈకార్యక్రమం జరగనుంది. ఈకార్యక్రమానికి వచ్చే వారందరినీ ఆదివారం మధ్యాహ్నం 3గం.ల లోపు వేదిక వద్దకు తీసుకు వచ్చేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుండి స్వయం సహాయక సంఘాలు, విద్యార్థులు,రైతులు,ఉపాధి కూలీలను ఆహ్వా నించి ప్రత్యేక బస్సులు ద్వారా తీసుకురానున్నారు.సుమారు 13వేల మందిని ఈ కార్యక్రమానికి తరలించనుండగా సమీప జిలాల్లైన ఏలూరు,కృష్ణా,ఎన్టీఆర్,గుంటూరు జిల్లాల నుండి సుమారు 7వేల మందిని,



పి4 విధానం ప్రారంభానికి అమరావతిలో ఏర్పాటు చేస్తున్న వేదిక

పల్నాడు,తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల నుండి కనీసం 500 మంది వంతున మిగతా జిల్లాల నుండి 300 మంది వంతున,దూర ప్రాంత జిల్లాలైన మన్యం,అల్లూరి సీతారామ రాజు, చిత్తూరు,అన్నమయ్య, కర్నూల్,అనంతపురం,శ్రీ సత్యసాయ జిల్లాల తీసుకురానున్నారు. ఇందుకు అవసరమైన ఆర్టీసీ బస్సులను ఆయా జిల్లాల నుండి అందుబాటులో ఉంచారు. బస్సులు ద్వారా సురక్షితంగా కార్యక్రమానికి తీసుకువచ్చి తిరిగి గమ్య స్థానాలకు చేర్చేందుకు వీలుగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది.ప్రజలను తరలించే ప్రక్రియను రాష్ట్ర స్థాయి నుండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయిలో స్టాంప్స్ అండి రిజిస్ట్రేషన్ శాఖ ఐజి హరినారాయణను మరో ముగ్గురు ఉన్నతాధికారులను ప్రభుత్వం ప్రత్యే కంగా నియమించింది.అలాగే ప్రతి జిల్లాకు ఒక నోడల అధికారిని,ప్రతి బస్సుకు ఒక లైజన్ అధికారిని నియమించారు. అమరావతికి సమీప జిల్లాల నుండి తరలించే వారిని అదే రోజు ఉదయం బయలు దేరే విధంగా చూసుకుని వారికి అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజన ఏర్పాట్లు, దూర ప్రాంత జిల్లాలకు చెందిన వారు ఒక రోజు ముందే బయలుదేరాల్సి ఉన్నందున రెండు రోజులకు తగిన వసతి ఏర్పాట్లు చేయనున్నారు. కాగా సభా వేదిక వద్ద ఇప్పటికే ఏర్పాట్లన్నీ శరవేగంగా జరుగుతు న్నాయి ముఖ్యంగా సభా ప్రాంగణంలో వాటర్ ప్రూఫ్ జెర్మన్ టెంట్లుఏర్పాటు,గ్రౌండ్ చదును చేసే ప్రక్రియ జరుగుతోంది.అలాగే సభా వేదిక వద్ద పనులు, విఐపిలు,ఇతర వాహనాల పార్కిం గ్ తదితర ప్రాంతాలను జెసిబిలతో చదును చేసే పనులను యుద్ధప్రాదిపతికన నిర్వహిస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2% డిఎ పెంపు



**న్యూఢిల్లీ, మార్చి 28:** కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు రెండుశాతం కరవు భత్యంపెంచుతున్నట్లు కేంద్రంప్రకటించింది. మూలవేతనానికి ఈ డిఎను 53శాతంవరకూ పెంచింది. ఇపుడు తాజా పెంపుతోమూల వేతనంలో 55శాతంకు డిఎ పెరిగినట్లయింది. 8వ పేకమిషన్ ఏర్పాటు కొత్తజీతాల వచ్చే సందర్భంలో అంతకుముందే కేంద్ర కేబినెట్ రెండుశాతం డిఎ పెంపును ఆమోదించింది. ఈ పెంపుతో డిఎ ఇపుడు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 55శాతంగా నిలుస్తుంది. ధరలపెరుగుదలకు అనుగుణంగా ద్రవ్యోల్బణం పరిగణనలోనికి తీసుకుని ఈ డిఎను కేంద్రం పెంచుతూ వస్తుంది. గత ఏడాది అక్టోబరులోనే 3శాతం పెంచింది. దీనితో గత ఏడాది 53శాతానికి డిఎపెరిగింది. ఇపుడు రెండుశాతంతో మొత్తం మూలవేతనంతోపాటు అదనంగా బేసిక్‌పేకు 55శాతం మేర డిఎ పెంచుతున్నట్లు తేలింది. ఈ ఏడాదిజనవరిలోనే కేంద్రం 8వ పేకమిషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈకమిటీకి ఛైర్మన్; కనీసం ఇద్దరుసభ్యులను నియమించాల్సి ఉంది. డిఎ, డిఆర్‌లు ద్వైవార్షికపద్ధతిలో సవరణ జరుగుతుంది. పేకమిషన్ చర్చలు సంప్రదింపులకు ముందుగానే ఈ డిఎ, డిఆర్‌ల చేర్పు ఉంటుంది. ఉద్యోగ సంఘాలు ఈ రెండు విభాగాలను బేసిక్ వేతనంతో కలపాలని 8వ పేకమిషన్ నివేదికకు ముందుగానే జరగాలని కోరుతున్నాయి. ఐదో పే కమిషన్ కింద బేసిక్‌పేతో డిఎను కలపాలన్న సిఫారసు ఉంది. డిఎ 50శాతం దాటితో వేతనంలో కలపాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వ సమీకృత డిఎతో బేసిక్‌పే 2004లో వచ్చింది. ఆ తర్వాత ఈ విధానాన్ని నిలిపివేసారు. ఆరు,ఏడు పేకమిషన్ల నివేదికలు వచ్చాక మళ్లీ అమలుకు రాలేదు. ప్రస్తుత డిఎ పెంపువల్ల 53 లక్షలమంది ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షల మందికిపైగా ఉన్న పింఛన్ దార్లకు మేలు జరుగుతుందని అంచనా.

# ఎఐ, డీప్ టెక్నాలజీకి కేంద్రంగా ఎపి

>> లని సూచించారు. చెన్నైలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మద్రాస్‌లో జరిగిన ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్ 2025కు సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సీఎం సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగించారు. యువత ఉత్సాహం భవిష్యత్తు ఆవిష్కరణలకు నాంది పలుకుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. నూతన ఆవిష్కరణల సృష్టికర్తలు నేటి యువతరమే అని చంద్రబాబు స్పష్టం చేశారు. ఐఐటీలో 30 శాతం విద్యార్థులు తెలుగువారు ఉండటం గర్వకారణమని తెలిపారు. విద్యాభ్యాసం పూర్తయ్యాక ఎంత సంపాదిస్తాం అని సగటు విద్యార్థుల ఆలోచనలకు భిన్నంగా ఐఐటీ విద్యార్థులు ఉంటారని వెల్లడించారు.

విద్యాభ్యాసం తర్వాత నూతన స్టార్టప్ లతో వ్యాపారస్థులుగా స్థిరపడాలనే ఆలోచనలు ఐఐటీ విద్యార్థులవని పేర్కొన్నారు. రాజకీయ సంస్కరణలు ఆర్థిక సంస్కరణల్లో జరిగిన విప్లవాత్మక మార్పులకు రష్యా,చైనాలే ఉదాహరణలని స్పష్టం చేశారు. రాజకీయ సంస్కరణల వైపు వెళ్లిన రష్యా చిన్న చిన్న దేశాలుగా విడిపోయిందని గుర్తు చేశారు. ఆర్థిక సంస్కరణల వైపు వెళ్లిన చైనా మాత్రం ప్రపంచంలో 2వ స్థానంలో నిలిచిందన్నారు. దేశంలో ఆర్థిక సంస్కరణల్లో భాగంగా టెలికమ్యూనికేషన్స్, ఐటీని పెద్ద ఎత్తున ప్రోత్సహించామని తెలిపారు. హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ ఏర్పాటు కోసం బిల్‌గెట్స్‌ని ఒప్పించిన అనుభవాలను విద్యార్థులతో సీఎం పంచుకున్నారు.

నూతన ఆవిష్కరణల సృష్టికర్తలు నేటి యువతరమే అని స్పష్టం చేశారు. ఐఐటీ మద్రాస్‌లో 30శాతం విద్యార్థులు తెలుగువారు ఉండటం గర్వకారణమని తెలిపారు. నేటి యువత గ్లోబల్ లీడర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. అమరావతిలో ఏర్పాటు చేసే క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ గేమ్ ఛేంజర్ కానుందని చంద్రబాబు తెలిపారు. దేశంలోనే ప్రప్రథమంగా క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతిలో ఏర్పాటు కానుందన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసే క్వాంటమ్ కంప్యూటింగ్ టవర్ దేశానికే తలమానికం కానుందన్నారు. కేంద్ర ప్రభుత్వంతోపాటు వివిధ దిగ్గజ కార్పోరేట్ సంస్థలు ఇందులో భాగస్వామ్యం అవుతాయన్నారు. ఇప్పటికే చేసుకున్న ఒప్పందంతో త్వరలోనే ఏపీకి గూగుల్ రానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

ఇప్పుడు ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాల్లో నంబర్ వన్‌గా ఉందన్నారు. ఆన్‌లైన్ కోర్సులు కూడా అందిస్తోందని పేర్కొన్నారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాలు అందుకుందని గుర్తుచేశారు. ఇక్కడి స్టార్టప్‌లు 80 శాతం విజయవంతమవుతున్నాయన్నారు. ఈ ఐఐటీలో సుమారు 3540 శాతం తెలుగు విద్యార్థులే ఉన్నారన్నారు. ఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగని కీర్తించారు. ఆర్థిక సంస్కరణలు దేశ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చేశాయన్నారు.

అభివృద్ధి సాధించాలంటే సుస్థిర పాలన అవసరం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఐటీ విధానం దేశానికే మార్గదర్శకంగా నిలిచింది. ఏఐ వినియోగాన్ని మరింత ప్రోత్సహిస్తాం. భారతదేశం డేటా సేకరణలో ముందుంది. నేను చేతి వేలుకు పెట్టుకున్న రింగ్ నా ఆరోగ్యం ఎలా ఉందో కూడా ట్రాక్ చేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్‌కు కేంద్రంగా మార్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ప్రూఫ్‌ఆఫ్ కాన్సెప్ట్ అవకాశాలను కల్పిస్తాం. భారతదేశ ఆధునిక టెక్నాలజీ, సరైన నాయకత్వంతో అభివృద్ధి చెందుతుంది, అని సీఎం అన్నారు. ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.కామకోటి మాట్లాడుతూ సైబరాబాద్ అభివృద్ధికి మార్గదర్శకుడు చంద్రబాబు నాయుడు అని ప్రశంసల వర్షం కురిపించారు.

**బిల్‌గేట్స్‌తో 45 నిమిషాలు మాట్లాడా:** బిల్‌గేట్స్‌ను మొదట తాను కలుస్తానని అడిగినప్పుడు రాజకీయనేతలతో తనకు సంబంధం లేదని ఆయన అన్నారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఆయన్ను ఒప్పించి అపాయింట్‌మెంట్ తీసుకున్నానని, 45 నిమిషాలు మాట్లాడానని అన్నారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ సంస్థను నెలకొల్పాలని కోరినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు అదే మైక్రోసాఫ్ట్ సీఈవోగా తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల ఉన్నారని చంద్రబాబు వెల్లడించారు.

**ప్రపంచమంతా ఇండియా వైపు చూస్తోంది:** ఇప్పుడు ప్రపంచమంతా ఇండియా వైపు చూస్తోందని, ఇకపై భవిష్యత్ అంతా భారతీయులదే అని చంద్రబాబు అన్నారు. ఐఐటీ మద్రాస్ అనేక విషయాల్లో దేశంలో నెంబర్ వన్‌గా ఉందన్న చంద్రబాబు, ఆన్‌లైన్ కోర్సులు కూడా అందిస్తోందని తెలిపారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాలు అందుకుందని పేర్కొన్నారు. ఇక్కడి స్టార్టప్‌లు 80 శాతం విజయవంతం అవుతున్నాయని, ఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప అడుగు అని అభిప్రాయపడ్డారు. భారతదేశానికి జనాభా గొప్పవరం లాంటింది. మన దేశానికి ఇంకో 40 ఏళ్ల దాకా జనాభా సమస్య ఉండదు. దక్షణ భారతదేశంలో కూడా జనాభాను పెంచాల్సి ఉంది. అమెరికా దేశంలో అత్యధిక తలసరి ఆదాయం మన దేశీయులదే. అక్కడి ధనిక ప్రాంతాల్లోకి వెళ్లి చూస్తే తెలుగు, తమిళం వారే ఎక్కువ మంది ఉంటారు. భారతీయులు సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందుంటారు. సిలికాన్ వ్యాలీ, నాసా, వాల్ స్ట్రీట్‌లలో భారతీయుల ఆధిపత్యాన్ని సాధిస్తున్నారు.

**క్యాంటమ్ వ్యాలీగా అమరావతి:** భారత్‌కు ఉన్న గొప్ప వరం జనాభా అని చంద్రబాబు అన్నారు. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్య ఎదుర్కొంటున్నాయని, భారత్‌కు మరో 40 ఏళ్ల వరకూ జనాభా సమస్య లేదని పేర్కొన్నారు. అమెరికాలో అత్యధిక తలసరి ఆదాయం అమెరికన్ ఇండియన్లదే అని తెలిపారు. అమెరికాలోని ఖరీదైన ప్రాంతాల్లోకి వెళ్లి తెలుగు, తమిళంలో పిలిస్తే చాలామంది పోగవుతారన్నారు. భారతీయులు ప్రపంచంలో ఏ ప్రాంతంలో అయినా సర్దుకుపోగలుగుతారని, 2047 నాటికి భారతీయులు ప్రపంచంలోనే నెంబర్ వన్ అవుతారని అభిప్రాయపడ్డారు. భారతీయులు సాంకేతికతను త్వరగా అందిపుచ్చుకుంటారని, రానున్న రోజుల్లో అమరావతిని క్యాంటమ్ వ్యాలీగా నిలబెడతామని స్పష్టం చేశారు. నైపుణ్యం కలిగిన యువశక్తి మన సొంతమన్నారు.

**నా నివేదిక సత్ఫలితాలు ఇచ్చింది**

అంతా కలిసికట్టుగా పని చేస్తే 2047నాటికి దేశాన్ని నెంబర్1 స్థానంలో నిలబెట్టగలమని ముఖ్య మంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. భారతదేశం నెంబర్1 స్థానంలో ఉంటే అందులో తెలుగువారే ఎక్కువ ఉంటారన్నారు. నేర్చుకోవడం అనేది ప్రతి ఒక్కరికీ నిరంతర ప్రక్రియ కావాలని చెప్పారు. నేటి యువత గ్లోబల్ లీడర్లుగా ఎదగాలని ఆకాంక్షిం చారు. నేర్చుకోవటానికి రిటైర్మెంట్ అంటూ ఉండకూడదని స్పష్టం చేశారు. దేశంలో డిజిటల్ కరెన్సీకి మోదీ ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సహించిందని, డిజిటల్ కరెన్సీ వినియోగంపై తాను కేంద్రానికి ఇచ్చిన నివేదిక సత్ఫలితాలు ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రస్తుతం 6 లక్షల మంది ఇంటి నుంచే పని చేస్తున్నారని, వర్క్ ఫ్రమ్ హోం విధానాన్ని రానున్న రోజుల్లో 3040 లక్షలకు తీసుకెళ్లవచ్చని వ్యాఖ్యానించారు.

2047లో దేశాన్ని నెంబర్1 స్థానంలో నిలబెట్టడం మీ చేతుల్లోనే ఉందని విద్యార్థులతో చెప్పారు. చంద్రబాబు పరిచయ కార్యక్రమంలో విద్యార్థుల కేరింతలు, చప్పట్లతో ప్రాంగణమంతా మార్మోగింది. చెన్నైలో ముఖ్యమంత్రి చంద్రబాబు కు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. చంద్రబాబు పేరు ప్రస్తావనకు వచ్చినప్పుడల్లా ఐఐటీ విద్యార్థులు కేరింతలు కొట్టారు. 1991లో తీసుకొచ్చిన సంస్కరణలు ఎంపిక కాదని తప్పనిసరని తెలిపారు. రాజకీయ సంస్కరణలతో సోవియట్ రష్యా అనేక దేశాలుగా విడిపోయిం దన్నారు. అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిందని, ఆ తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆ దేశం ఎదిగిందని వివరించారు. భారత్ కూడా సంస్కరణల తర్వాత అభివృద్ధి బాట పట్టిందని, బ్రిటిష్‌వారు మన దేశం నుంచి అంతా తీసుకెళ్లారని ఒక్క ఇంగ్లీష్‌ను మనకు వదిలేశారన్నారు. 1990లలో కమ్యూనికేషన్ రంగంలో బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ గుత్తాధిపత్యం ఉండేదని ఆర్థిక సంస్కరణల తర్వాత కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేటు సంస్థల రాక ఓ గేమ్ ఛేంజర్ అని కొనియాడారు.

## వారం - వర్జ్యం

తేది : 29-03-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య సా.4.28
ఉత్తరాభాద్ర రా.7.26
వర్జ్యం ఉ.6.40-8.05,
2) తె.6.00-7.25
దు.ఉ.6.13-7.50
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. బంధువు లను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**మిథునం:** రుణబాధలు ఎదురైన నిదానంగా తీరుస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ప్రయాణాలు.

**కర్కాటకం:** బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**సింహం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**కన్య :** వసులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు.

**తుల :** చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఇంటా బయటా అనుకూలంగా వుంటుంది. వాహనాలు కొనుగోలు.

**వృశ్చికం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి. వస్తువుల కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**మకరం:** చర్చాగోష్ఠులలో పాల్గొంటారు. నూతన ఉద్యోగావకాశాలు పొందుతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. నూతన పరిచయాలు పెరుగుతాయి.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అటవీశాఖ బోటుషికారుపై స్పందించని టిటిడి

## - నిబంధనలు అతిక్రమించినా కేసుల్లేవు!

**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలకొండపై పాపవినాశనంలో రెండురోజుల క్రిందట ఏకంగా అటవీశాఖ వన్యప్రాణి విభాగం బోట్లపై షికారుచేయడం ఇప్పటికీ వివాదం సద్దుమణగలేదు. టిటిడి ఆధీనంలో ఉన్న పాపవినాశనమ్ జలాశయంలో ఏకంగా బోట్లను దించి షికారుచేయడాన్ని



భక్తులు తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఇప్పటివరకు జలాశయంలో బోటింగ్ యవ్వారంపై అటు టిటిడి అధికారులుగానీ ఇటు విజిలెన్స్, వాటర్‌వర్క్స్ విభాగాలు నోరుమెదపకపోవడం వెనుక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పుణ్యక్షేత్రంలో విహారయాత్రచేయడం ఎంతవరకు న్యాయమనే చర్చ తీవ్రస్థాయిలో రగడ జరుగుతోంది. ఏడుకొండలు స్వామివారివే అన్నపుడు కొండపై టిటిడి అనుమతి లేకుండా ఎవరూ కూడా ఎలాంటి చిన్నకట్టపుల్ల కూడా తీసుకుపోలేరు. అలాంటిది తాగునీటి జలాశయంలో మూడు బోట్లను దించి విహరించడం వెనుక పెద్ద దుమారం రేపుతోంది. గతంలో తిరుమలలో ఇంజనీరింగ్ పనులు పూర్తయిన తరువాత తుప్పుపట్టిన పాతవస్తువులు స్క్రాబ్ ను తీసుకెళ్లిన కూలీలను విజిలెన్స్ పట్టుకుని కేసులు నమోదు చేయించింది. అలాంటిది పాపవినాశనం డ్యామ్‌లో చట్టవ్యతిరేక కార్యకలాపాలంటూ అటవీశాఖ అధికారులు బోట్లతో నానా హంగామా చేయడం వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటనేది టిటిడికి అంతుబట్టని విషయంగా మారింది. గడచిన 48గంటలుగా కనీసం బోటింగ్‌పై టిటిడి అధికారులు నోరుతెరచి ఏమి జరిగిందనేది చెప్పకపోవడం వెనుక పెద్ద కుట్రేనని భక్తులు అపోహపడుతున్నారు. తిరుమలలో ఎలాంటి తప్పులు చేయకూడదని, పవిత్రతను కాపాడుతామని వారంరోజుల క్రిందట సిఎం చంద్రబాబునాయుడు ప్రకటన చేసినా మంగళవారం ఏకంగా పాపవినాశనమ్ డ్యామ్‌లో బోట్లు రావడం దేనికి సూచన అని రాజకీయపార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. తాగునీటి జలాశయమైన పాపవినాశనమ్‌డ్యామ్‌లో విహారయాత్రగా మార్చడం వెనుక అసలు ఏం జరుగుతుందనేది తిరుమల,తిరుపతివా సుల్లోనూ భక్తుల్లోనూ అనుమానాలు వీడటం లేదు. టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ అధికారులకుగానీ సమాచారం లేకపోవడం భద్రత డొల్లతనం తేటతెల్లం చేసింది. జలాశయం లోతు పూర్తిస్థాయి 697మీటర్లు నీటిమట్టంలో బోట్లు దింపి షికారు చేయడం వెనుక ప్రభుత్వ అటవీశాఖ వన్యప్రాణి విభాగం అధికారి తప్పిదమేమనేది భక్తుల్లో వినిపిస్తున్న వాదనలు. మరీ ఇంత జరిగినా టిటిడి ఇప్పటికీ నోరుమెదపకపోవడం మాత్రం అనుమానాలకు తావిస్తోంది. పుణ్యక్షేత్రం పవిత్రత కాపాడటానికి టిటిడి తొలినుండి అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. ఈ డ్యామ్‌లో బోటింగ్ కు ఎవరు అనుమతినిచ్చారు? అనేది బయటకు వెల్లడవ్వాల్సిన విషయం. అంతేగాక ఇదివరకు ఇలాంటి ఘటనలు ఎప్పుడూ చోటుచేసుకోలేదు.



మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలుపుతున్న లేపాక్షి ఉద్యోగులు

# లాభాల బాటలో లేపాక్షి హ్యాండీ క్రాఫ్ట్స్ షోరూమ్‌లు

## - చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** లేపాక్షి ఉద్యోగులకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తీపి కబురు తెలిపారు. గత ప్రభుత్వం నిలిపేసిన ఇన్సెంటివ్ లను పునరుద్ధరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో ఉద్యోగులకు ఇన్సెంటివ్ లు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీచేశారు. లేపాక్షి షోరూమ్ ల ద్వారా హ్యాండీ క్రాఫ్ట్స్ ఉత్పత్తుల విక్రయాలు పెంచేలా ఉద్యోగులకు ఇన్సెంటివ్ లు ఇస్తుండడం ఆనవాయితీగా వస్తోంది. కరోనా పేరుతో గత జగన్ ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఇన్సెంటివ్ లను అయిదేళ్ల నుంచి నిలిపేసింది. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడంతో, లేపాక్షి ఉద్యోగులకు ఇన్సెంటివ్ లను పునరుద్ధరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంతో పాటు దేశంలోని పలు నగరాల్లో 97 లేపాక్షి షోరూమ్ లున్నాయి. ఆయా షోరూమ్ ల ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి నెల వరకూ హ్యాండీ క్రాఫ్ట్స్ అమ్మకాల ద్వారా రూ.5.50 కోట్ల మేర లాభాలు ఆర్జించినట్లు మంత్రి సవిత శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. రూ.32.42 లక్షల మేర ఇన్సెంటివ్ లులేపాక్షి ద్వారా హ్యాండీ క్రాఫ్ట్స్ అమ్మకాలు మరింత పెరిగేలా, ఉద్యోగులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేసేలా ఇన్సెంటివ్ లు అందజేయాలని నిర్ణయించినట్లు మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం 202425 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉద్యోగులకు రూ.32.42 లక్షల మేర ఇన్సెంటివ్ లు అందజేస్తున్నామన్నారు. శాశ్వత ఉద్యోగులకు మూల వేతనంలో 2/3 మేర ఇన్సెంటివ్ మంజూరు చేశామన్నారు. లేపాక్షి షో రూమ్ ల్లో పనిచేసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు రూ.15 వేలు చొప్పున, రోజువారీ వేతనం తీసుకునే ఉద్యోగులకు రూ.4 వేల చొప్పున ఇన్సెంటివ్ లు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. లేపాక్షి ఉద్యోగులు ఉత్సాహంతో పనిచేసి, హ్యాండీ క్రాఫ్ట్స్ అమ్మకాలు మరింత పెంచడానికి ఇన్సెంటివ్ లు దోహదపడతాయని మంత్రి సవిత వెల్లడించారు. ఆకర్షణీయంగా లేపాక్షి షోరూమ్ ల అభివృద్ధిరాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న లేపాక్షి షో రూమ్ లను మరింత ఆకర్షణీయంగా అభివృద్ధి చేయనున్నామన్నారు.



మనక్ మంథన్‌లో ప్రమాణాలనిర్దేశంపై వివరిస్తున్న బిఐఎస్ సైంటిస్ట్‌డైరెక్టర్ వివేక్‌వర్ధన్ రెడ్డి

# విజయవాడ నేతృత్వంలో విజయవంతంగా మనక్ మంథన్

**విజయవాడ, మార్చి 28, ప్రభాతవార్త :** విజయవాడ బిఐఎస్ శాఖ ఆధ్వర్యంలో మనక్‌మందన్ విజయ వంతంగా నిర్వహించారు. విజయవాడ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఐఎస్ 11652-2017 టెక్స్‌టైల్స్ హై డెన్సిటి పాలిథిలిన్/ పాలీ ప్రొపైలిన్ నేసిన సంచులకోసం తాజా సవరణల గురించి బిఐఎస్ విజయవాడ బిఐఎస్ సైంటిస్ట్ సి అండ్ డిప్యూటి డైరెక్టర్.

# నిర్మాణంలో ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేయాలి

## పౌరసంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను త్వరిత గతిన పూర్తి చేయడానికి కృషి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార,పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు.పార్థసారథి గృహ నిర్మాణ శాఖ ఉద్యోగులకు విజ్ఞప్తి చేసేరు.గృహనిర్మాణ శాఖ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ రూపొందించిన 2025 వ



సంవత్సరం డైరీని శుక్రవారం విజయ వాడలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి పార్థ సారథి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇళ్లను వచ్చే సంవత్సరం మార్చిలోగా పూర్తి చేయాల్సి ఉన్నందున లబ్ధిదారులలో అవగాహన కల్పించి నిర్మాణల పూర్తికి కృషి చేయాలని సూచించారు.కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,ఉద్యోగులు కూడా ప్రభుత్వ ప్రాధాన్యతలను సకాలంలో అమలు చేయడానికి కృషి చేయాలి.

# సీమ మీదుగా ముంబై-చెన్నై మధ్య వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మార్చి 28,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా ముంబై-చెన్నై-ముంబై మధ్య వేసవి ప్రత్యేక రైలు సర్వీసులు నడుపు తున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. ముంబై వీటి నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లే నెంబర్ 01015ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఏప్రిల్ 9,16,23,30వ తేదీల్లో ప్రతి బుధవారం అర్ధరాత్రి 12-20గంటలకు ముంబై వీటి నుంచి బయలుదేరి అదేరోజు రాత్రి 11-30గంటలకు చెన్నై సెంట్రల్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో చెన్నై సెంట్రల్ నుంచి ముంబై వీటి వెళ్లే నెంబర్ 01016ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఏప్రిల్ 10,17,24,మే 1వ తేదీల్లో ప్రతి గురువారం తెల్లవారుజామున 4గంటలకు చెన్నై సెంట్రల్ నుంచి బయలుదేరి శుక్రవారం తెల్లవారు జామున 4-15గంటలకు ముంబై వీటీ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మద్యలో దాదర్, థానే,కళ్యాణ్, లోనవాలా,పూణే,దోన్డు,ఖుర్దువాడి,షోలాపూర్, కలబురిగి(గుల్బర్గా), వాడి,క్రిష్ణా, రాయచూరు,మంత్రాలయం,ఆదోని,గుంతకల్లు,గుత్తి, తాడిపత్రి,ఎర్రగుంట్ల, కడప,రాజంపేట,రేణిగుంట,అర్కోణం, ఎరంబూర్ స్టేషన్లలో నిలుస్తాయి.



# రెడ్ హ్యాండెడ్‌గా ఏసిబికి చిక్కిన రిజిస్ట్రార్..

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 28 ప్రభాతవార్త:** రూ.లక్ష లంచం తీసుకుంటూ కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ ఆనందరావు, అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి ఏసీబీ అధికారులకు చిక్కారు. రిజిస్ట్రేషన్ చేసేందుకు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. స్పష్టమైన సమాచారంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు రిజిస్ట్రార్ కార్యాలయంలో దాడులు నిర్వహించి.. నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తునికి చెందిన ఆర్. రమేశ్‌బాబు తన భార్య పేరిట ఉన్న సమత గ్యాస్ ఏజెన్సీని కొన్ని కారణాల వల్ల తన పేరు మీదకు మార్చాలని జిల్లా రిజిస్ట్రార్‌ను ఆశ్రయించారు. అందుకు ఆయన రూ.లక్ష డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆనందరావు నుంచి రూ.లక్ష, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి నుంచి రూ.25వేలు, అనధికారికంగా ఉన్న మరో రూ.80వేల నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మధ్యవర్తిగా వ్యవహరించిన డాక్యుమెంట్ రైటర్ వెలుగుల జగదీశ్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు.

# సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులకు సులభంగా దర్శన టిక్కెట్లు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** 65ఏళ్ళు నిండిన...ఆపైబడిన వయస్సున్న వయో వృద్ధులు(సీనియర్ సిటిజన్స్),దివ్యాంగులు,పలు రకాల వ్యాధిగ్రస్తులు ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని సులభంగా,సాఫీగా...ఎక్కడా ఎలాంటి తోపులాట లేకుండా దర్శించుకునే అవకాశం ఉంది. ఈ దర్శన టిక్కెట్లను టిటిడి గత మూడేళ్ళనుండి పలు కారణాలతో ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఉచితంగా జారీచేస్తున్న ఈ దర్శన టిక్కెట్లను టిటిడి రానున్న రోజుల్లో గత పాతవిధానంలోనే ఆఫ్‌లైన్‌లో తిరుమలలో జారీ చేయాలని నిర్ణయించింది. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకుంటోంది. ఈ విషయంగా గత సోమవారం పాలకమండలి సమావేశంలో ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు కూడా సాను కూలంగా ఉన్నామని స్వయంగా వెల్లడించారు. ఆన్‌లైన్‌లో జారీచేస్తున్న ప్రత్యేక దర్శనాల ఉచిత టిక్కెట్లు అందుకున్న వృద్ధులు, దివ్యాంగులు ఆయా రోజుల్లో చాలామంది రాలేకపోతు న్నారనేది టిటిడి వర్గాల సమాచారం. అంతేగాక ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుండటంతో గ్రామీణ ప్రాంతాలకు చెందిన వృద్ధులు టిక్కెట్లు అందుకోలేకపోతున్న పరిస్థితి ఉంది. దీంతో టిటిడికి అందుతున్న వినతుల మేరకు వయోవృద్ధులు, దివ్యాంగులు,పలురకాల వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు జారీచేయాలని టిటిడి కూడా నిర్ణయించింది. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో టిక్కెట్లు అందుకున్న ఈ ప్రత్యేక దర్శనాల భక్తులను రోజుకు వెయ్యిమందివరకు ఆలయానికి దక్షిణమాఢవీధిలో ప్రత్యేక షెడ్డుల్లో నిరీక్షింపజేసి ,అక్కడ ఉదయం నుండి సాయంత్రం వరకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. సాయంత్రం 3గంటలకు ఈ ప్రత్యేక లైన్‌ను విడిచే సమయంలో ఆలయంలోపల అన్ని దర్శనాల క్యూలైన్లను దాదాపు అర్ధగంటపైగా పూర్తిగా నిలిపివేసి ఈ ప్రత్యేక క్యూలైన్‌ను అనుమతిస్తారు. దక్షిణమాఢవీధిలోని క్యూలైన్ నుండి ఆలయంలోనికి సులభంగా చేరుకుని ఇష్టదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రశాంతంగా తనివితీరా దర్శనం చేసుకుని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జీవితంలో ఈ వయస్సులో కలియుగవైకుంఠవాసుడిని దర్శనం చేసుకుని తమ జీవితం ధన్యం చేసుకొంటున్నామనే విశ్వాసం వెలిబుస్తున్నారు. వయోవృద్ధులు, దివ్యాంగులు నడవలేని పరిస్థితుల్లో ఉన్న వారికి తిరుమలలోనే ఆఫ్‌లైన్‌లో దర్శన టిక్కెట్లు జారీచేయడం వల్ల తెలుగురాష్ట్రాల్లోనుండేగాక ఇతర రాష్ట్రాల నుండి 65ఏళ్ళు పైబడిన వాళ్ళు కొండకు వచ్చి సులభంగా టిక్కెట్లు అందుకునే వీలుకలుగుతుంది.

# మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను చెల్లింపులకు ప్రత్యేక ఏర్పాట్లు

## 30,31 తేదీల్లో పన్నుల చెల్లింపు కౌంటర్లు పనిచేసేలా ఏర్పాట్లు

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఆస్తిపనుల బకాయిలు చెల్లింపుకు సంబంధించి ప్రభుత్వం పలు సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వచ్చింది. ఆస్తి పన్ను బకాయిలు చెల్లించేందుకు వీలుగా నిర్ణయం తీసుకున్న మున్సి పల్ శాఖ ఆస్తి పన్ను బకాయిల వడ్డీపై 50 శాతం రాయితీ ప్రకటించిన ప్రభుత్వంమార్చి 31 వరకే గడువు ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లుఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ పనిచేయనున్న కౌంటర్లుపండుగలు కావడం తో తగిన సిబ్బంది ఉండేలా చూడాలని కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసిన మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్‌ఆన్ లైన్ లోనూ పన్నులు చెల్లించే అవకాశం,అయితే ఏ మున్సిపాలిటి పరిధిలో సర్వర్లు పనిచేయక పోవడంతో గత నాలుగు రోజు పెద్ద సంఖ్యలో పన్ను చెల్లింపు దారులు తిరిగి వెళ్తున్న పరిస్దితి. దాంతో ప్రభుత్వ చోరవ తీసుకుని పన్ను చెల్లింపు గడువు నిబంధనలు సవరించారు.


**బ్యాంక్ ఆఫ్ బరోడా**
(ROSARB) రీజనల్ ఆఫీస్, 10-1-44/10 & 11, పిజే ప్లాజా, నాల్గొవ అంతస్తు, విఐపి రోడ్డు, హోటల్ ట్రైకూన్ ఎదురుగా, విశాఖపట్నం-530003, ఆంధ్రప్రదేశ్, ఫోన్: 79955 65212, ఇ మెయిల్: sarvis@bankofbaroda.com

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)
(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎస్ఎడి కొత్త రోడ్డు బ్రాంచ్, (ప్రస్తుతం ROSAR బ్రాంచ్‌నకు బదిలీ అయినది)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ : 1. శ్రీ పెనుమర్ల యాదగిరి, 2. శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, 3. శ్రీ యలమంచిలి శ్రీకాంత్, 4. శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి,** డి.నెం.13-111-13, ఎఫ్403/3, ఎస్ఆర్ రెసిడెన్సీ, శతాబ్ది నగర్, చినముషిడివాడ, విశాఖపట్నం - 531173. **మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ : 1. శ్రీ పెనుమర్ల యాదగిరి, 2. శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, 3. శ్రీ యలమంచిలి శ్రీకాంత్, 4. శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి,** ఎఫ్ 2, 1వ అంతస్తు, కీర్తనాస్ సుందరం ప్యారడైజ్, డి.నెం.25-3-6, ఫ్లాట్ నెం.86, వార్డు నెం.134, బ్లాక్ నెం.25, టి.ఎస్.నెం.935, కంచుమర్తి జయ కృష్ణపురం, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ - 533100. **2. శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి,** భర్త : శ్రీ పెనుమర్ల యాదగిరి, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. **3. శ్రీ యలమంచిలి శ్రీకాంత్,** తండ్రి : శ్రీ వై. నరసింహారావు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, డి.నెం.13-48, దేవరపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా - 534313. **4. శ్రీ పెనుమర్ల యాదగిరి,** తండ్రి : శ్రీ పి. సుబ్బారావు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. **5. శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి,** భర్త : శ్రీ వై. సతీష్ యతి రాజబాబు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, డి.నెం.13-2-221, 13వ వార్డు, మాచర్ల, గుంటూరు - 522426. **హామీదారులు: 1. శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి,** భర్త : శ్రీ పెనుమర్ల యాదగిరి, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. **2. శ్రీమతి ఉదయగిరి యల్లేశ్వరి,** భర్త : శ్రీ వై. సతీష్ యతి రాజబాబు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, డి.నెం.13-2-221, 13వ వార్డు, మాచర్ల, గుంటూరు - 522426. **3. శ్రీ పెనుమర్ల యాదగిరి,** తండ్రి : శ్రీ పి. సుబ్బారావు, ఎఫ్ఎఫ్-2, సుందరం ప్యారడైజ్, 3వ లైన్, జయకృష్ణ పురం, రాజమండ్రి - 533105. **4. శ్రీ యలమంచిలి శ్రీకాంత్,** తండ్రి : శ్రీ వై. నరసింహారావు, మెస్సర్స్ ఆల్ఫా కన్‌స్ట్రక్షన్స్ యొక్క పార్ట్‌నర్, డి.నెం.13-48, దేవరపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా - 534313 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.1,11,04,468.28 పై** (అక్షరాల ఒక కోటి పదకొండు లక్షల నాలుగు వేల నాలుగు వందల అరవై ఎనిమిది రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) + **తేది.07-10-2024** నుండి వర్తించని వడ్డీ + లీగల్ మరియు ఇతర ఛార్జీలు మొ॥నవి, నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.09-10-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది మరియు **తేది.03.11.2024న** ది హన్స్ ఇండియా & వార్త దినపత్రికలలో ప్రచురించబడినది..

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్ 2002 నందలి రూలు 8 ప్రకారము **తేది.25-03-2025న** దిగువ పేర్కొన్న ఆస్తి **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం **రూ.1,11,04,468.28 పై** (అక్షరాల ఒక కోటి పదకొండు లక్షల నాలుగు వేల నాలుగు వందల అరవై ఎనిమిది రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) + **తేది.07-10-2024** నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్/ఇతర ఛార్జీలు మొ॥నవి, **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి యొక్క ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

**ఐటమ్ నెం. 1:** గుంటూరు రెవెన్యూ డిస్ట్రిక్ట్, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, అమరావతి సబ్ డిస్ట్రిక్ట్, అమరావతి మండలం, నరుకుళ్ళపాడు గ్రామ పంచాయితీ ఏరియా, నరుకుళ్ళపాడు గ్రామ డి.నెం.89/3 లోని 0.03 సెంట్లు లేదా 145.2 చ॥గ॥లు లేదా 121.4 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** పోతుపాలెం సుబ్బారావు గారి తాటాకు ఇల్లు, **దక్షిణం:** 1.1/2 చ॥గ॥ల దారి, **పడమర :** ఆర్ & బి రోడ్డు, **ఉత్తరం :** ఇనకొల్లు యోగానందం గారి ఆస్తి.

**పైన తెలిపిన ఆస్తి దాక్యుమెంట్ నెం.998/2014, తేది.26.05.2014 ప్రకారం శ్రీమతి పెనుమర్ల శ్రీదేవి, భర్త : శ్రీ పెనుమర్ల యాదగిరి గారి పేరున రిజిష్టరు అయినది.**

**ఐటమ్ నెం.2:** గుంటూరు రెవెన్యూ డిస్ట్రిక్ట్, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, అమరావతి సబ్ డిస్ట్రిక్ట్, అమరావతి మండలం, అమరావతి గ్రామ పంచాయితీ ఏరియా, అమరావతి గ్రామం, 4వ వార్డు, డి.నెం.79 దగ్గర, రజక వీధి, ఎస్.నెం.256-ఎ-1ఎ2 లోని 157.7 చ॥గ॥లు లేదా 132.108 చ॥మీ॥ల విస్తీర్ణం గల యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** సర్కార్ బజారు, **దక్షిణం :** తోరటి కృష్ణవేణి, పురిపర్తి వెంకాయమ్మ మరియు తురగా నాగేంద్రం వారి కోసం మాత్రమే ఏర్పాటు చేయబడిన మార్గము, **పడమర:** పురిపర్తి వెంకాయమ్మ మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం :** పురిపర్తి వెంకాయమ్మ మరియు ఇతరులు మరియు పెనుమర్ల యాదగిరి వారి కోసం మాత్రమే ఏర్పాటు చేయబడిన మార్గము.

**పైన తెలిపిన ఆస్తి దాక్యుమెంట్ నెం.547/2006, తేది.26.04.2006 ప్రకారం శ్రీ పెనుమర్ల యాదగిరి, తండ్రి : శ్రీ పెనుమర్ల సుబ్బారావు గారి పేరున రిజిష్టరు అయినది.**

తేది : 25-03-2025 సం/- చీఫ్ మేనేజర్ / అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా



BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు. నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందవి ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-04-25) అమలాపురం - మెయిన్ రోడ్; PGC2SGL10613992, 0616848, 0708930, 0743340, 0802374, 0854443, 0853707, 0851589, 0873429, 0907051. అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL10608714, 0718942, 0856584, 0902894. అనంతపూర్ - సుభాష్ రోడ్; PGA7SGL10589519, 0585628, 0692715, 0719633, 0730075, 0784397, 0829890, 0885913, 0909977, 0910305, 0920634, 0920353. భీమవరం - ప్రకాష్ చౌక్; PEG7SGL10773791. చిరాల - సంత బజార్; PEJ9SGL10610165, 0610508, 0644529, 0702186, 0717491, 0717911, 0719397, 0749068, 0814922, 0827803, 0847937, 0869645, 0900509. ఏలూరు - వసంత మహల్ స్ట్రీట్; PEG8SGL10616370, 0743097, 0743241, 0769350, 0783980, 0850165. గుడివాడ - బిజిఎల్; P563SGL6282590, 0792907, 0870089. గూడూర్; P5N7GOL5498224, 0115490, 0749305, 0801855. (14-04-25): గుంటూర్ - అరుండేల్‌పేట్; PEK1SGL8930548. గుంటూర్ - కొత్తపేట; P73FSGL10628286, 0926394. హిందూపురం - ధన లక్ష్మి రోడ్; PEG4SGL10567353, 0674861, 0759480. జంగారెడ్డిగూడెం - ఏలూరు మెయిన్ రోడ్; PGH1SGL10641127, 0647129, 0642884. కదిరి - ఎన్‌టీఆర్ సర్కిల్; PIW8SGL10625304, 0661043, 0733435, 0730373, 0836454. కాకినాడ - జగన్నాయకపూర్; PBW1SGL10645236, 0664391, 0743273, 0753085, 0765448, 0765067, 0783127, 0923142. కాశీబుగ్గ - కేటీ రోడ్; PEG5SGL9810499, 0708038, 0853871. (15-04-25) మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; PEG6SGL10594877, 0595489, 0623759, 0669268, 0687195, 0713812, 0782898, 0892585, 0910000, 0917923. మర్కాపూర్; PW03SGL10853131. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; PE01SGL10609301, 0749238, 0917562. నరసరావుపేట్ - అరుండేల్‌పేట్; PE02SGL10584387, 0587951, 0741963, 0767125, 0780202, 0812006, 0856818, 0872141. నెల్లూర్ - కనకమహల్ సెంటర్; P19ISGL10821087. నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL10584624, 0629527, 0629725, 0644566, 0644767, 0643975, 0733500, 0785607, 0837073, 0871602, 0905865. నెల్లూర్ - వేదయపాలెం; PXB5SGL10574282, 0622789, 0649390, 0648270, 0673013, 0742833, 0811865, 0902102. ఒంగోల్ అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; PEJ8SGL10584663, 0886752. (16-04-25) పీలేరు - కడప రోడ్; PEG3SGL10614022, 0818781. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL10610162, 0608693, 0621908, 0648759, 0640525, 0668181, 0714895, 0810642, 0809605, 0867256, 0898114. రాజమండ్రి - దేవి చౌక్; PBW3SGL10830261, 0847911, 0907530. రాయచోటి - బంగ్లా రోడ్; PBW4SGL10566508, 0596760, 0628661, 0623449, 0665904, 0666056, 0665701, 0679527, 0704774, 0749664, 0743777, 0760706, 0763515, 0760974, 0782661, 0852756, 0853386, 0846204, 0868483, 0890202, 0890407. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL10794463, 0889710, 0916555. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PGC6SGL10661650, 0661197, 0680485, 0868491, 0867673. శృంగవరపు - కోట; PBW6SGL10612982, 0611710, 0611972, 0648243, 0703138, 0703611, 0784418, 0869713, 0871721. సూళ్ళూరుపేట - పాండు రంగ స్ట్రీట్; PBW7SGL10673361, 0674454, 0690507, 0767108, 0802488, 0802368, 0891514, 0911285, 0910819, 0911403. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; PBW8SGL10566099, 0595551, 0623640, 0626959, 0642374, 0659249, 0701474, 0701739, 0706419, 0714796, 0730179, 0727594, 0821283, 0812967, 0850794, 0852565, 0906992. (17-04-25) తణుకు - వేల్పూరు రోడ్; P6I4SGL10616909, 0926340. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL10808968. తిరుపతి - బీజిఎల్; P442SGL10585836, 0627374, 0645486, 0645653, 0819813, 0857334, 0894401. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL10691670, 0706243, 0706390, 0736118. తిరుపతి - ఆర్‌సి రోడ్; PNB2SGL9059677, 9119534, 0659016, 0868292. తుని - సినిమా రోడ్; PBW9SGL10742666, 0764320. విజయవాడ - అజిత్ సింగ్ నగర్; PLB9SGL10690129, 0733651, 0749145, 0846738. విజయవాడ - భవానిపురం; PMB1SGL8867798, 0649883, 0727899, 0782490. (18-04-25) విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL10570395, 0584891, 0642675, 0767466, 0849254. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL10867213. విజయవాడ - గురునానక్ కాలనీ; PGH4SGL10611363, 0747374, 0748010. విజయవాడ - ఇబ్రహీంపట్నం; PMB6SGL10601477, 0677122, 0762604, 0776789, 0818874, 0868989, 0908590. విజయవాడ - మొగల్‌రాజ్‌పురం; PGA8SGL10585281, 0693640, 0814059, 0865189. విజయవాడ - సత్యనారాయణపురం; PMB4SGL10584951, 0587619. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90GOL3795046, 0603556, 0601926, 0649203, 0709513, 0729289, 0776132, 0847380, 0854171, 0852606. వైజాగ్ - బీజిఎల్; P408SGL10568224, 0597941, 0612882, 0645779, 0664330, 0675011, 0745128, 0774813. (21-04-25) వైజాగ్ - దాబాగార్డెన్స్; PI55SGL10602782, 0659035, 0658848. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL10689454, 0734614, 0870739. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL10588075, 0582680, 0602572, 0626026, 0702634, 0758730, 0890383, 0887302, 0890686, 0900456. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL7249864, 0602551, 0630804, 0743133, 0776443, 0785893, 0776784. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL10585077, 0582710, 0588105, 0665654, 0705768, 0875752. వైజాగ్ - మద్రిపాలెం; PI94SGL10688334. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL10571698, 0573303, 0695257, 0703784, 0719002, 0733917, 0743263, 0776334, 0890865, 0888557. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL10681390, 0734088, 0767502, 0906672. (22-04-25) బొబ్బిలి - పెద్ద బజార్ మైన్ రోడ్; PKI4SGL10858883, 0902641, 0908452. తగరపువలస - భీమిలి రోడ్; PIW6SGL10909336. వైజాగ్ - రామవరపాడు; PMB5SGL10780918. వైజాగ్ - పెద్దవాల్తైర్; PI56SGL10610088, 0622340, 0810436, 0835724, 0834077, 0871067. వైజాగ్ - పెందుర్తి; PI92SGL10565168, 0570263, 0583106, 0583194, 0583290, 0600534, 0664207, 0676238, 0676410, 0674813, 0710153, 0706701, 0709656, 0717412, 0750253, 0749783, 0777898, 0783518, 0800597, 0793323, 0793146, 0821157, 0837463, 0848610, 0867506, 0873419, 0893098. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL10734529, 0829216, 0850897, 0927223, 0925523. విజయనగరం - ఫోర్ట్ ఏ జె రోడ్; PBX1SGL10565253, 0588798, 0585025, 0661026, 0691591, 0709133, 0703128, 0709372, 0746059, 0761546, 0761816, 0784688, 0800425, 0872468. విజయనగరం - ఎంజి రోడ్; PCZ4SGL10615878, 0660936, 0661946, 0676333, 0695039, 0781181, 0814541, 0810439, 0883407.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

మనిషి అన్నవాడు ముందు ఆత్మాభిమానం కలిగి ఉండాలి. ఆత్మాభిమానం లేనివాడు అసలు మనిషిగా ఎదగలేడు.

-పాస్కల్

# ముంచుకొస్తున్న మాదకద్రవ్యాల ముప్పు

**మానవ జీవితాలతో ఆటలాడుకుంటున్న ఈ మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. ఏదో ఒక రాష్ట్రం చర్యలు తీసుకుంటే ఆగే అవకాశాలు లేవు. అటు కేంద్రం, ఇటు రాష్ట్రాలు ఉమ్మడి కార్యాచరణ రూపొందించి అమలు చేయగలిగితే కొంతమేరకైనా నియంత్రించవచ్చు. అన్నిటికంటే ముఖ్యంగా మాదకద్రవ్యాల ఉత్పత్తిలో, రవాణాలో, వినియోగంలో పట్టుబడితే జీవితకాలం జైళ్లలో మగ్గిపోవాల్సి వస్తుందనే భయం నేరస్తుల్లో ఏర్పడితే తప్ప ఆ మహమ్మారికి అడ్డుకట్టవేయలేం. రాజకీయాలకు అతీతంగా అందరూ నేతలు,స్వచ్ఛంధసంస్థలు, కలిసికట్టుగా ఈ రక్కసిని మట్టుపెట్టే యజ్ఞంలో పాలుపంచుకోవాలి.**

దామెర్ల సాయిబాబ

మాదకద్రవ్యాల వ్యసనం జాతి వినాశనాలకు దారితీస్తుందని, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతో కాలంగా ప్రపంచవ్యాప్తంగా దేశాధినేతలు చెబుతున్నారు.కానీ అంతకు రెట్టింపు స్థాయిలో ఈ మహమ్మారి ఆ యేటికాయేడు విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ఇటీవల కాలంలో ఈ వ్యసనం పదిహేను, పదహారేళ్ల వయసున్న పిల్లలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నది. మాదక ద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియకుండా పోతున్నది. ఫలితంగా నేరాల సంఖ్య కూడా అదుపు లేకుండా పెరిగిపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా డార్క్‌నెట్ ద్వారా జరిగిన మత్తుమందుల కొనుగోళ్లలో ఆసియా ఖండం వాటా పద్నాలుగు శాతంపైగా పెరిగిపోయింది. అందులో చైనా తర్వాత అగ్రస్థానం భారత్‌దే ఉంది. భారతదేశంలో ఈ వినియోగం ఊహాకందని రీతిలో పెరిగిపోతున్నదని అధికార వర్గాలే ఆందోళన చెందుతున్నాయి. 2004లో భారతదేశంలో కోటి డెబ్బైలక్షల మందికి పైగా మత్తుమందు వాడకందార్లు ఉండగా ప్రస్తుతం పది కోట్లకు చేరుకున్నట్లు అనధికార లెక్కలు వెల్లడిస్తున్నాయి. వాడకంలో పంజాబ్ అగ్రస్థానంలో ఉన్నట్లు అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఆ రాష్ట్రంలో యేటా పది నుంచి పది హేనువేల కోట్ల రూపాయలకుపైగా మత్తు మందులకు ఖర్చుపెడుతున్నారని అంచనా. తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. నిత్యం ఎక్కడో ఒక దగ్గర పట్టుబడుతూనే ఉన్నాయి. దీనికితోడు గంజాయి సాగు ఊహించని రీతిలో పెరిగిపోయింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ ఏజెన్సీలోనూ, ఇటు తెలంగాణలోని ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ తదితర జిల్లాల అటవీ ప్రాంతంలో గంజాయి సాగు ఇటీవల కాలంలో బాగా విస్తరించినట్లు వార్తలు అందుతున్నాయి.ఆ మధ్య ఆంధ్ర, ఒడిశా సరిహద్దుల్లో పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ గంజా' తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చా యి. ఎందుకోఏమోకానీ ఆ తరువాత అలాంటి ఆపరేషన్ ఆగిపోయింది. ఇతర రాష్ట్రాలమాట ఎలాఉన్నా కనీసం రెండు తెలుగురాష్ట్రాల సరిహద్దులు, అలాగే పొరుగునున్న కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల నుండి వచ్చే మార్గాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తే కొంత వరకు అయినా కనీసం గంజాయి రవాణా తగ్గే అవకాశాలున్నాయి. ఈ నెలలో మొన్న కేరళ ఎక్సైజ్ శాఖ 'ఆపరేషన్ క్లీన్స్ లేట్' ద్వారా మూడురోజుల్లో 378 మందిని అరెస్టు చేసి పెద్దఎత్తున మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకొన్నారు. అసోం, మణిపూర్‌లో ఇదే నెల 13వ తేదీన నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో వంద కిలోలకుపైగా మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నది. మొన్న డిసెంబర్ నాటికి తెలంగాణ ఎక్సైజ్ శాఖ వెయ్యికిపైగా కేసులు నమోదు చేసి 1840 మందిని పైగా అరెస్టు చేశారు. అంతకుముందు అక్టోబరులో దాదాపు ఎనిమిదివేల కిలోలు, పన్నెండు కోట్ల రూపాయల విలువైన మత్తుమందును దహనం చేశారు. మత్తుమందులతో చాక్లెట్లు తయారు చేస్తున్నవారిని కూడా పట్టుకుంటున్నారు. ఇక గత నవంబరులో గుజరాత్‌లోని సముద్రతీరంలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, భారత నౌకాదళం, గుజరాత్ పోలీసు యాంటీ టెర్రరిస్ స్కాట్ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో దాదాపు మూడువేల కోట్లకుపైగా విలువ ఉన్న మత్తు పదార్థాలను పట్టుకున్నారు. ఇకపోతే విదేశాల నుండి భారీ ఎత్తున డ్రగ్స్ తెలుగు రాష్ట్రాలకు చేరుకుంటున్నట్లు పట్టుబడుతున్న సంఘటనలు రుజువు చేస్తున్నాయి. గతంలో గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో ఇరవైవేల కోట్ల రూపాయల విలువైన మూడువేల కిలోల హెరాయిన్ పట్టుబడిన కేసు దర్యాప్తు విజయవాడ లింకులు వెలుగులోకి వచ్చాయి. మత్తుమందు సరఫరాకు కోట్లడాలర్ల వ్యవహారంలో ఎక్కువ భాగం ఉగ్రవాద సంస్థలకే చేరుతున్నదని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, ఉజ్బెకిస్థాన్‌తోపాటు మరికొన్ని ఆఫ్రికా దేశాలు ఇందులో విరి విగా పాల్గొంటున్నాయి. కాశ్మీరులోని ఉగ్రవాదులకు పంజాబ్ లోని మత్తుమందుల సరఫరాదారులకు గట్టి సంబంధమే ఉన్నట్టు బయటపడింది. అయితే పట్టుబడుతున్నది వందో వంతు కూడా ఉండకపోవచ్చు. అన్నింటికంటే ప్రధానంగా అత్యంత లాభదాయకం కావడం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెద్ద పెద్ద నేర ముఠాలు మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణాను వ్యాపారంగా మార్చుకున్నాయి. మత్తు ముఠాలు సొంతంగా ఒక పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు కూడా చెప్తున్నారు. మారుమూల ప్రాంతాలకు రవాణా చేయగలిగిన రకరకాల మార్గాలను ఏర్పరచుకున్నారు. లాటిన్ అమెరికాలో తయారవుతున్న మత్తుమందులు ప్రపంచ నలుమూలలకు విస్తరించడంతోపాటు రసాయనాలు తయారు చేసే యాంఫెటమైన్ టైప్‌సిస్టమ్ లెన్స్ ఎక్కడికక్కడ తయారవు తున్నాయి. బ్యాంకులు, ఇతర వ్యవస్థలతో సంబంధం లేకుండా సరాసరి ఒకరి ఖాతా నుంచి మరొకరి ఖాతాకు బదలీ చేయగలిగే క్రిప్టో కరెన్సీ వాడకం సైతం పెరగడంతో లావాదేవీలకు అదుపులేకుండాపోతున్నది. ఇండియాలో మారుమూల ప్రాంతంలో కూర్చొని ఎక్కడో విదేశాల్లో ఉన్న మత్తుమందుల వ్యాపారికి ఆర్డరు ఇవ్వొచ్చు. మత్తు మందు రవాణా చెల్లింపులు సులభం కావడంతో విక్రయాలు విపరీతంగా పెరిగి పోయాయి. చివరకు పోస్టల్ పార్సిల్ ద్వారా మత్తుమందులు రవాణా చేస్తున్న విషయం తరుచుగా బయటపడుతున్నది. ప్రస్తుతం హైదరాబాద్‌లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. పట్టుబడిన కేసుల్లో కూడా పటిష్టంగా వ్యవహరించ లేకపోవడమో, లేక చట్టంలో ఉన్న లొసుగులు ఏమోకానీ జైళ్ల నుంచి బయటకు వచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. అసలు పట్టుబడుతున్న కేసులను సమర్థవంతంగా దర్యాప్తు జరిపి రుజువు చేయడంలో అధికారులు విఫలం కావడంతో అధికశాతం కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. గతంలో హైదరాబాద్‌లో ఇలాంటి వ్యాపారం బయటపడడంతో పోలీసులు కొందరిని అదుపులోకి తీసు కొని పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అప్పట్లో కొందరు రాజకీయ నాయకుల పుత్రరత్నాల పేర్లు, వారి సన్నిహితుల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. ఆతర్వాత ఆ కేసు ఏమైందో తెలియదు. ఎక్సైజ్ అధికారులదాడుల్లో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కొందరు ప్రముఖులను పిలిపిం చి విచారణ పేరుతో పెద్దఎత్తున హడావుడి చేశారు. ఆ కేసులో కూడా ఎవరిపై చర్యలు తీసుకున్నారో చివరికి ఏమైందో వెలుగు చూడలేదనే చెప్పొచ్చు. విచారణ చేసే సమయంలో చేసిన హడావుడి ఆ తర్వాత ఉండడం లేదు. ఇలాంటి సంఘటనలతో చట్టాలు, అధికారులన్నా మత్తు వ్యాపారులకు, వినియోగదారులకు భయభక్తులు లేకుండా పోయాయి. రానురాను ఈరక్కసి సమాజంపై తీవ్రప్రభావం చూపుతున్నది. చివరకుఎనిమిది, తొమ్మిదో తరగతి చదువుతున్న బాలబాలికలను ఒకవ్యూహం ప్రకారం ఎరవేసి మత్తులోకి దింపుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దాదాపు యుద్ధమే ప్రకటించారు. తెలంగాణ స్టేట్ నార్కోటిక్ డైరెక్టర్‌గా ఉన్నత స్థాయిపోలీసు అధికారిని నియమించి రాష్ట్రంలో మత్తుమందులకు స్థానం లేకుండా చూడాలని ఆదేశించారు. అయినా ఇవేమీ ఆగడం లేదు. ఎక్కడో ఒకచోట పట్టు బడుతూనే ఉన్నాయి. ఈ మహమ్మారిని పారద్రోలేందుకు ఒక నార్కోటిక్ విభాగమే కాదు స్థానిక పోలీసుల సహకారం కూడా ఎంతో అవసరం. వారి సహాయ సహకారాలు తోడ్పాటు లేకుండా సమాచారం సేకరించి వీటిని నిరోధించడం సాధ్యం కాకపోవచ్చు. స్థానిక పోలీసులను కూడా ఇందులో భాగస్వాములను చేయాలి.వారి పరిధిలో పెద్దఎత్తునమాదక ద్రవ్యాలు పట్టుబడితే వారిని కూడా బాధ్యులను చేయాలి. మానవ జీవితాలతో ఆటలాడుకుంటున్న ఈ మాదక ద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. ఏదో ఒక రాష్ట్రం చర్యలు తీసుకుంటే ఆగే అవకాశాలు లేవు. అటు కేంద్రం, ఇటు రాష్ట్రాలు ఉమ్మడి కార్యాచరణ రూపొందించి అమలు చేయగలిగితే కొంతమేరకైనా నియంత్రించవచ్చు. అన్నిటికంటే ముఖ్యంగా మాదకద్రవ్యాల ఉత్పత్తిలో, రవాణాలో, వినియోగంలో పట్టుబడితే జీవితకాలం జైళ్లలో మగ్గిపోవాల్సి వస్తుందనే భయం నేరస్తుల్లో ఏర్పడితే తప్ప ఆ మహమ్మారికి అడ్డుకట్టవేయలేం. రాజకీయలకు అతీతంగా అందరూ నేతలు, స్వచ్ఛంధ సంస్థలు, కలిసికట్టుగా ఈ రక్కసిని మట్టుపెట్టే యజ్ఞంలో పాలుపంచుకోవాలి. ●

## ఒక్క మాట

# ఇంతీ! ఇంతేనా?


అతిజుగుప్సాకర సంభవాలను అలనాడు కౌరవ సభలో దుర్యోధనుడు పెద్దల్ని ప్రశ్నించి 'జాతి నెపమున సూతునికి రాజ్యార్హత'లేదందురా!అన్నట్లుగానే అంతే జుగుప్సాకర తీర్పునిచ్చినఅలహాబాద్ హైకోర్టు తప్పిదాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నిస్తోంది. సర్వజనావళి ఈ తీర్పును ఖండిస్తోంది. ఏదో ఒకటి చెప్పాలనే ప్రయత్నంలో హైకోర్టు న్యాయమూర్తి మరేదో చెప్పారని విజ్ఞులు సైతం విమర్శిస్తున్నారు. సమాజంలో మహిళల గౌరవానికి భంగం కలిగించే అంశాలలో ఎంతో జాగ్రత్తగా ఉండాల్సిన ధర్మాసనాల తీర్పుల్లో అనుచిత అంశాలను పేర్కొనడం సభ్యసమాజం హర్షించేట్లుగా లేదు. ఇప్పుడదే జరిగింది. స్త్రీమూర్తి వక్షోజాలను పట్టుకోవడం, పైజామా బొందు లాగడం వంటి చర్యలు అత్యాచారం కిందకు రావని సాక్షాత్తూ అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి తన తీర్పులో ధృవీకరించడాన్ని సమాజం అంగీకరించడం లేదు.ఇలాంటి తీర్పులు సమాజానికి ఎలాంటి సంకేతాలు పంపుతాయో యోచించకుండా వెలువరించిన తీర్పులు తిరస్కరణకు గురౌతాయి. తీర్పు ఎలా ఉందన్నది కాదు. అందులోని వ్యాఖ్యానాలు, అలాంటి తీర్పులు రాసే విషయమై వాటిని సమర్థించుకునే క్రమంలో చేసే ఏవ్యాఖ్యలైనా సమాజానికి మేలు చేసేవిగా ఉండాలి తప్ప అసంబద్ధంగా ఉంటే జాతి అందిపుచ్చుకునే పరిస్థితులు లేవు. అలహాబాదు హైకోర్టు ధర్మాసనం ముందుకొచ్చిన తీరు అతి సున్నితమైనది. బాలికపై లైంగిక వేధింపుల వ్యవహారంలో ఇచ్చినతీర్పు అమానవీయమైనదని ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుమోటోగా నిలిపివేసింది. అప్పటికే దేశవ్యాప్తంగా అలహాబాద్ హైకోర్టు తీర్పుపై నిరసనలు వ్యక్తమయ్యాయి. కోర్టుల్లో ఈమధ్య వినిపిస్తున్న తీర్పులో చెప్పుకోదగిన సారాంశమేదీ లేకుండానే నిర్ణయాలు, చట్టబద్ధం కాని అంశాలపై వ్యాఖ్యలు చేసి న్యాయధీశులుగా వ్యవహరించే వారి విషయంలో దేశ నలుమూలల నుంచీ వ్యతిరేకత వ్యక్తమౌతోంది. న్యాయస్థానాలిచ్చిన ప్రతితీర్పు సంచలనం కానక్కర్లేదు. చట్టపరిధిలో నేరస్థునికి శిక్షపడిందా లేదా సరైన న్యాయాన్ని నిర్దేశించామా లేమా అన్నది మాత్రమే న్యాయాధిపతులు పరిగణనలోకి తీసుకోవాలి. కాని వారి వ్యాఖ్యానాలు, సమర్థనలను సమాజంలో మేధావులు, మహిళలు అన్నివర్గాల వారు గమనిస్తున్నారు. స్త్రీలపై జరిగిన అకృత్యాలు, అమానుషాలు ఎంతో సానుభూతితో పరిశీలించాల్సిన అంశాలు. కాగా సాక్ష్యాలలో తేలిన అంశాలను తీర్పు భాగంలో వేరే అర్థాన్ని ధ్వనింప చేయడంతో న్యాయమూర్తి మరోఆలోచన చేయలేకపోవడం సరైన విధానం కాదు. ఈ నేపథ్యంలోనే హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. తొలుత ఈ తీర్పువెలువడిన వెంటనే కేంద్ర మంత్రి అన్న పూర్ణాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. మీడియాకెక్కి ఆ తీర్పును దుయ్యబట్టారు. నాగరిక సమాజంలో ఇలాంటి తీర్పులు, సమాజంమీద ప్రతికూల ప్రభావం చూపిస్తా యని హెచ్చరిక చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని కాస్‌గంజ్‌లో ఓ బాలిక తన తల్లితో వెళ్తుండగా బాలికను ద్విచక్రవాహనంమీద తీసుకెళ్తూ ఆమెనుఅసభ్య చేష్టలతో భయాందోళన కలిగించారు. ఏమైతేనేం హైకోర్టు న్యాయమూర్తి నాలుగు నెలల అనంతరం తీర్పును ఇచ్చారు.బాలికను నగ్నంగా చూడాలనే ఉద్దేశ్యమే వారిచేష్టలని, ఆమెను లైంగిక వేధింపుకోవకు చెందిన ఎలాంటి ఆరోపణ లేవని సమర్థిస్తున్నట్లుగా ఆ తీర్పు సారాంశం ఉంది. ఇలాంటి వివాదాస్పద తీర్పు సమాజానికి హానికరమంటూ ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని వేయగా ఒక ధర్మాసనం విచారణకు అనుమతించలేదు. ఈసారి ఆతీర్పు సారాంశంపై సుమోటోగా మరో ధర్మాసనం విచారణ ప్రారంభించింది. ఒక మహిళ మానాభిమానాలను అవహేళన చేసినట్లుండి సమాజానికి తప్పుడు సంకేతాలిస్తున్న తీర్పుపై జోక్యం చేసుకోవడానికి దేశవ్యాప్త ఆగ్రహావేశాలు వ్యక్తమైతేనే తప్ప ఉన్నత ధర్మాసనం జోక్యం చేసుకోకపోవడం ఈ దేశ న్యాయవ్యవస్థలో భాగస్వామ్యంగా ఉన్న న్యాయమూర్తుల నిర్ణయాధికారాలు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. వారికి ఎన్ని అధికారాలైనా న్యాయవ్యవస్థ నుంచి రాజ్యాంగం నుంచి సంక్రమించి ఉండవచ్చు. కానీ అమానవీయ తీర్పుల విషయంలోనూ మౌనం వహిస్తే దేశంలో అరాచకం ప్రబలే అవకాశముంటుంది. ఈ కేసులో సంబంధమున్నవారు కానీ,నేరాన్ని రుజువు చేయాల్సిన ప్రభుత్వ న్యాయవాదులు కాని, ఎందరున్నా హైకోర్టు నుండి వెలువడిన తీర్పులోని అంశాలు మాత్రం అవాంఛ నీయం. తీర్పు రాయడంలో న్యాయాధికారి వివేచనను కాదనలే. కానీ స్పష్టమైన సాక్ష్యాలకు సామాజికగతిని వర్తింపు చేసుకోకుండా యాంత్రికంగా తీర్పురాసారా అనిపించే ధోరణిలో తీర్పుబయటకు రావడమే అభ్యంతరకరం. న్యాయమూర్తులు చట్టాలను లోతుగా అర్థం చేసుకొని భాష్యాలు చెప్పడంలో విఫలమైనప్పుడు సుప్రీం ధర్మాసనం కలుగ చేసుకుంటూనే ఉంటుంది. ఆయా సందర్భాల్లో ఇచ్చిన వ్యాఖ్యలు, భాష్యాలు సమాజానికి తప్పుడు సంకేతాలు పంపుతున్నాయన్న ఉదంతాలూ ఉన్నాయి. పోక్సో చట్టంలోని 'స్కిన్ టు స్కిన్' సంప్రదాయాన్ని తప్పుగా వివరిస్తూ తీర్పుఇచ్చిన మహారాష్ట్రలోని బాంబే హైకోర్టు అదనపు జడ్జి హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియామకం పొందే అవకాశాన్ని కోల్పోయిన విషయం విదితమే. ఆ తీర్పునకు ఆమె మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఇలాంటి తీర్పులు వెలువరించిన న్యాయాధికార్ల ధోరణి మార్చేందుకు ఉన్నత ధర్మాసనాల జోక్యం వల్లనే న్యాయవ్యవస్థ ప్రతిష్ట ఇనుమడిస్తోంది.

ప్రపంచంలో అన్నింటి కన్నా కష్టమైన విషయం ఎదుటి వ్యక్తిని అర్థం చేసుకోవటమే.



ఆలివర్ గోల్డ్‌స్మిత్

మన సమస్యలకు పరిష్కారాలు మనదగ్గరే ఉంటాయి. కానీ మనం ఎవరో పరిష్కరించాలని అనుకుంటామంతే.



షేక్స్‌పియర్

# బీమారు రాష్ట్రాల కోసం దేశాన్ని విభజించి పాలిస్తారా?

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ఏ దేశానికైనా రాష్ట్రాల సాధికారిత ముఖ్యమం. కేంద్రం కింద రాష్ట్రాలు నలిగిపోకూడదు. తమ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలు ఒకరకమైన విధానాలు, ఇతర పార్టీలు పాలనలో ఉన్న రాష్ట్రాలలో వేరే రకమైన విధానాల వలన దేశ సమైక్యత సమగ్రత దెబ్బతింటుంది. భారతదేశం కేంద్రీకృత సమాఖ్య వ్యవస్థగా పుట్టింది. ఈ సమాఖ్య వ్యవస్థలో అన్ని రాష్ట్రాలకు సమానావకాశాలు కేంద్రప్రభుత్వం కల్పించాలి. నేడు కేంద్రంలో ఉన్న ప్రభుత్వం జనాభా ప్రాతి పదికన పార్లమెంటరీ స్థానాలను, అసెంబ్లీస్థానాలను,నిర్ణయిస్తూ డీలిమిటేషన్ చేపట్టడం చూస్తున్నాం. బిజెపి పాలిత రాష్ట్రాలలో (వీటినే భీమారు స్టేట్స్) అధిక జనాభా గల రాష్ట్రాలుగా ఉన్నాయి. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేస్తే ప్రస్తుత దక్షిణాది రాష్ట్రాల129 లోక్‌సభ సీట్లలో 20సీట్లు కోల్పోయి వారి భాగస్వామ్యం లోక్‌భలో 24 శాతం నుంచి 16 శాతానికి తగ్గిపోతుంది. పెరుగుతున్న జనాభాకి కావలసిన వసతులు కల్పించలేమని 1970లలో జనాభా పెరుగుదలను గణనీయంగా దక్షిణాది రాష్ట్రాలు తగ్గించుకుంటే అదే నేడు దక్షిణాది రాష్ట్రాలకు శాపంగా మారింది. దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న దక్షిణాది రాష్ట్రాలు పాలనాపరమైన విషయాలలో పార్లమెంట్లో వారి పాత్ర ఉత్తరాది రాష్ట్ర జనాభా ఆధిక్యం వలన తగ్గిపోతున్నది. ఐదు దక్షిణాది రాష్ట్రాల పన్నుల రాబడివాటా 36శాతం కాగా 24 ఉత్తరాది రాష్ట్రాల పన్నుల వాటా 64శాతమే. దక్షిణాది రాష్ట్రాల వాటా 36శాతం అయినా కేంద్ర ప్రభుత్వం నుంచి దక్షిణాది రాష్ట్రాలు పొందుతున్నది కేవలం 18.6 శాతం మాత్రమే. ఆదాయం కొద్ది జీఎస్టీ జనాభా కొద్దీ ఆదాయ పంపిణీ అంటూ దక్షిణాది రాష్ట్రాలు రూపాయి ఇస్తే వారికితిరిగి 30పైసలు మాత్రమే ఇస్తూ, అదే ఉత్తరాది రాష్ట్రాలు రూపాయి ఇస్తే నాలుగు రూపాయల వరకు వారి జనాభా పేదరికంలో ఉంటుందని ఇతర కారణాలు చెప్పి దేశఆదాయ వనరులను నేడు అప్పగించడం సమాఖ్య వ్యవస్థకు పూర్తిగా వ్యతిరేకమైనది. ఆశిష్‌బోస్ అనే జనాభా శాస్త్రవేత్త 1980 లలో బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలను భీమారు రాష్ట్రాలుగా అంటే జనాభా పరంగా ఆయుష్ ప్రమాణం పేదరికం, నిరుద్యోగం తలసరి ఆదాయం అత్యల్పస్థాయిలో ఉండి కనీస జీవన ప్రమాణాన్నికూడా పొందని జనాభా ఎక్కువగా ఉండడంతో భీమారు రాష్ట్రాలుగా బీమా రు అంటే వ్యాధిగ్రస్తమైన రాష్ట్రాలుగా పేర్కొంటారు. ప్రజల జీవన ప్రమాణాల రీత్యా ఈబీమారు రాష్ట్రాలు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే చాలా వెనుకబడి ఉన్నాయి. గ్లోబల్ మల్టీ డైమెన్షనల్ ఇండెక్స్ 2024లో మన దేశం 112దేశాలలో 105నది. దీనికి కారణంపైన పేర్కొన్న బీమారు రాష్ట్రాలలో అనేక జిల్లాల్లో కడు పేదరికంలో అల్పాభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతాలుగా ఉండడంప్రధాన కారణం. ఇక్కడ ప్రజలు పేదరికంలో ఉపాధి అవకాశాలు లేక కొనుగోలుశక్తి అతి తక్కువగా, పోషక ఆహార లోపంతో ఆయుష్ ప్రమాణం అత్యల్ప స్థాయిలో ఉన్నది. దీనికి ప్రధానమైన కారణం ఈ రాష్ట్రాలలో జనాభా నియంత్రణ అమలు ఆశించిన మేరకు ఆనాడు జరగలేదు. 1970లలో అప్పటి ప్రభుత్వాలు జనాభా నియంత్రణ చేస్తే తప్ప మానవరులను విద్య,వైద్య ఆదాయపరంగా అభివృద్ధి చేయలేమని కుటుంబ నియంత్రణతోనే మానవాభి వృద్ధి జరుగుతుందని కుటుంబ నియంత్రణ దేశవ్యాప్తంగా చేపట్టగా దక్షిణాది రాష్ట్రాలు ఈ విధానాన్ని అమలుచేయడం వలన నేడు దక్షిణాది రాష్ట్రాల జనాభా తగ్గుతూ వచ్చింది. అయితే ఈ బీమారు స్టేట్స్ కుటుంబ నియంత్రణను తూతూ మంత్రంగా అమలు చేయడంవలన జనాభా పెరిగింది. ఇప్పుడు జనాభాపరంగా దేశంలో డీలిమిటేషన్ చేసి పార్లమెంట్ సీట్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వంచూస్తోంది. బీమారు స్టేట్స్‌లో పార్లమెంటరీ సభ్యులను పెంచి పార్లమెంటును వారి అజమాయిషిలో అంటే ఉత్తరాది లేదా బీమారి స్టేట్స్ కనుసనుల్లోపెట్టి దేశ ఖజానాను కైవసం చేసుకునేందుకేనా? ఇప్పటికే ఉత్తరాది రాష్ట్రాలు పెట్టుబడిదారుల కనుసనుల్లో దేశంలోని ఖనిజ నిక్షేపాలు, ఓడరేవులు, బ్యాంకులు ఉన్నాయి. ఖనిజ సంపదను దోచుకునేందుకు అడ్డు వస్తున్నారని అడవులలో గిరిజనులను సైతం వదలడం లేదు. నేడు బీమారి రాష్ట్రాలకు తోడుగా ఉత్తరాఖండ్, జార్ఖండ్,చత్తీస్గఢ్ కొత్తగా బీమారి స్టేట్స్ పక్కన చేరినందున ఉత్తర భారత దేశం అంతా బీమారిగానే గ్లోబల్ మల్టీ డైమెన్షనల్ ఇండెక్స్ ద్వారా నిరూపింపబడినది. జనాభాను నియంత్రించండి దేశ అభివృద్ధికి తోడ్పడండి అన్న నాటి కేంద్రప్రభుత్వం ఆదేశానుసారం కుటుంబ నియంత్రణను పాటించడమేకాదు గణనీయ ఆర్థిక అభివృద్ధిని సాధించాయి.దక్షిణ భారత రాష్ట్రాలు కానీ దీనికి భిన్నంగా జనాభా నియంత్రణను పాటించని ఉత్తరాది రాష్ట్రాలు చాలావరకు అధిక జనాభాకు పేదరికానికి నిలయాలై బీమారి రాష్ట్రాలుగాఉన్నాయి. నేడుజనాభాను బట్టి దేశ ఆదాయాన్ని పంపిణీ చేస్తే కష్టపడి అభివృద్ధి సాధించిన దక్షిణాది రాష్ట్రాల ఆదాయమంతా ఈ బీమారి రాష్ట్రాలకు బదలాయించడం ఉత్తర భారత దేశ పాలకుల రాజనీతి పరిపక్వతఎంత మాత్రమూ సందేహించవలసిన అవసరంలేదు.ప్రజలు ఉద్యమాలకు పూనుకోకముందేభారత జాతీయ సమైక్యతను కాపాడుతారని ఆశిస్తున్నారు. ●

## ప్రజావాక్కు



### నోటిఫికేషన్‌కి అభ్యర్థుల ఎదురుచూపులు

జాబ్ క్యాలండర్ ప్రకారం ఫిబ్రవరి డీ.ఎస్సీ అని ఏప్రిల్‌లో టెట్‌అని జాబ్ క్యాలండర్‌లో పేర్కొన్నారు.కానీ ఎస్సీ వర్గీకరణ అంశం రిజర్వేషన్ అంశాలుచర్చకు రావడం తో గత రెండు నెలలుగా కొత్త ఉద్యోగాల నోటిఫికేషన్స్‌పై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం వెలువర్చలేదు. తాజాగా ఎస్సీ వర్గీకరణ అంశం రాష్ట్రఅసెంబ్లీలో ఆమోదం పొందడంతో గవర్నర్ ఆమోదంతో అతి త్వరలోనే చట్ట రూపం దాల్చనున్నది.మరోపక్క ఎస్సీరిజర్వేషన్ అంశాలురాష్ట్రం నుండి కేంద్ర ప్రభుత్వం పరిధిలోకి వెళ్లనున్నది. దీంతో కొత్త ఉద్యోగాల భర్తీపై క్లారిటి కోసం నిరుద్యోగులు ఎంతో ఆశతో ఉన్నారు. గత నెలలోనే టెట్ ఫలితాలు విడుదల చేశారు. కానీ టీచర్ పోస్టుల భర్తీకి డీ.ఎస్సీపై ఎలాంటి నిర్ణయంరాలేదు. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ అంశం ఫైనల్ కావడంతో త్వరగా డీ.ఎస్సీ జారీ చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు. 6వేల టీచర్‌పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ ప్రభుత్వం పలు మార్లు వెల్లడిస్తున్నారు.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

### మద్యపానాన్ని నిషేధించాలి

మద్యపానంవల్ల కుటుంబ యజమానులను అదుపుచేయలేక, పిల్లల పోషణ భారంతో చాలా కుటుంబాలు దుర్భర పరిస్థితులతో బాధపడుతున్నాయి. మద్యపానం వల్ల నష్టాలు, పరిణామాలు తెలిసినా దాన్ని తగ్గించేస్థితికి మనో నిగ్రహం లేక బానిసలుగా ఉంటున్నారు. ఈ స్థితిలో వారికి కుటుంబ సభ్యులతో మెడికల్ కౌన్సిలింగ్ ఇస్తే మంచిది. లేదామానసిక వైద్యులచే ది అడిక్షన్‌వైద్యం ఇస్తేకొంతమార్పు వస్తుంది. చాలా వరకు చెడు స్నేహంతో మొదలై వివేకం కోల్పోతారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే కేర్ కార్యక్రమం మంచిదే.వీటికి బాధితకుటుంబాల సభ్యులు స్పందించి వారి స్థాయిలో పనిచేస్తే చాలా వరకు వ్యసన విముక్తి అవుతారు.

-బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

### ప్రాథమిక విద్యలో హిందీ వద్దు

ప్రాథమిక విద్యలోతెలుగు,హిందీ,ఇంగ్లీష్ భాషలు బోధించడం వలన విద్యార్థులకు ఏ భాష సరిగా రావడం లేదు. త్రిభాష సూత్రం ప్రకారం హిందీని 8వ తరగతి నుండి బోధించాలి. తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ప్రాథమిక విద్యలో హిందీని బోధించడాన్ని నిషేధించాలి.

-పుట్లూరి రాంనర్సింహా రెడ్డి, నల్గొండ జిల్లా

### ప్రజాసేవకులకు పెరిగిన జీతం

ఈమధ్య కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సభ్యులకు ఇరవై నాలుగు శాతం జీతాలు ఏప్రిల్ 2023 నుంచి పెంచారు. వీరు ప్రజాసేవకులు మాత్రమే. ఉద్యోగులు కాదు. రోజువారీ భత్యం 2500 రూపాయలకు పెంచారు. ఇవికాక అనేక అలవెన్సులు. వీరికిపెన్షన్లు 30000కు పెంచారు. ప్రతిఏటా వేలకోట్ల రూపాయలు వీరికోసం ఖర్చు అవుతోంది. ఇది ప్రజల సొమ్ము అనేది జగద్విదితం. ఇక దేశంలోని ఎమ్.ఎల్.ఎ.లు కూడా ఏటా వేల కోట్లు పొందుతున్నారు.ఇ.పి.ఎస్. 1995 రిటైరీలు గత రెండు దశాబ్దాలుగా తమ వెయ్యి రూపాయల ఫించన్ను పెంచమంటే ప్రభుత్వం దగ్గర డబ్బులేదని గట్టిగా బుకాయిస్తారు. బండారు దత్తాత్రేయ, సదానంద గౌడ్, అనేక కమిటీలు కనీస ఫించన్ను 3000 ఇవ్వాలని రికమెండ్ చేసాయి. ఇది జరిగి పదేళ్ళయింది. అప్పుడేయిస్తే డి.ఎ.లుకలపి ఈ రోజుకు పదివేలు దాటేది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### అప్పుల ఊబిలో రాష్ట్రాలు

భారత దేశ రాజ్యాంగం ప్రకారం బలమైన కేంద్రిత సమాఖ్య వ్యవస్థ ఉన్నది. అయితే అది గడిచిన దశాబ్దకాలంగా పూర్తిగా ఆధిపత్య సమాఖ్యగా మారిపోవడమే అసలైనవిషాదం. అయితే కేంద్రం నుండి నిధులురావాలి అంటే కొన్నిషరతులకు ఒప్పుకోవాలి అనే విచిత్ర పరిస్థితి దాపురించింది. అయితే ఇది ఎంత మాత్రం కేంద్ర రాష్ట్ర సంబంధాలకు మంచిది కాదు. ఒకవైపు జీఎస్టీని తెచ్చి సర్‌చార్జీలు పెంచుకుంటూ కేంద్రం సంపద పోగేసుకుంటుంటే రాష్ట్రాలు మాత్రం అప్పులఊబిలో చిక్కుకొని పోతున్నాయి.ఉత్తరాది రాష్ట్రాలు లోపంతో కూడిన ప్రణాళికలు అమలు చేస్తూ దక్షి ణది రాష్ట్రాలపైన పడి పరాన్న జీవులుగా బతుకుతున్నాయి. ఇది ఎంత మాత్రం సమానా అభివృద్ధి అనే భావనకు తోడ్పాటును ఇవ్వదు.

-భారత అవినాష్, జనగామ

### తూకాలలో మోసాలు ఆగేదెలా!

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలలోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, చికెన్, మటన్ విక్రయించే షాపులలో తూకంలలో భారీ మోసాలుజరుగుతున్నాయి.దీనివల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు.కిలోకూరగాయలు కొన్న 800 గ్రాములు వస్తున్నాయి. ఎలక్ట్రానిక్స్ కాంటాలో కూడా మోసం చేయడం జరుగుతుంది. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.


-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా

# ఉద్యమకారుల పెన్షన్లకు తొలగనున్న తెర



ప్రొ. ననుమాస స్వామి

తెలంగాణ నిత్య ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తుంది. 1969లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటం మొదలై 1970దాకా కొనసాగింది. అప్పుడు 369మంది ఉద్యమకారులు పోలీస్ కాల్పుల్లో మరణించినప్పటికీ ప్రధాని ఇందిరా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయలేదు. అప్పుడే 'ఇందిరాగాంధీని బలి దేవతం'టూ ప్రజలు నిరసించారు. అయితే, అదే సమయంలో హిమాచల్ ప్రదేశ్‌ని కొత్త రాష్ట్రంగా ప్రకటించడం పుండు మీద కారం చల్లినట్లైంది. చింత చచ్చినా పులుపు చావ లేదనే సామెతగా కాంగ్రెస్, తెలుగుదేశం పాలనలో తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరిగినప్పుడల్లా ఉద్యమం తెరమీదికి వచ్చేది. అరవై ఏండ్ల ఉద్యమ తెలంగాణ కోసం 'ఎన్నారై'లు సైతం నడుం బిగించి ఉద్యమం చేశారంటే అతిశయోక్తిగాదు.ప్రత్యేక తెలంగాణరాష్ట్రం కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన తొలి(1969)తెలంగాణ ఉద్యమకారుల అనంత త్యాగాలపై పాలకులు చూపుతున్న తీవ్ర వివక్షతను మండలిలో, అసెంబ్లీలోనూ ప్రజా ప్రతినిధులు కొందరు లేవనెత్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యమకారుల బాధ్యతను అప్పజెప్పిన ప్రజా ప్రతినిధిగాక వేరే సభ్యులు శాసనసభల్లో లేవనెత్తడం శుభ పరిణామం. అడుగంటిన ఉద్యమకారుల ఆశలు చిగురించడమేకాదు భావికి భరోసానిచ్చాయి. పదేండ్లుగా నలుగుతున్నతొలి ఉద్యమకారుల పెన్షన్ల సమస్య పరిష్కారమయ్యే దిశగా అడుగులు పడ్తున్నాయి. 2018 నుండి తెలంగాణ హై కోర్ట్ మెట్లెక్కి గుర్తింపు పొందిన 278 మంది తొలి ఉద్యమకారుల మనస్సులు ఇప్పుడు నెమ్మదించాయి. తల్లి ఎదమీద పాలకుపునుకులాడే శిశువుల్లా తెలంగాణ తొలి ఉద్యమకారులు తండ్లాడింరు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే 1969 ఉద్యమకారుల నాయకుడొకరు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని 2015లో కల్సి జైలుపాలైన ఉద్యమకారులకు పెన్షన్లను ఇవ్వాలని



కోరారు. ఆయన భూరి మనస్సుతో నూతన తెలంగాణ రెండో అవతరణ(2016) దినోత్సవ వేడుకల్లో 100మంది ఉద్యమకారులకు పెన్షన్ అమలుకు ఒక జాబితా తయారు చేసి ప్రకటించబోయారు. నకిలీ ఉద్యమకారులు ఆ పెన్షన్ జాబితాను వేడుకల సభలోనే తీవ్రంగా అడ్డుకొన్నారు. ఉద్యమ కిశోరాలు షాక్‌కు గురయ్యారు. అంతేగాదు సభ రసాభాసమవుతుందని ముఖ్యమంత్రి ముందేగ్రహించి రాష్ట్ర గవర్నర్ మాట్లాడ్డం ఆపగానే తాను ప్రసంగించకుండానే ఆ వేదిక దిగి పోయిన దుర్గతి పట్టింది. అంతే ఆనాటి నుండి 2018వరకు ఉద్యమకారుల పెన్షన్ల ఊసేఎత్తలేదు. న్యాయానికి ఊపిరి పోసిన హైకోర్ట్ ఉద్యమంలో చావడమే తప్ప చంపడం తెలియని వారు తెలంగాణ తొలి ఉద్యమకారులు. అంతేగాదు బుల్లెట్లకు గుండె చూపారేగానీ ఆత్మహత్యలకు ఎవరూ పాల్పడలేదు. 1969లో సెంట్రల్ జైలు, యూనివర్సిటీ కాలేజీలు, ప్రభుత్వ కాలేజీలు, పాఠశాలలు జైలుగా మార్చి ఉద్యమకారుల్ని నిర్బంధించిన దారుణమైన కాలం. పోలీస్ కాల్పుల్లో చనిపోయిన వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. పి.డి.చట్టం, 353,341,143 సెక్షన్స్ కింద కేసులు పెట్టి ప్రభుత్వం సెంట్రల్ జైల్లో తోసేసింది.1969 ఉద్యమంలో లాఠీదెబ్బలు, జైలులో శిక్షలవల్ల కుటుంబాలు విచ్ఛిన్నం అవడమేకాదు ప్రభుత్వ ఉద్యోగాలకు దూరమైపోయారు. దానితో కటిక పేదరికాన్ని ఇన్నాళ్లుగా అనుభవిస్తూ వచ్చారు. కాటికి కాలుచాచి, రాణుగుల్లా దుర్భరమైన జీవితాన్ని భరించలేక 2018లో తొలి ఉద్యమకారులు కొందరు హైకోర్ట్ మెట్లెక్కారు. ఉద్యమకారుల త్యాగాలవల్లే రాష్ట్రం ఏర్పడిందని పెన్షన్లు వారి హక్కు అంటూ ఉద్యమకారులు పెన్షన్ రూపొందించమని, పెన్షన్లతోబాటు ఇతర రాయితీలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తే వారికి పెన్షన్లు కల్పించాలని తెలంగాణ హైకోర్ట్ 2023లోనే ప్రభుత్వాన్ని ఆదేశించింది. సెంట్రల్ జైలులో శిక్ష అనుభవించిన 278 మంది ఉద్యమకారులు ఇటీవల తెలంగాణ హైకోర్టు నుండి పెన్షన్ అర్హత సంపాదించారు. నూతన రాష్ట్రాలు,ఉత్తర్ ఖండ్, జార్ఖండ్ రాష్ట్ర ఉద్యమకారులకు 2011లో, కేంద్ర పాలిత ప్రాంతమైన లక్ష్యదీప్ రాష్ట్రంలో ఇటీవల పెన్షన్లు అమలు చేస్తున్నారు. ఈ రేవంత్ ప్రభుత్వం తరఫున త్యాగఘనుల వారసులు రాహుల్, ప్రియాంక గాంధీ హామీ ఇచ్చిన తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్లు, భూమి, ఇందిరమ్మ ఇండ్లు అమలు చేస్తే కబోదుల కళ్లు తుడిచినట్టవుతుంది. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అమెరికా అధ్యక్షుల్లో టాప్ బిలియనీర్‌గా ట్రంప్

## అధికారంలోకి రాగానే మూడురెట్లు పెరిగిన సంపద



**వాషింగ్టన్, మార్చి 28:** హురూన్ బిలియనీర్‌ల జాబితాలో అమెరికా అధ్యక్షుడు అత్యంత సంపన్నుడుగా నిలిచారు. ఇప్పటివరకూ పనిచేసిన అమెరికా అధ్యక్షులను లెక్కిస్తే ట్రంప్ మొదటి స్థానంలో నిలిచారు. 78 ఏళ్ల అమెరికా అధ్యక్షుడు టాప్ 500 బిలియనీర్ల జాబితాలో అగ్ర స్థానంలో నిలిచారు. ట్రూత్ సోషల్ మీడియాలో 53శాతం వాటాతో ఆయన సంపద ఒక్కసారిగా 7.2 బిలియన్ డాలర్లకు పెరిగింది. ట్రంప్ సంపద దాదాపుగా మూడురెట్లుపెరిగింది. ఆయనకున్న ఫ్యాన్‌బేస్, ఆయన స్థాపించిన ప్లాట్ ఫామ్‌పవర్‌తో ఆయనకు సంపద అనుకోకుండాపెరుగుతూ వస్తోంది. ట్రంప్ ఆయన బిలియనీర్ భాగస్వామి ఎలాన్‌మస్క్, పీటర్ థీల్‌లు కూడా ఎన్నికలనంతరం ఎంతో లాభపడినట్లు తెలుస్తోంది. ఆయన అత్యంత సన్నిహితులు ఎలాన్ మెస్క్ టెక్ ఇన్వెస్టర్ పీటర్ థీల్‌ల సంపద సుమారు 82శాతం పెరిగి 420 బిలియన్ డాలర్లకు పెరిగింది. పీటర్‌థీల్ సంపద 67శాతం పెరిగి 14 బిలియన్ డాలర్లకు చేరింది. అమెరికా అధ్యక్షుడుకాగానే ట్రంప్ సంపద సుమారుగా మూడురెట్లు పెరిగి 7.2 బిలియన్ డాలర్లకు చేరినట్లు హురూన్ నివేదిక ప్రకటించింది. ఎలాన్ మస్క్ మరోసారి ప్రపంచంలోనే అత్యంత బిలియనీర్‌గా నిలిచారు. ఈసందర్భంగా ఎన్నికల తర్వాత డొనాల్డ్‌ట్రంప్ సంపద కొత్తశిఖరాలకు చేరింది. ఫోర్బ్స్ అంచనాలప్రకారంచూస్తే ఆయన సంపద 6.7 బిలియన్ డాలర్లకు చేరింది. రియల్‌ఎస్టేట్‌నుంచే ఎక్కువగా సమకూరుతున్నట్లు తేలింది. ట్రంప్ ఆర్గనైజేషన్‌లో లగ్జరీ గోల్ఫ్ రిసార్టులు, ఐకానిక్ మారాలాగో ఎస్టేట్‌లు నుంచి ఆయనకు లాభాల పంటపండింది. ట్రంప్ మెమెకాయిన్‌నుంచి కూడా భారీ ఎత్తున వచ్చింది. ఆకాశమే హద్దుగా మెమెకాయిన్ విలువలుపెరిగాయి. ఇపుడు మెమెకాయిన్ ఆయన సంపదలో 89శాతం వాటాతో ఉంది. 47వ యుఎస్ అధ్యక్షుడుగా రెండోసారి పగ్గాలుచేపట్టిన ట్రంప్ ఆర్థిక సామ్రాజ్యం రానురాను పెరుగుతూ పోతోంది. సాంప్రదాయ ఆస్తులతోపాటు డిజిటల్ వెంచర్లు కూడా కొత్తగా వస్తున్నాయి. అమెరికాలో 2024 నాటికి 870మంది బిలియనీర్లు ఉన్నారు. వీరిలో 96 మంది కొత్తగా వచ్చిచేరారు. ఫ్రాన్స్ బెర్నార్డ్ ఆర్నాల్ట్ మాత్రం టాప్ టెన్‌లో నిలిచారు. ఎల్వీఎంహెచ్ లగ్జరీ సంస్థ సుమారు 18 బిలియన్ డాలర్లు నష్టపోయింది. దీనితో ఆయన 157 బిలియన్ డాలర్లతో ఏడోస్థానానికి వచ్చేసారు. హురూన్ టాప్ 100లో 45 మంది అమెరికన్ బిలియనీర్లు ఉన్నారు. అమెరికాలోని టాప్ మూడు పరిశ్రమలు సాఫ్ట్‌వేర్,సర్వీసస్ 106మంది బిలియనీర్లుఉన్నారు. మీడియా ఎంటర్‌టైన్‌మెంట్‌లో 111 మంది, ఆర్థికసేవల్లో 170 మంది బిలియనీర్లున్నారు. ఇక మహిళల్లో చూస్తే 130 మంది బిలియనీర్లున్నారు. చైనాతో 823మంది ఉంటే రెండోస్థానాలో అమెరికా ఉంది. వీరిలో 129 మంది న్యూయార్క్‌లోనే ఉన్నారు. మూడోస్థానంలో భారత్‌నిలిచింది. 284 మంది బిలియనీర్లున్నట్లు అంచనా.

# అరవింద్ కేజ్రీవాల్‌పై మరో కేసు నమోదు



## ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించిన ఆరోపణలు

**న్యూఢిల్లీ, మార్చి 28:** ఆప్ అధినేత మాజీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్‌పై ఢిల్లీపోలీసులు మరోకేసు నమోదు చేసారు. రాజధాని నగరంలోని ద్వారక ప్రాంతంలో ప్రభుత్వ ఆస్తుల సుందరీకరణను పాడుచేసారన్న అభియోగంపై ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. మార్చి 11వ తేదీ కోర్టు జారీ చేసిన మార్గదర్శకాల ఆధారంగా ఈ కేసును నమోదుచేసారు. ముందు కేసు నమోదు చేసి కోర్టుకు నివేదిక ఇవ్వాలని కోరారు. కోర్టు ఆదేశాలకు అనుగుణంగానే ఢిల్లీపోలీసులు తమ నివేదికను అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ నేహా మిట్టల్‌కు అందచేసారు. రౌస్ అవెన్యు కోర్టుపరిధిలో ఈ కేసు నమోదయింది. ప్రస్తుతం విచారణ కొనసాగుతోందని, పాతకాలం తేదీలున్నందున కొంత విచారణకు అదనపు సమయం పడుతోందని, సమగ్ర దర్యాప్తు అనంతరమే నివేదిక ఇస్తామని కోర్టుకు తెలిపారు. ఏప్రిల్ 18వ తేదీకి కోర్టు తదుపరి విచారణ వాయిదా వేసింది. కేజ్రీవాల్, గులాబ్‌సింగ్; తదితర నేతల భారీ చిత్రాలతో ఉన్న భారీ హోర్డింగ్‌లు ఏర్పాటుచేసి చట్టవ్యతిరేకంగా వివిధ ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటుచేసారని ద్వారకకు చెందిన శివకుమార్ సక్సేనా ఫిర్యాదులు చేసారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగంచేస్తూ ఈభారీ బ్యానర్లు ఏర్పాటు చేసారని ఢిల్లీ ప్రభుత్వ ఆస్తుల వికృతీకరణ నిరోధక చట్టం 2007 ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ప్రాథమికంగా 2022లో ద్వారక సౌత్‌పోలీసులు ప్రగతినివేదిక దాఖలుచేసారు. ఫిర్యాదులో చెప్పిన ప్రాంతాల్లో ఎలాంటి హోర్డింగ్‌లు లేవని వెల్లడించారు. అందుకు అనుగుణంగానే చీఫ్‌మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఈకేసును 2022 సెప్టెంబరు 15న డిస్మిస్‌చేసారు.

అయితే రౌస్ అవెన్యూకోర్టులో సక్సేనా రివిజన్ పిటిషన్ దాఖలుచేసారు. దీనితో కేసు పునర్విచారణకు వచ్చింది. సిఆర్ పిసి 156(3) కింద ఈకేసును పరిగణనలోనికి తీసుకని శిక్షార్హమైన నేరంగాపరిగణించాలా వద్దా అనేందుకు పోలీసు నివేదిక రావాల్సి ఉందని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు.



# 19 నుంచి రాహుల్ అమెరికా పర్యటన

**న్యూఢిల్లీ, మార్చి 28:** లోక్‌సభలో ప్రతి పక్షనేత రాహుల్‌గాంధీ అమెరికా పర్యటనకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించినట్లు కథనాలు వస్తున్నాయి. ఆ కథనాల ప్రకారం ఏప్రిల్ 19 నుంచి రాహుల్ అగ్రరాజ్యంలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఆయన బ్రౌన్ యూనివర్సిటీని సందర్శించారు. బోస్టన్‌లోని ప్రవాసభారతీయులతోనూ ఆయన భేటీ అయ్యే అవకాశంఉంది. అయితే ఆయన యూఎస్‌లో ఎన్ని రోజులు పర్యటిస్తారనేది తెలియదు. దీనిపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనలేదు. ఇక గతేడాది సెప్టెంబర్‌లో మూడ్రోజులు రాహుల్ యూఎస్‌లో పర్యటించారు. ఆ సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రిజర్వేషన్లు, భారత్‌లో మత స్వేచ్ఛ వంటి అంశాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారంరేపాయి. ప్రస్తుతం భారత్‌లో అదివాసీలు, దళితులు , ఒబిసిలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం కూడా అంతంతమాత్రంగానే ఉంటుందని, దేశంలో అన్ని వర్గాల వారికి పాదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందన్నారు. ఇక, సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. బిజెపి ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువు తీస్తున్నారని మండిపడింది. సిక్కులను ఉద్దే శిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా బిజెపి మద్దతున్న ఒకగ్రూప్ ఢిల్లీలోని సోని యాగాంధీ నివాసంవెలుపల నిరసనలు తెలియజేసింది.

# రంజాన్ చివరి శుక్రవారం ప్రార్థనల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన

## వక్ఫ్ సవరణ బిల్లుపై అఖిలభారత ముస్లిం పర్సనల్ లాబోర్డు పిలుపు

**న్యూఢిల్లీ, మార్చి 28:** వక్ఫ్‌సవరణ బిల్లుపై తమ నిరసనలకు అఖిలభారత ముస్లిం పర్సనల్ లాబోర్డు పిలుపునిచ్చింది. రంజాన్ మాసంలోని చివరి శుక్రవారం ప్రార్థనలకుగాను కుడిచేతికి నల్ల బాడ్జీని ధరించి ప్రార్థనలకు వెళ్లాలని పిలుపునిచ్చింది. ముస్లిం లాబోర్డు ప్రధాన కార్యదర్శి మౌలానా మహ్మద్ ఫజ్లురహీమ్ ముజాద్దీదీ ఈసందర్భంగా విడియో సందేశం ఇచ్చారు. ఈ సందేశాన్ని బోర్డు ఎక్స్ హ్యాండిల్‌లో విడుదలచేసారు. వక్ఫ్‌సవరణ బిల్లుకు ముస్లిం లాబోర్డు తన నిరసనలను కొనసాగించాలని జుమా తుల్ విదా రోజున కూడా మన నిరసనలు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు. ముస్లింలు తాము ధరించిన నల్లబాడ్జీతో విడియోలు తీసుకుని వాటిని ఆన్‌లైన్‌లో ముస్లిం పర్సనల్ లాబోర్డుకు పంపించాలని సూచించారు. అంతకుముందు దేశవ్యాప్తంగా వక్ఫ్



సవరణ బిల్లుకు నిరసనలు ఆందోలనలు కొనసాగించాలని పిలుపనిచ్చింది. రాష్ట్ర అసెంబ్లీల ముందు భారీ ఎత్తున ముస్లింలతో నిరసనలు చేయాలని సూచించింది. పాట్నా, విజయవాడల్లో 29వ తేదీ నిర్వహించాలని మొదటిదశ నిరసనల్లో ఈ బైఠాయింపులు నిర్వహించాలని సూచించింది. వక్ఫ్‌సవరణ బిల్లులపై నిరసనలు బీహార్‌ను వణికించాయి. రాజకీయ పార్టీలు కూడా ఎఐఎంపిఎల్‌బికి నిరసనగా మహాధర్నాలో పాల్గొన్నాయి. విధానసభ ప్రాంతంనుంచి కిలోమీటరు దూరంవరకూ ముస్లిం ప్రజానీకం నిరసనల్లో పాల్గొన్నారు. వెంటనే ఈ బిల్లును పస31 మంది పర్సనల్‌లాబోర్డు సభ్యుల యాక్షన్ కమిటీ రాజ్యాంగబద్ధమైన న్యాయమైన ప్రజాస్వామ్యయుత నిరసనలన్నింటినీ చేపట్టి బిల్లును వ్యతిరేకించాలని కోరారు. అలాగే హైదరాబాద్, ముంబయి, కోల్‌కత్తా, బెంగళూరు, మలేర్‌కోట్ల, రాంచిల్లో కూడా నిరసనలు చేయాలని పిలుపునిచ్చింది. ఈ సవరణబిల్లుపై 31 మంది ఉనన ప్యానెల్ అనేకసార్లు సమావేశం నిర్వహించి విచారణలుచేసింది. లెక్కకుమించిన సవరణలు తీసుకురవాలని సూచించింది. 655 పేజీల నివేదికను లోక్‌సభ స్పీకర్‌ఓంబిర్లాకు గత జనవరి 30నే అందచేసింది.ఆతర్వాత ప్యానెల్ కమిటీ ఈ నివేదికను కొన్ని సవరణలుచేసింది. 15-11 మెజార్టీ ఓటుతో ఇందుకు ఆమోదం లభించింది. ఆతర్వాత మళ్లీ జెపిసికి నివేదించారు.

# నేను రాయల్‌బెంగాల్ టైగర్‌ని, నిరసనలతో భయపెట్టలేరు..

## లండన్‌లో ఎదురైన నిరసనలకు మమతా బెనర్జీ దీటుగా కౌంటర్

**కోల్‌కత్తా, మార్చి 28:** బ్రిటన్ పర్యటనలో ఉన్న పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రికి ఎదురయిన నిరసనలపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. లండన్‌లోని ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో సామాజిక అభివృద్ధి మహిళా సాధికారత అంశంపై మమతా బెనర్జీ ప్రసంగించారు. ఆమె ప్రసంగాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. బెంగాల్ రాష్ట్రంలో చెలరేగిన హింస, ఆర్జీకర్ వైద్యురాలి హత్యాచారఘటనపై నిరసనవ్యక్తం చేసారు.ఈ సంఘటనపై సమాధానం చెప్పాలంటూ నినా దాలు చేసారు. అయితే విద్యార్థులకు నిరసనకు ఏమాత్రం చలించని దీదీ వారికి ధీటుగా జవాబిచ్చారు. ఇలాంటి నిరసనలతో తనను భయపెట్టలేరని తాను రాయల్‌బెంగాల్ టైగర్‌ని అని అన్నారు. మీరు చెప్పేది వినపడట్లేదని గట్టిగా చెప్పండి అంటూ విద్యార్థులకు సూచించాచు. మీరు చెప్పేదంతా వింటాను కాస్త ప్రశాంతంగా మాట్లాడండి అని చెప్పారు. విద్యార్థులు లేవనెతినతన అంశాలు పూర్తిగా విన్న దీదీ



ఇక్కడ రాజ కీయాలు చేయొద్దని చెప్పారు. రాజకీయాలకు ఇది వేకదికాదని తాను దేశం తరపున ప్రతినిధిగా ఇక్కడకు వచ్చానన్నారు. ఇలాచేస్తే మీరు మన దేశాన్ని అవమానించినట్లే అంటూ విద్యార్థులకు బదులిచ్చారు. అయినప్పటికీ నిరసన కారులు వెనక్కి తగ్గకపోవడంతో మమతా బెనర్జీ 1990 నాటి ఒక ఫోటోను ప్రదర్శించారు. తీవ్ర గాయా లతో తలకు కట్టుతో ఉన్న తనఫోటోను ఆమె చూపించారు. ముందు ఈచిత్రాన్ని చూసి తనను చంపేందుకు ఎలాంటి కుట్రలు జరిగాయో తెలుసుకోండి అంటూ చేసిన వ్యాఖ్యలతో సభలో

# అమెరికాతో పాత సంబంధాలకు తెర

## కెనడా ప్రధాని మార్క్ కార్నీ

**ఒట్టావా, మార్చి 28:** అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సుంకాల పేరుతో పొరుగుదేశం కెనడాతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కయ్యానికి కాలు దువ్వుతున్నారు. ఇప్పటికే ఆ దేశ ఉత్పత్తులపై భారీగా టారిఫ్ లు విధించగా. తాజాగా వాహన దిగుమతులపైనా 25 శాతం సుంకాన్ని ప్రకటించారు. దీనిపై కెనడా ప్రధాని మార్క్ కార్నీ తీవ్రంగా స్పందించారు. ఈ నిర్ణయంతో ఇరు దేశాల మధ్య ఉన్న పాత బంధం ముగిసిపోయిందన్నారు. ట్రంప్ టారిఫ్ ప్రకటనతో తన ఎన్నికల ప్రచారాన్ని అర్థంతరంగా ముగించుకొని మార్క్ కార్నీ.. ఒట్టావాకు తిరిగొచ్చి కేబినెట్ సభ్యులతో హుటాహుటిన సమావేశమయ్యారు. అమెరికాతో వాణిజ్య యుద్ధంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చలు జరిపారు. 'ట్రంప్ సుంకాలు అన్యాయమైనవి. ఈ చర్యలతో ఇరుదేశాల మధ్య ఇప్పటివరకు



ఉన్న స్నేహబంధాన్ని ట్రంప్ శాశ్వతంగా మార్చేస్తున్నారు. ఆర్థికవ్యవస్థ బలోపేతం, భద్రత, సైనిక సహకారం విషయంలో అమెరికా-కెనడా మధ్య ఉన్న పాత బంధం నేటితో ముగిసిపోయింది. అమెరికా విధిస్తున్న ఈ సుంకాలను మేం ప్రతీకార వాణిజ్య చర్యలతోనే ఎదుర్కొంటాం. ఆ నిర్ణయాలు అగ్రరాజ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. మా దేశాన్ని రక్షించుకోవడం కోసమే ఈ టారిఫ్‌లకు మేం ప్రతీకార చర్యలు తీసుకుంటున్నాం' అని కెనడా ప్రధాని వెల్లడించారు. ఏప్రిల్ 3 నుంచి అమెరికా దిగుమతి చేసుకునే వాహనాలపై 25 శాతం సుంకాలు అమలులోకి వస్తాయని ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయం కెనడా ఆటో పరిశ్రమకు పెద్ద ఎదురుదెబ్బేనని విశ్లేషకులు భావిస్తున్నారు. దాదాపు 5 లక్షల ఉద్యోగాలపై ఇది ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉందన్నారు. దీంతో కెనడా సర్కారు తీవ్రంగా స్పందించింది. ఇది తమ కార్మికులపై ప్రత్యక్ష దాడి అని అభివర్ణించిన మార్క్ కార్నీ.. అగ్రరాజ్యంపై త్వరలో ప్రతీకార సుంకాలను ప్రకటిస్తామని పేర్కొన్నారు. దేశీయ తయారీని వేగవంతం చేసేందుకు ఈ సుంకం విధిస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. అయితే విడిభాగాలు, తయారీ అంతర్జాతీయ సరఫరాపై ఆధారపడిన అమెరికా వాహన కంపెనీలకు తాజా పరిణామం ఆర్థిక భారం అవుతుందన్నదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.


# పేరుకే వసుధైక కుటుంబకం..సొంతవారితోనే విభేదం!



## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, మార్చి 28:** కుటుంబసభ్యులమధ్య అనుబంధాలు ఆప్యాయతలు తగ్గిపోతుండటంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. ప్రపంచమంతా కలిసి ఉండాలనే వసుధైవ కుటుంబకం సూత్రాన్ని భారతీయులు గాఢంగా విశ్వసిస్తారని కానీ రక్తసంబందీకులందరూసఖ్యతతోఐక్యంగా ఉండడంలోమాత్రం విఫలం అవుతున్నారని జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ ఎస్‌విఎన్‌భట్ ధర్మాసనం పేర్కొంది. తన ఇంటినుంచి పెద్దకుమారుడిని ఖాళీ చేయించాలని కోరుతూ ఓ తల్లి దాఖలుచేసిన పిటిషన్‌పై తీర్పు వెలువరిస్తూ ధర్మాసనం ఈ వ్యాఖ్యలుచేసింది. కల్లుమాల్, సమతోలదేవి దంపతులకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కుమారులతో తల్లి తండ్రులకు సత్సంబంధాల్లేవు. అనారోగ్యం ఆసరాగా చేసుకుని తాను నిర్వహించే దుకాణం పెదకుమారుడు స్వాధీనం చేసుకున్నాడని, స్వార్జితమైన ఇంటిని విక్రయించాలని ఒత్తిడిచేస్తున్నాడని కల్లుమాల్ ఆరోపించారు. భరణం కూడా చెల్లించడంలేదని కనుక దుకాణం ఖాళీచేయాలని పెద్దకుమారుడిని ఆదేశించాలని ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. ఈ కేసు కుటుంబ, అప్పిలేట్‌ట్రిబ్యునల్‌ను దాటి అలహాబాద్ హైకోర్టుకు చివరిగా సర్వోన్నత న్యాయస్థానానికి చేరింది. కుమారుడికి కూడా ఆస్తిలో భాగం ఉంటుందని, దుకాణాన్ని ఆతడు ఖాళీచేయాల్సిన అవసరం లేదన్న హైకోర్టు తీర్పును తల్లితండ్రులు సుప్రీంకోర్టులో సవాల్ చేసారు. ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టుపై వ్యాఖ్యలు చేసింది.

# యుఎస్-గ్రీన్‌ల్యాండ్ వ్యవహారంతో మాకు సంబంధం లేదు: పుతిన్



**మాస్కో, మార్చి 28:** గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికాలో విలీనం చేసుకోవాలన్న ట్రంప్ ప్రణాళికలతో తమకు ఏ సంబంధం లేదని రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. ఆయన ఆర్కిటిక్ పోర్టు నగరం మురుమాన్స్క్‌లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'సంక్షిప్తంగా చెప్పాలంటే గ్రీన్‌ల్యాండ్ విషయంలో అమెరికావి చాలా సీరియస్ ప్రణాళికలు. వీటికి లోతైన చారిత్రక మూలాలున్నాయి. అమెరికా ప్రణాళిక ప్రకారం.. దాని భౌగోళిక-వ్యూహాత్మక, సైనిక-రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రయత్నాలు చేస్తుంది. గ్రీన్‌ల్యాండ్ అంశం రెండు దేశాలకు సంబంధించింది. రష్యాతో దానికి ఎలాంటి సంబంధం లేదు' అని పుతిన్ పేర్కొన్నారు. రష్యా సహ ప్రపంచ దేశాల్లో ఆర్కిటిక్ ప్రాధాన్యం పెరుగుతోందని పుతిన్ అభిప్రా యపడ్డారు. కానీ, దురదృష్టవశాత్తూ భౌగోళిక రాజకీయ పోటీ, ఈ ప్రాంతంలో పొజిషన్ కోసం ప్రయత్నాలు తీవ్రమయ్యాయి. ఇక గ్రీన్‌ల్యాండ్ యాజమాన్యం విషయం నేరుగా ఎక్కడా జోక్యం చేసుకోకపోయినా ఘర్షణలకు ఉత్తర ప్రాంతం వేదికగా మారుతుందన్న ఆందోళన మాస్కోలో ఉందన్నారు. ఓ రకంగా ఇవి ట్రంప్ ప్రణాళికలపై తమకే అభ్యంతరం లేదని పరోక్షంగా చెప్పినట్టయిందని నిపుణులు చెబుతున్నారు.

**వాన్స్ పర్యటనకు ముందు వ్యాఖ్యలు:** గ్రీన్‌ల్యాండ్‌పై పుతిన్ వ్యాఖ్యలు చాలా వ్యూహాత్మక సమయంలో వెలువడ్డాయి. శుక్రవారం అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, ఆయన సతీమణి ఉషా వాన్స్ గ్రీన్‌లాండ్‌లోని అమెరికా సైనిక స్థావరాన్ని సందర్శించనున్నారు. ఈ పర్యటనపై ఇప్పటికే గ్రీన్‌ల్యాండ్, డెన్మార్క్ గుర్రుగా ఉన్నాయి. తొలుత ఉషా ఒక్కరే అక్కడికి వెళ్లాల్సి ఉంది. కానీ, తన సతీమణిపై వస్తున్న విమర్శలు గమనించి జెడి వాన్స్ కూడా టూర్‌కు సిద్ధమయ్యారు. మరోవైపు ఈ పర్యటనలో డెన్మార్క్ ప్రభుత్వాన్ని ఆయన విమర్శించే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.




# జస్టిస్ వర్మ బదలీని నోటిఫైచేసిన కేంద్రం

**న్యూఢిల్లీ, మార్చి 28:** ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదలీచేయడాన్ని కేంద్ర న్యాయశాఖ నోటిఫై చేసింది. అలహాబాద్ కోర్టు బార్ అసోసియేషన్ తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ సుప్రీంకోర్టు కొల్లిజియం చేసిన సిఫారసులు ఆమోదించాల్సిందేనన్న భావనతో కేంద్రం జస్టిస్‌వర్మ బదలీని ఆమోదించింది. దీనితో ఆయన్ను అలహాబాద్ హైకోర్టుకు బదిలీచేసినప్పటికీ న్యాయపరమైన కీలక విధులేవీ అప్పగించరు. అలహాబాద్ హైకోర్టునుంచే వచ్చినందున ఆయన్ను రీపాట్రియేషన్‌ను కేంద్రం ఆమోదిస్తున్నట్లు ప్రకటించింది. ఆయన ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని బాయ్‌కాట్‌చేస్తామని మాన నిరసనను కొనసాగిస్తామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్ తివారి అన్నారు. ప్రభుత్వంపై ఏవిధమైన ఒత్తిడి వచ్చిందనేది అంతుబట్టకుండా ఉందని, ఆయన బదలీ ఉత్తర్వులను నోటిఫైచేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ఆయన్ను హడావిడిగా బదలీచేయడం సహేతుకం కాదని అన్నారు. ఇప్పటికే కొల్లిజియం ఆయన ఇంట్లో నోట్లకట్టల వ్యవహారంపై ముగ్గురు సభ్యుల కమిటీని నియమించింది. ఈ బృందం జస్టిస్ వర్మ నివాసం సందర్శించి నోట్లకట్టలు వెలుగుచూసిన ప్రాంతాన్ని కూడా పరిశీలించారు.

# జిన్‌పింగ్‌తో యూనస్ భేటీ

**బీజింగ్, మార్చి 28:** బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం గద్దెదిగిన తర్వాతనుంచి భారత్ బంగ్లాదేశ్‌స ంబంధాలు ఒత్తిడికి గురవుతున్న సంగతి తెలిసిందే.చిరకాల మిత్రదేశంగా ఉన్న భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం పాకిస్థాన్, చైనాలకు దగ్గరవుతూ వస్తోంది. ఈ క్రమంలోనే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో బంగ్లా తాత్కాలిక సారధి మహ్మద్ యూనస్ భేటీ అయ్యారు. శుక్రవారం ఉదయం వీరిద్దరూసమావేశంనిర్వహించినట్లు చైనా మీడియా కోడైకూసింది. నాలుగురోజుల పర్యటనలో భాగంగా యూనస్ ప్రస్తుతంచైనాలో పర్యటిస్తున్నారు. హైనాన్ ప్రావిన్స్‌లో బోవో ఫోరమ్‌ఫర్ ఆసియా వార్షిక సదస్సులో యూనస్ పాల్గొన్నారు. అనంతరం చైనా రాజధాని బీజింగ్‌చేరుకుని చైనా అగ్ర నాఆయకత్వంతో భేటీ అయ్యారు. చైనా ఇస్తున్న రుణాలకు వడ్డీలను తగ్గించాలని ఆదేశ నిధులు అందుతున్న ప్రాజెక్టులకు కమిట్‌మెంట్‌ఫీజును మాఫీ



చేయాలని కోరారు. అలాగే పలు అభివృద్ధి ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలన్నారు. జపాన్, ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు తర్వాత చైనా దగ్గరినుంచే బంగ్లా ఎక్కువ రుణాలు తీసుకుంటున్నది. 1975నుంచి ఇప్పటి వరకూ బంగ్లాదేశ్ అప్పులు 7.5 బిలియన్ తడాలర్లవరకూ తీసుకున్నట్లు అంచనా.

# వైట్‌హౌస్‌లో ట్రంప్ ఇఫ్తార్ విందు

**వాషింగ్టన్, మార్చి 28:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌లోముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముస్లింలతో కలిసి ట్రంప్ విందు ఆరగడించారు. ఇటీవల జరిగిన అమెరికా ఎన్నికల్లో రికార్డుస్థాయిలో ఓట్లువేసినందుకు ముస్లింలకు ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు. 2024లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ట్రంప్ భారీ విజయం సాధించారు. ఇఫ్తార్ విందు సందర్భంగా ట్రంప్ ఈ విషయాలను గుర్తుచేసారు. లక్షలాదిమంది ముస్లింలు ఈ ఎన్నికల్లో పాల్గొని తనకు మద్దతుగా నిలిచారని ట్రంప్ అన్నారు. ముస్లిం సమాజం అంతా తనకు అండగా నిలిచిందని, అధ్యక్షుడిగా ఉన్నంతకాలం ముస్లింలకు అండగా ఉంటానని ట్రంప్ హామీ ఇచ్చారు.





# త్రిభాషా సూత్రం, డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తమిళగ వెట్రి కజగం పార్టీ తీర్మానం

**చెన్నై, మార్చి 28:** జాతీయ విద్యావిధానంలోని త్రిభాషా సూత్రం, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై కేంద్రం, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదం జరుగుతున్న సంగతితెలిసిందే. ఈ క్రమంలోనే వీటిని వ్యతిరేకిస్తూ తమిళగ వెట్రి కళగం పార్టీ తీర్మానాలను ఆమోదించింది. శుక్రవారం తిరువన్మయూర్‌లో తొలి జనరల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో వక్ఫ్ సవరణ బిల్లుతో సహా మొత్తం 17 తీర్మానాలను ఆ పార్టీ ఆమోదించింది.

ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు విజయ్ పాల్గొన్నారు. సమావేశంలో వక్ఫ్ బిల్లును ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరాలని పార్టీ నిర్ణయించింది. తాము ద్విభాషా విధానానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపింది. విద్యావిధానంలో మూడు భాషల విధానం అమలు ప్రతిపాదన ఫెడరలిజానికి విరుద్ధమని, దీన్ని ఎప్పటికీ తాము అంగీకరించమని స్పష్టం చేసింది. డీలిమిటేషన్‌కారణంగా దక్షిణాది రాష్ట్రాల సీట్లు తగ్గుతాయని తీర్మానంలో పేర్కొంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని, దీన్ని నియంత్రించడంలో అధికారి డిఎంకె ప్రభుత్వం విఫలమైందని ఆరోపించింది. ఉద్యోగులకు పాత పెన్షన్ పథకంపై ఆ పార్టీ తప్పుడు వాగ్దానాలు చేస్తోందని పేర్కొంది.

శ్రీలంకలో అరెస్టయిన భారతీయ మత్స్యకారుల సమస్యను తమిళగ వెట్రి కళగం పార్టీ లేవనెత్తింది. మత్స్యకారులకు అండగా ఉంటామని, దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసింది.

# కేన్సర్ చికిత్స దుష్ఫలితాలతో ఆసుపత్రిలో చేరిన కింగ్ ఛార్లెస్



**లండన్, మార్చి 28:** యునైటెడ్‌కింగ్‌డమ్ రాజు ఛార్లెస్ (76) ఆసుపత్రిలోచేరారు. కేన్సర్ చికిత్సలోభాగంగా వచ్చిన స్వల్ప మార్పులకు అస్వస్థతకు లోనయిన కింగ్ ఛార్లెస్ ఆసుపత్రిలో చేరినట్లు బకింగ్‌హామ్‌ప్యాలెస్ ప్రకటించింది. కేన్సర్ చికిత్సలో ఎదురయిన దుష్పరిణామాల నేపథ్యంలో ఆసుపత్రిలో చేరినట్లు పేర్కొంది. ప్రస్తుతం లండన్ ఆసుపత్రిలో వైద్యులు ఛార్లెస్‌కు వైద్యం అందిస్తున్నారు. చార్లెస్‌ను వైద్య పర్యవేక్షణలో ఉంచినట్లుగా డాక్టర్లు తెలి పారు. ఇదిలా ఉంటే కింగ్ చార్లెస్ ఆసు పత్రిలో చేరడంతో అదికారిక కార్యక్రమాల న్నింటినీ వాయిదావేసారు. 2024 ఫిబ్రవరిలో కింగ్ ఛార్లెస్‌కు కేన్సర్ నిర్ధారణ అయింది. అప్పటి నుంచి ఆయన చికిత్స తీసుకుంటున్నారు. బెంగళూరుకు సైతం వచ్చి చికిత్సతీసుకున్నట్లు ప్రచారం జరిగింది. ఛార్లెస్ త్వరగా కోలుకుని ప్రజావిధుల్లోపాల్గొనాలని బకింగ్‌హామ్ ప్యాలెస్ పేర్కొంది. ఛార్లెస్ ఏవిధమైన కేన్సర్‌తో బాధ పడుతున్నారన్నది మాత్రం ప్యాలెస్ వివరించలేదు.

## పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతిపై దర్యాప్తు ముమ్మరం, పుకార్లపై హెచ్చరిక

**రాజమహేంద్రవరం:28,ప్రభాతవార్త** జిల్లాలో పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ అనుమానాస్పద మృతి కేసును పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసును ఛేదించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, విచారణను ముమ్మరం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ కేంద్ర కార్యాలయంఇద్దరు సభ్యులు గల ఫోరెన్సిక్ నిపుణుల బృందం సంఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించింది. కేసు దర్యాప్తు కోసం ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు హైదరాబాద్ నుండి విజయవాడ వరకు, విజయవాడ నుండి రాజమహేంద్రవరం వరకు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నాయి. అలాగే, కేసుతో సంబంధం ఉన్న వ్యక్తుల సమాచారాన్ని సేకరించి, వారిని విచారిస్తున్నాయి ఒక దర్యాప్తు బృందం హైదరాబాద్‌లో పాస్టర్ ప్రవీణ్ కుమార్ కుటుంబ సభ్యులను విచారించి, వారి వాంగ్మూలాన్ని నమోదు చేసింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేసు దర్యాప్తు పురోగతిని పోలీసు ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షి స్తున్నారు. కేసు దర్యాప్తుకు సంబంధించి సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లు, తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని పోలీసులు ప్రజలను హెచ్చరించారు. పుకార్లు వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుల, మత, రాజకీయ వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా, మతపరమైన తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సహాయం కోసం కేసు గురించి ఎవరి వద్దైనా సమాచారం ఉంటే, కొవ్వూరు డీఎస్పీ శ్రీ దేవ కుమార్ ఫోన్ నంబర్: 9440796620)కు తెలియజేయాలని పోలీసులు కోరారు. ఈ కేసు దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉంటామని అన్నారు. ఈ కేసుకు సంబంధించి మరింత సమాచారం అందుబాటులోకి వస్తే, దానిని కూడా తెలియజేస్తాము.



ఇఫ్తార్ విందులో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి

## మైనారిటీలకు అండ: వారి ఆస్తులకు భద్రత

### ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,మార్చి 28 ప్రభాతవార్త**
మైనారిటీలకు అండ గా ఉంటూ వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని అలాగే మైనారిటీల ఆస్తులకు భద్రత కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి,తెలుగుదేశం నాయకులు నారాచంద్రబాబునాయుడు భరోసా ఇచ్చారని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంఎల్ఏ శ్రీకాళహస్తిలోని మైనారిటి ముస్లింలకు రంజాన్ పండగ సందర్భంగా ఉపవాస దీక్షలు ఆచరించే వారికి 'ఇఫ్తార్' విందును ఏర్పాటు చేసారు. పట్టణంలోని ఈదుల గుంట ఈద్‌గాహ్ నందు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పట్టణంలోని మైనారిటి ముస్లింలు సాయంత్రం నమాజులను ఇక్కడే ఆచరించారు. అలాగే దువా చేసారు. ముస్లింలను శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి స్వాగతం పలికారు. శ్రీకాళహస్తిలో సుమారు 18వేల మంది మైనారిటి ముస్లింలు ఉన్నారని అయితే వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అన్నారు. ఓ వైపు సామాజికాభివృద్ధితో పాటు వారి వ్యక్తిగత అభివృద్ధికి కూడా పెద్ద పీట వేస్తామన్నారు. గతంలో తన తండ్రి ముస్లిం అభివృద్ధికి కృషి చేస్తూ సంతమైదానంలోనూ, ఈదులగుంట, పాపానాయుడుపేట,రేణిగుంటల్లో షాదీమహల్స్ ను ఏర్పాటు చేసారు. అలాగే ఈద్‌గాహ్‌లకు ఎకరాల స్థలం కేటాయించా మన్నారు. అయితే తరువాత అభివృద్ధికి నోచుకో లేదన్నారు. తాను మొదటగా నియోజకవర్గానికి సంబంధించిన ఈదుల గుంట ఈద్‌గాహ్‌లోని షాదీమహల్‌ను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దాము. అలాగే ఈ షాదీమహల్‌కు సొబగులు దిద్దటమే కాకుండా ఇక్కడకు వచ్చే వారి కోసం 40కొళాయిలు ఏర్పాటు చేసామన్నారు. ఇక ఏడాదిలో రెండు సార్లు రంజాన్ బక్రీద్ సందర్భంగా నమాజులు ఆచరించే వారు మట్టిలో చిరుసాపలు వేసుకొని ప్రార్ధనలు చేసుకునే వారని అలా కాకుండా ఫ్లోరింగ్ వేయించామని సుధీర్‌రెడ్డి వివరించారు. తాను తన నియోజకవర్గంలో సామాజిక కార్యక్రమాలను నిర్వహింటమే కాకుండా శాసనసభలో కూడా మైనారిటి ముస్లిం మసీదులు, ఈద్‌గాహ్‌లు,శ్మశానాల లనిర్వహణకు ప్రత్యేక నిధులు కోరామని వివరించారు. మైనారిటి ముస్లింలలో ఇటీవల వక్ఫ్‌బిల్లు భయం పట్టుకుందని అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టమైన భరోసా ఇచ్చారని సుధీర్‌రెడ్డి వివరించారు. మసీదులు,షాదీమహల్స్, వక్ఫ్ అస్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారన్నారు. కాబట్టి అభద్రతా భావాన్ని విడమాడాలన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవటం తెలుగుదేశానికి ఆస్తి అన్నారు.

# తిరుమల సమాచారం



**తిరుమల,మార్చి 28ప్రభాత వార్తప్రతి నిధి:** త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించారనే పురాణగ్రంధాల ఆధారంగా తిరుమలలో శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. ఏప్రిల్ 6వతేదీ వెంకన్న ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం, 7న శ్రీరామపట్టాభిషేకం మహోత్సవాలు వేడుకగా నిర్వహించనున్నారు. 6వతేదీ సోమవారం ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం జరిపిస్తారు. ఇందులో పాలు,పెరుగు,తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో అభిషేకం చేస్తారు. సాయంత్రం 6.30గంటల నుంచి 8వరకు హనుమంతవాహనసేవ తిరుమలలో వైభవంగా జరగనుంది. ఆ తరువాత 7వతేదీ రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు బంగారువాకిలిలో శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం సహస్రదీపాలంకారసేవ రద్దయ్యింది.7వతేదీ మంగళవారం రాత్రి 8గంటల నుంచి 9గంటల వరకు బంగారువాకిలిలో ఆలయ అర్చకులు శ్రీరామపట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తారు.

## తెలంగాణ సిఫార్సులేఖలపై ప్రజలకు శ్రీవారి దర్శనం అభినందనీయం



**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తపతినిధి:** తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను అనుమతించి, మా రాష్ట్రప్రజలకు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి చక్కటి దర్శనం చేయిస్తుండటం ఆనందంగా ఉందని తెలంగాణ ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. వేసవిసెలవుల్లో తమ లేఖలతో తిరుమలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడా లని ఆయన కోరారు. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి అధికారులు తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలపై దర్శనాలు కల్పించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు ఆనందంగా ఉండాలని, రెండు రాష్ట్రాలు అభివృద్ధిచెందాలని ఆయన ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన ప్రోటోకాల్ బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనందనిలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వేదాశీర్వచనం చేసి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దిక్కులు చూస్తున్న కాంట్రాక్టర్లు.. విడుదల కాని ఉపాధి హామీ పథకం నిధులు..

**అంబాజీపేట,మార్చి 28, ప్రభాతవార్త..** అభివృద్ధిని అటకెక్కించి, పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి, గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణాలను నిరక్ష్యం చేసి ప్రజలకు ప్రత్యక్ష నరకం చూపించారని గత వైసిపి పాలకులపై ఎన్డీఏ కూటమి నాయకులు ఎప్పటికప్పుడు దుమ్మెత్తిపోసారు. చేసిన పనికి డబ్బులు ఇవ్వకుండా కాంట్రాక్టర్లకు చుక్కలు చూపించారని, తాము (ఎన్డీఏ కూటమి ప్రభుత్వం) అలా చేయమని, చేసిన పనికి (రహదారుల నిర్మాణం) వారం వారం బిల్లులు చెల్లిస్తామని నమ్మించి కాంట్రాక్టర్లను నిట్ట నిలువునా ముంచారు. గత ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం నిధులను దారి మళ్లించడంతో రహదారులు ఛిద్రం అయ్యాయని, రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం రహదారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బంగారు బాటలు వేస్తామనే హామీని నిలబెట్టుకున్నా, కాంట్రాక్టర్లకు మాత్రం ఏ రేవుకి వెళ్ళినా ముళ్లపరిగే.. అన్నట్లు అయ్యింది. రహదారుల నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత వైసిపి ప్రభుత్వం లాగా కాంట్రాక్టర్లను ఇబ్బంది పెట్టమని వారం.. వారం.. బిల్లులు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో అప్పటికే అప్పులు పాలైపోయిన కాంట్రాక్టర్లు ఎగబడి పరిగెత్తుకుంటూ వచ్చి 90 శాతం పనులు పూర్తి చేసి మళ్ళీ గోతిలో పడ్డారు. పనులు చేయండి.. బిల్లులు తీసుకోండి.. అంటూ ఊదరగొట్టిన ఎన్డీఏ కూటమి ప్రజా ప్రతినిధులు నేడు మౌనం వహిస్తున్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో రహదారుల నిర్మాణాలు చేపడుతున్నామని,నిధులుకొరత లేదని వాగ్దానా లు చేయడంతో ముందుకొచ్చిన కాంట్రాక్టర్లు నేడు లబోదిబోమంటున్నారు. గత ఏడాది డిసెంబర్లో పి.గన్నవరం నియోజకవర్గానికి రూ.11.20 కోట్లు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరయ్యాయి. వీటిలో అంబాజీపేట మండలంలో 49రహదారుల నిర్మాణానికి సుమారు రూ.3 కోట్లు నిధులు మంజూర య్యాయి.90 శాతం రహదారుల నిర్మాణ పనులు పూర్తయినా బిల్లులు చెల్లించే వచ్చేసరికి నిధుల కొరత ఏర్పడింది. గత ఏడాది డిసెంబర్లో వారం వారం అంటూ రెండు బిల్లులు మంజూరు చేశారని, మూడు నెలల గడిచినా మరో బిల్లు ఇప్పటి వరకుపడలేదని కాంట్రాక్టర్లు వాపోయారు. మా డబ్బులతో రహదారుల నిర్మాణాలు చేపట్టించి, సీసీ రోడ్లనుతామే అభివృద్ధి పరిచామని ప్రజాప్రతి నిధులు సమావేశాల్లో చెప్పడం విడ్డూరంగా ఉందని,మా డబ్బులు మాకు ఇప్పించి వారు గొప్పలు చెప్పుకుంటే బాగుంటుందన్నారు. కాంట్రాక్టు వ్యవస్థ పై విసుగు చెంది, ఆశ సన్నగిల్లిన తమకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఊతమిస్తోందని భావించిన తమను మరోసారి ఊబిలో దింపిం దన్నారు. ఎవరి స్థాయిలో వారు (కాంట్రాక్టర్లు) ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయి ఉన్నామన్నారు.

## శ్రీవారి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి



**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తపతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో, స్వామివారి నామం జపంతో లోకం సుభిక్షంగా ఉంటుందని ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్సీ అశోక్‌బాబు, డిఆర్‌డిఒ ఛైర్మన్ సతీష్‌రెడ్డి, ఎన్ఎస్‌జి డిజి శ్రీనివాసన్ కుటుంబంతో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు.తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వంశీకి రిమాండ్ పొడిగింపు విజయవాడ జైలుకు తరలించిన పోలీసులు..

**విజయవాడ మార్చి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి న్యాయస్థానం ఏప్రిల్ 9 వరకు పొడిగించింది. గన్నవరం తెదేపా కార్యాలయంపై దాడి కేసులో వంశీ సీఐడీ కోర్టుకు హాజరైయ్యారు. ఈ రోజుతో రిమాండ్ ముగియనుండటంతో సీఐడీ అధికారులు వంశీని కోర్టులో హాజరుపరిచారు. విజయవాడ జిల్లా కారాగారం నుంచి విజయవాడ కోర్టుకు తరలించారు. రిమాండ్ పొడిగించటంతో వంశీని తిరిగి జైలుకు తరలించారు. ప్రస్తుతం ఆయన విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.
ఒక రోజు పోలీస్ కస్టడీకి వల్లభనేని వంశీ....
మాజీ వల్లభనేని వంశీని గన్నవరం కోర్టు ఒక రోజు పోలీస్ కస్టడీకి అనుమతించింది. ఆత్కూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ భూ వివాదానికి సంబంధించి శ్రీధర్‌రెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదుతో ఉంగుటూరు పోలీస్‌స్టేషన్‌లో వంశీపై కేసు నమోదైంది. దీనిపై విచారించేందుకు కస్టడీకి అనుమతించాలని కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం ఒక రోజు కస్టడీకి అనుమతిచ్చింది.

## హెచ్‌ఐవి, టిబి నియంత్రణలో మంచి ఫలితాలు

### - రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ సిరి

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** హెచ్ఐవీ ,టీబీ నియంత్రణలో ఏపీ మంచి ఫలితాలను సాధిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ సిరి తెలిపారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాల ఎయిడ్స్ లెప్రసీ, టీబీ అధికారులతో ఒక రోజు శిక్షణ కార్యక్రమం స్థానిక ఐలాపురం హోటల్ విజయవాడ నందు 27వ తారీఖున మార్చి నెలలో జరిగినది . శిక్షణ కార్యక్రమానికి అన్ని జిల్లాల డి ఎల్.ఏ.టి.ఓ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ సిరి అవసరమైన మార్గదర్శనం చేసారు. ముఖ్యంగా మనం చేసే ప్రతి పని కూడా సరైన పద్ధతులు కచ్చితంగా రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ,నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్‌కి సకాలంలో రిపోర్ట్స్ పంపించవలసిన బాధ్యత ఉండదని తెలియజేసింది. డి డి ఎల్ ఏ టి ఓ లు అందరూ కూడా నెలలో కనీసం 10 రోజులకు తగ్గకుండా ఫీల్డ్ విజిట్స్ చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది. ఐ సి టి సి లోను ఏ ఆర్ టి లోను పనిచేసే సిబ్బంది పనితీరును గుర్తించి సరైన అవగాహన కల్పించి రోగులకు మంచి సేవలు అందేలాగా చేయమని ఆదేశించడం జరిగినది. ప్రతి సంవత్సరం ఇవ్వాల్సిన ఇంక్రిమెంట్లు కూడా వారి వారి పనిని బట్టి (అప్రైజర్స్) ఉపకారవేతనం.జీతభత్యాలు ఉంటాయని తెలియజేశారు. జాతీయస్థాయిలో స్కోర్ కార్డు ప్రస్తుతం రాష్ట్రంలో ఎయిడ్స్,టీబీ నియంత్రణలో ఏడవ స్థానంలో ఉన్నాము. మన రాష్ట్రం 26వ నంబర్ నుండి ఏడవ నంబరుకు రావడం సంతోషకరమైనప్పటికీ నెక్స్ట్ టైం కి ప్రథమ స్థానానికి చేరుకునే దిశలో మన పని తీరులో ఉండాలన్నారు. జిల్లాలో ఇతర విభాగాల వారితో కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్లు, డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రివెన్షన్ కమిటీ మీటింగ్లో జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో జరిపించవలసినదిగా ఆదేశించడం జరిగినది. మన రాష్ట్రంలో ఏఆర్టి మందులు మొదలుపెట్టి మధ్యలోనే హాజరు కాకుండా ఉండే వారిని గుర్తించి వారందరిని తిరిగి వైద్య సేవలు అందేలాగా ప్రోత్సహించవలసినదిగా కౌన్సిలర్ కు ఆదేశించమని తెలియజేశారు.

## సిపిఎస్ ఉద్యోగులకు మ్యాచింగ్ గ్రాంటు బకాయిలు పూర్తిగా చెల్లింపు...

**విజయవాడ మార్చి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం ఉద్యోగుల మ్యాచింగ్ గ్రాంటును కూటమి ప్రభుత్వం పూర్తిగా చెల్లించింది. గత నెల వరకు ఉన్న మొత్తాన్ని ప్రాన్ ఖాతాలకు జమ చేసింది. దీనిపై ఉద్యోగ సంఘాల హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత 17 ఏళ్లలో ఎప్పుడూ ఇలా పూర్తిగా చెల్లించిన పరిస్థితి లేదని ఉద్యోగులు పేర్కొంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు సీపీఎస్ ఉద్యోగులు, సీపీఎస్‌ఎంప్లాయీస్ అసోసియేషన్, సచివాలయం సీపీఎస్ ఉద్యోగుల సంఘం ధన్యవాదాలు తెలిపాయి. సీపీఎస్ ఉద్యోగుల జీతాల నుంచి మినహాయించిన వాటాతోపాటు ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటును కలిపి జమ చేయాల్సి ఉండగా గత ఐదేళ్లలో ఎప్పుడూ సక్రమంగా చేయలేదు. ఇప్పటి వరకు 12 నెలల బకాయిలు ఉంటూనే వచ్చాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఒక్కసారిగా ఆ బకాయిల మొత్తాన్ని చెల్లించేసింది.

## రాష్ట్రానికి రూ.259 కోట్లు అదనపు కేంద్ర నిధులు కోరిన ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్



:కేంద్ర ఆర్ధిక శాఖా మంత్రితో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ బేటీ దృశ్యం

**అమరావతి, మార్చి 28:** ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ తో శుక్రవారంనాడు సమావేశమైన ఏపీ ఆకోగ్యశాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ బేటీ అయ్యారు, వైద్యఆరోగ్యరంగానికి సంబంధించిన పలు అంశాలకు నిధుల కేటాయింపుపై ఆమెకు విజ్ఞప్తి చేశారు. జాతీయ ఆరోగ్య మిషన్, ఇతర పథకాల కింద రాష్ట్రానికి అదనంగా రూ.259 కోట్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్నందున కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద పునఃకేటాయింపులు జరిపే తరుణంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ ప్రతిపాదనను కేంద్రం ముందుంచారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ రూ.800 కోట్ల మేరకు పునఃకేటాయింపుల కింద అదనపు నిధుల్ని కోరింది. వీటిలో ఎన్‌హెచ్ ఎం కింద రాష్ట్రానికి రూ.109 కోట్లు విడుదల చేయాలని కేంద్ర వైద్య, ఆర్థిక శాఖా మంత్రుల్ని కోరారు. పర్ఫార్మెన్స్ ఇన్సెంటివ్ కింద రాష్ట్రానికి మరో రూ.150 కోట్లు విడుదల చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు.కేంద్ర టూరిజం, న్యాయ, అణుశక్తి శాఖా మంత్రులతో కూడా సమావేశమైన మంత్రి సత్యకుమార్ యాదవ్ రాష్ట్రానికి చెందిన పలు విషయాలపై చర్చించారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, క్యాన్సర్ చికిత్సల విషయంలో అదనపు కేంద్ర సాయాన్ని కోరారు.

## పెద్దారెడ్డి ఇల్లు కూల్చాలి, - నాలుగు సెంట్ల మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకున్నారు

### - తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

**అనంతపురం, మార్చి 28 ప్రభాతవార్త బ్యూరో** తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నాలుగు సెంట్ల మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకుని ఇల్లు కట్టారని ఆయన ఇల్లు కూల్చేస్తామని ఇది కక్ష సాధింపు చర్యలే అనుకున్నా పర్వాలేదని టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. వైసిపి హయాంలో మేము తప్పులు చేయకపోయినా జైలుకు పంపారని చెబుతూ ఇప్పుడు టీడీపీ హయాంలో వైసిపి నేతల తప్పులను లీగల్‌గా చూపించి జైలుకు పంపుతున్నామని ఆయన వెల్లడించారు. అనంతపురంలో శుక్రవారం తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేకంగా అనంతపురం జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మలు కలిసి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటికి సంబంధించి వివరాలను అందజేసి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జెసి ప్రభాకర్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలో ఇంటి నిర్మాణం కోసం ఆరు సెంట్లను కొనుగోలు చేసి మరో నాలుగు సెంట్ల మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకున్నాడన్నారు. ఈ విషయంపై నిబంధనల ప్రకారం ముందుకెళ్తామని అక్రమంగా కట్టించిన ఇంటిని కూల్చేస్థామని ఆయన వెల్లడించారు. ఏమన్నా అంటే ఇది కక్ష సాధింపు చర్యలు అంటారు, కక్ష సాధింపు చర్యలే అనుకోండని రికార్డుల ప్రకారం ముందుకెళ్తామని ఆయన వెల్లడించారు. ఏడెనిమిది నెలల నుంచి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఇంటికి సంబంధించి వివరాలు అందజేశామని, అయితే అధికారులు ఇంత వరకు చర్యలు తీసుకోలేదన్నారు.


## కొండపై మద్యం బాటిళ్లు - ఇళ్ళల్లో భారీగా స్టాక్



**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలకొండపై నిషేధిత మద్యం బాటిళ్ళు పట్టుబడటం సంచలనంగా మారింది. కొండకు ఈ మద్యం బాటిళ్ళు ఎలా తీసుకువచ్చారనేది అటు పోలీసులు ఇటు ఎక్సైజ్‌శాఖ అధికారులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. తిరుమలను పవిత్రంగా ఉంచాలనే లక్ష్యంతో కొన్ని దశాబ్ధాల క్రిందట నుండి తిరుమలకు మద్యం, మాంస ం, ధూమపానం, పేలడుపదార్థాలు, గుట్కా, పాన్‌పరాగ్‌లు వంటివి నిషేధం, వీటిని తీసుకురాకుండా నిరంతరం తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రంలో, కాలినడక మార్గాల్లో నిఘా పటిష్టంగా ఉండి తనిఖీలు చేస్తుంటారు. అయినా భద్రత సిబ్బంది కళ్ళుగప్పి కొందరు యధేచ్ఛగా మద్యం,మాంసం తిరుమలకు చేరవేస్తున్నారు. అంతేగాక మద్యంసేవించి ఇటీవల కాలంలో ఆలయ మాఢవీధుల్లో హల్‌చల్ చేసి నానా బీభత్సం సృష్టించడం జరిగింది. ఈ నేపధ్యంలో తిరుమలను ప్రశాంతంగా, పవిత్రంగా ఉంచాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఎవరూ కూడా మద్యం సేవించి మత్తులో కొండకు రాకుండా చూడటం, అలిపిరిలో నిశిత తనిఖీలు మరింత పకడ్బందీగా చేసేలా చూస్తున్నారు. తిరుమల పోలీసులకు గట్టిగా ఆదేశాలిచ్చారు. ఇప్పటికే అనధికార వ్యక్తులను తిరుమల నుండి తరిమివేశారు. తాజాగా శుక్రవారం తిరుమలలో స్థానికులు నివాసముంటున్న బాలాజీనగర్‌లోని కొన్ని ఇళ్ళలో ఆకస్మిక దాడుల్లో మద్యం బాటిళ్ళు పట్టుబడటంతో మాఫియా ఎవరనేది తేల్చే పనిలో ఉన్నారు. మరీ మద్యం బాటిళ్ళు స్వాదీనం చేసుకున్న తిరుమల పోలీసులు, ఎక్సైజ్ అధికారులు తదుపరి చర్యలు ఎలా ఉండబోతాయనేది కూడా చర్చనీయాంశంగా మారింది. పట్టుబడిన మద్యం బాటిళ్ళు ఎక్కడ విక్రయించారు.

## ప్రజలందరి సంక్షేమం కూటమి ప్రభుత్వం లక్ష్యం

### - సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి



శాంతిపురం మండలం నక్కనపల్లిలో మల్బరీ సాగు చేస్తున్న మహిళా రైతుతో మాట్లాడుతున్న నారా భువనేశ్వరి

**కుప్పం, మార్చి 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు వారికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని సిఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా శుక్రవారం శాంతిపురం, రామకుప్పం మండలాల్లో ఆమె పర్యటించారు. శివపురం వద్ద సొంతింటి నిర్మాణ పనులను నారా భువనేశ్వరి పరిశీలించారు. కుప్పంలో శుక్రవారం సాయంత్రం ముస్లిం మహిళల ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. శాంతిపురం మండలం నక్కనపల్లి, రామకుప్పం మండలం రాజుపేట, కొంగనపల్లి గ్రామాల్లో రైతులు, మహిళలతో ముఖాముఖి కార్యక్రమాల్లో ఆమె పాల్గొని ప్రసంగించారు. పేదరికం లేని సమాజం కోసం సిఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. పేదలకు సొంతిళ్లు, ఇంటింటికీ కొళాయిల ద్వారా తాగునీరు అందించేలా చర్యలు చేపట్టారన్నారు. గత వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రం అ ంధకారంగా మారిందన్నారు. ప్రజలకు పథకాలు అందించక మోసం చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో భవిష్యత్తు తరాల కోసం సిఎం చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తూ వారికి దిశానిర్ద్ేశం అవుతున్నారన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు మంచి పథకాలు అమలు చేస్తారన్నారు. సిఎం చంద్రబాబు రాజమండ్రిలో ఉన్నపుడు తాను నిజ ం గెలవాలి యాత్ర చేపట్టిన సమయంలో బయటకు వచ్చానన్నారు. రాష్ట్ర ప్రజలు, మహిళలు, తెదేపా కార్యకర్తలు తమ ఇంటి ఆడపడుచుగా తనను ఆదరించారని పేర్కొన్నారు. వారిని తమ కుటుంబం ఎన్నటికీ మరువదని పేర్కొన్నారు.

## కేంద్ర వార్షిక బడ్జెట్, పన్నులు, ఆడిటింగ్‌పై... శ్రీసిటీలో అవగాహన సమావేశం

**సత్యవేడు, మార్చి 28 ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన కేంద్ర, పరోక్ష పన్నుల, సుంకాల మండలి(సీబీఐసీ), భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ), శ్రీసిటీ సంయుక్త ఆధ్వర్యంలో, కేంద్ర వార్షిక బడ్జెట్, పన్నులు, ఆడిటింగ్‌పై అవగాహన సమావేశం శ్రీసిటీలో శుక్రవారం జరిగింది. పి.ఆనంద్ కుమార్, ఐఆర్ఎస్, కమిషనర్, గుంటూరు ఆడిట్ కమిషనరేట్, కేంద్రపు పన్నులు, కేంద్ర ఎక్సైజ్, కస్టమ్స్, విశాఖపట్టణం జోన్ నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పరిశ్రమలకు తాజా పన్నుల విధానం, అనుగుణ్యత మార్గదర్శకాలు, కేంద్ర బడ్జెట్ ప్రభావం వంటి అంశాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది.

## నీతి ఆయోగ్ సహకారంతో రాష్ట్రంలో ఇంధన రంగంలో తీసుకురానున్న వ్యూహాత్మక రోడ్‌మ్యాప్

### - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇంధన రంగంలో తీసుకురానున్న వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌పై నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో భేటీ అయింది. విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈసమావేశంలో ముఖ్యంగా ఖర్చు, సమర్ధవంతమైన ఇంధన పరివర్తన కోసం వ్యూహాత్మక రోడ్‌మ్యాప్ రూప కల్పనకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రంలో నికర సున్నా లక్ష్యాలనుసాధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ ప్రతినిధి బృందానికి వివరించారు. ముఖ్యంగా 2024 ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద 160 గిగావాట్ల కు మించి పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని నెలకొల్పేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి పెద్దఎత్తున చర్యలు తీసుకుంటోందని దానిలో భాగంగా సోలార్,విండ్ విద్యుత్ ఉత్పత్తి మరియు గ్రీన్ హైడ్రోజన్ విద్యుత్ ఉత్పత్తి రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించి పలు ప్రాజెక్టులు నెలకొల్పేందుకు కృషి చేస్తున్నట్టు సిఎస్ వివరించారు. ఇటీవల విశాఖపట్నం సమీపంలో ఎన్టిపిసి మరియు ఎన్ఆర్ఇడిసిఎపి జెవిలచే ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడి వారి చేతుల మీదగా శంఖుస్థాపన చేసుకోవడం జరిగిందని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ బృందానికి వివరించారు. అలాగే కాకినాడలో గ్రీన్కో గ్రూప్ చే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ఎలక్ట్రోలైజర్ తయారీ, ఎపి జెన్కో సొంతంగా మరియు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ విబీశిది తో రిజు ద్వారా 6,000 లీజూ సామర్థ్యానికి మించి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు,ఇతర పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు అభివృద్ధిలో ఉన్నాయని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ బృందానికి తెలిపారు. ఇంధన పరివర్తన ప్రణాళిక కింద మహారాష్ట్ర ప్రభుత్వానికి నీతి ఆయోగ్ అందిస్తున్న సేవలు మరియు ఆరాష్ట్రం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ బృందం సీఎస్ కు వివరించింది.ఇంధన పరివర్తన ప్రణాళిక కింద మహారాష్ట్ర ప్రభుత్వం ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రణాళిక కింద నికర సున్నా లక్ష్య సాధనకు తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ బృందం సిఎస్ కు వివరించింది.

# కీలకమైన అన్ని రోడ్లను వెంటనే పూర్తి చేయాలి

## - ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశంలో కీలక నిర్ణయాలు : ఎమ్మెల్యే బత్తుల





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మార్చి 28 ( ప్రభాతవార్త ) :**

కీలకమైన అన్ని రోడ్లను వెంటనే పూర్తి చేయాలని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులుబత్తుల బాలరామకృష్ణ ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులతో ఆయన పంచాయతీ రోడ్ల ప్రగతి సమీక్షిస్తూ ప్రారంభించిన అన్ని రోడ్లను పూర్తి చేయడం లో అలసత్వం వద్దని తెలిపారు. రాపాక రోడ్డు వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్య రోడ్లను నాబార్డ్ నిధులు, పి.ఆర్.ప్లెయిన్ నిధులతో ప్రతిపాదన చేయాలని తెలిపారు. దీర్ఘకాలికంగా పెండింగ్, గ్రామాల మధ్య కనెక్టివిటీ కి దోహదపడే రోడ్ల కు ప్రాధాన్యత ఇస్తామని ఆయన చెప్పారు. సీతానగరం– పురుషోత్తపట్నం రోడ్డు వల్ల రైతులు, యాత్రికులు, గ్రామాల ప్రజలకు సదుపాయం గా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కోటి – కూనవరం రోడ్డు పనిలో వంతెన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి రోడ్డు ను పూర్తి ఉపయోగం లోకి తేవాలని ఆయన ఆదేశించారు. గాదరాడ – కనుపూరు, గాదరాడ– నందరాడ రోడ్డు పనుల ప్రగతిని ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ డి. ఇ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.




తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




# వేణుగోపాల ఆలయంలో పంచాంగం శ్రవణం



**పిఠాపురం , మార్చి 28, ( ప్రభాతవార్త ) :**

ఉగాది పండుగ సందర్భంగా ఈనెల 30వ తేదీన ఆదివారం, స్థానిక శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాల స్వామివారి దేవస్థానంలో ,పంచాంగ శ్రవణం నిర్వహించనున్నట్లు, ఆలయ అర్చకులు విజయజనార్ధనాచార్యులు తెలిపారు.ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, అనంతరం విశేష సహస్ర నామ పూజ, మద్యాహ్నం మూడు గంటలకు ఇంద్రగంటి గోపాలకృష్ణ శర్మ గారిచే పంచాంగ శ్రవణం నిర్వహిస్తామన్నారు.

ఈ కార్యక్రమం అనంతరం వేద పండితులచే వేద స్వస్తి నిర్వహించి, భక్తులకి పంచాంగములు, విశిని కర్రలు,తీర్ధ ప్రసాదాలు అందచేస్తారన్నారు.భక్తులు అధికంగా పాల్గొని పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని తిలకించి తరించాలని, కార్యనిర్వహణాధికారి నున్న శ్రీరాములు, అర్చకులు పి.విజయజనార్ధనా చార్యులు,ఆలయ సేవాసమితి ప్రెసిడెంట్ చెరుకుపల్లి శ్రీనివాసు కోరారు.

# పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతి కేసు..పోలీసుల దర్యాప్తు ముమ్మరం, పుకార్లపై హెచ్చరిక

**రాజమహేంద్రవరం , మార్చి 28 ( ప్రభాతవార్త ) :**

జిల్లాలో పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ అనుమానాస్పద మృతి కేసును పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసును ఛేదించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, విచారణను ముమ్మరం చేశారు.

**దర్యాప్తు వివరాలు :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ కేంద్ర కార్యాలయంఇద్దరు సభ్యులు గల ఫోరెన్సిక్ నిపుణుల బృందం సంఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించింది. కేసు దర్యాప్తు కోసం ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు హైదరాబాద్ నుండి విజయవాడ వరకు, విజయవాడ నుండి రాజమహేంద్రవరం వరకు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నాయి. అలాగే, కేసుతో సంబంధం ఉన్న వ్యక్తుల సమాచారాన్ని సేకరించి, వారిని విచారిస్తున్నాయి. ఒక దర్యాప్తు బృందం హైదరాబాద్‌లో పాస్టర్ ప్రవీణ్ కుమార్



కుటుంబ సభ్యులను విచారించి, వారి వాంగ్మూలాన్ని నమోదు చేసింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేసు దర్యాప్తు పురోగతిని పోలీసు ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

**పుకార్లపై హెచ్చరిక :**

కేసు దర్యాప్తుకు సంబంధించి సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లు, తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని పోలీసులు ప్రజలను హెచ్చరించారు.పుకార్లు వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుల, మత, రాజకీయ వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా, మతపరమైన తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సహాయం కోసం కేసు గురించి ఎవరి వద్దైనా సమాచారం ఉంటే, కొవ్వూరు డీఎస్పీ శ్రీ దేవ కుమార్ ఫోన్ నంబర్: 9440796620)కు తెలియజేయాలని పోలీసులు కోరారు. ఈ కేసు దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉంటామని అన్నారు. ఈ కేసుకు సంబంధించి మరింత సమాచారం అందుబాటులోకి వస్తే, దానిని కూడా తెలియజేస్తాము.

# సత్యదేవుని హుండీ ఆదాయం 1 కోటి 19 లక్షలు

**అన్నవరం , మార్చి 28, ( ప్రభాతవార్త ) :**

ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి హుండీలను శుక్రవారం లెక్కించారు. మార్చి 3 నుండి నేటి వరకు 25 రోజులకు హుండీ ఆదాయాన్ని చైర్మన్ ఐ వి రోహిత్, ఇఓ సుబ్బారావు ఆధ్వర్యంలో లెక్కింపు నిర్వహించారు. ఈ లెక్కింపులో బంగారం 25గ్రాముల 800 మిల్లీ గ్రాములు, సిల్వర్ 512 గ్రాములు, యూఎస్ఏ డాలర్స్ 46, మలేషియా 15 యూఏఈ దిరహన్స్ 105, సౌదీ సెంట్రల్ బ్యాంక్ రియాల్స్5, ఆస్ట్రేలియా డాలర్స్ 20 , యూరో 60, కాయిన్స్ 7,59,902, యావరేజ్ ఒక రోజు కలెక్షన్ నాలుగు లక్షల76 వేల435 రూపాయలు మొత్తం ఆదాయం ఒక కోటి19 లక్షల 10వేల 877 రూపాయలు వచ్చిందని దేవస్థానం అధికారులు తెలియజేశారు. ఈ లెక్కింపులో దేవస్థానం సిబ్బంది, సేవకులు పాల్గొన్నారు.



**శివ సదన్ కు 10 లక్షల విరాళం**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం సత్య గిరిపై నిర్మించిన శివసదనం కు భక్తుడు విరాళం అందజేశాడు తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి కి చెందిన భక్తుడు శివసదంలో రూమ్ నెంబర్ 313 నిర్మాణానికి కాను 10 లక్షల రూపాయలు శుక్రవారం దేవస్థానం ఆవరణలో గల ఈవో కార్యాలయంలో కార్యనిర్వాహణాధికారి వీర్ల సుబ్బారావు అందజేశారు భారీ విరాళం అందజేసిన దేవస్థానం సిబ్బంది అభినందించారు

# డ్రోన్ కెమెరాతో ఏరియల్ సర్వే

**పిఠాపురం , మార్చి 28 ( ప్రభాతవార్త ) :**

బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, గంజాయి సేవించే వారిని గుర్తించేందుకు, డ్రోన్ కెమెరా సహాయంతో ఏరియల్ సర్వే నిర్వహించినట్లు, పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు,ఒక ప్రకటనలో తెలిపారు.పిఠాపురం పట్టణ పరిధిలోని ముఖ్య కూడల్లోనూ, ఉప్పాడ రైల్వే గేటు, ఓల్డ్ షుగర్ ఫ్యాక్టరీ దగ్గర సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం పట్టణ ఎస్సై మణికుమార్, స్పెషల్ పార్టీ, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ దాడి

## : లంచం తీసుకుంటూ పట్టుబడిన జిల్లా రిజిస్ట్రార్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ , మార్చి 28, ( ప్రభాతవార్త ) :**

కాకినాడలోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంపై శుక్రవారం ఏసీబీ అధికారులు దాడి చేసి జిల్లా రిజిస్ట్రార్ కే ఆనందరావు, సీనియర్ అసిస్టెంట్ కే శ్రీనివాసరెడ్డి, డాక్యుమెంట్ రైటర్ వి జగదీష్లను అదుపులో తీసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఏసీబీ డీఎస్పీ ఎం కిషోర్ బాబు విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ కిషోర్ బాబు మాట్లాడుతూ తునికి చెందిన రాయి రమేష్ బాబు తన భార్య పేరు మీద ఉన్న సమతా గ్యాస్ ఏజెన్సీ సంస్థ రిజిస్ట్రేషన్ను తన పేరుకు బదిలీ చేయాలని రిజిస్ట్రేషన్ అధికారులను సంప్రదించగా అందుకు వారు లక్ష రూపాయలు అవుతుందని డాక్యుమెంట్ రైటర్ ద్వారా ఇవ్వాలని సూచించారన్నారు. ఈ సమాచారం తమాకు రావడంతో అక్కడ మాటు వేయగా డాక్యుమెంట్ రైటర్ జగదీష్ వెయ్యి రూపాయలు తీసుకుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నామన్నారు. పూర్తి వివరాలు సేకరించగా వీరిలో జిల్లా రిజిస్టర్ కే ఆనందరావు సీనియర్ అసిస్టెంట్ కే శ్రీనివాస్ రెడ్డి పాత్ర ఉందని తేలిందన్నారు. వీర వద్దనుండి




కళంకితమైన నగదు లక్ష రూపాయలను స్వాధీనం చేసుకు న్నామన్నారు. అలాగే ఆనందరావు, శ్రీనివాస్ రెడ్డిల నుండి లక్ష 15 వేల రూపాయలు కూడా స్వాధీన పరుచుకున్నట్లు చెప్పారు. ఈ కేసులో ఉన్న జిల్లా రిజిస్టర్ ఆనందరావు సీనియర్ అసిస్టెంట్ కే శ్రీనివాసరెడ్డి డాక్యుమెంట్ రైటర్ వి జగదీష్ లను అదుపులో తీసుకున్నట్లు డీఎస్పీ చెప్పారు. ఈ దాడుల్లో కిషోర్ కుమార్ పాటుగా సిఐలు ఎన్వి భాస్కర్,సతీష్ డివాసు కృష్ణలు సిబ్బంది పాల్గొన్నారు.

# నగరంలో ఖుద్స్ దినోత్సవం



**మామిడికుదురు , మార్చి 28, ( ప్రభాతవార్త ) :**

మామిడికుదురు మండలం నగరం గ్రామం లో పంజేషా వద్ద నగరం, మామిడికుదురు గ్రామాలకు చెందిన ముస్లింలుశుక్రవారం ఖుద్స్ డే నిర్వహించారు. పాలస్తీనీలకు మద్దతును తెలియజేశారు.పాలస్తీనా భూభాగాల పై ఇజ్రాయెల్ చేస్తున్న ఆక్రమణలను,దాడులను వ్యతిరేకరిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హెబతుల్ హుస్సేన్ మాజిన్ద్రాని, మీర్ బాకర్ అలి,మెహెది హుస్సేన్, ఇలియాస్ హుస్సేన్, సయ్యద్ రూహి, జావెద్ మెహెది, ఆఫ్సర్ హుస్సేన్, గుల్షన్, మొహమ్మద్,ముబషీర్ తదితరులు పాల్గొన్నారు.


# కాకినాడ ఎన్నికలపై మంత్రి ప్రకటన చేయాలి



**కాకినాడ టౌన్ , మార్చి 28, ( ప్రభాతవార్త ) :**

జిల్లా కేంద్రం కాకినాడలో విలీన గ్రామాల కాకినాడ నగర ఎన్నికల పెండింగ్పై ప్రభుత్వం వహిస్తున్న చర్యలను మున్సిపల్ మంత్రి పి. నారాయణ మీడియా ముఖంగా ప్రకటించాలని సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వద్ద డిమాండ్ ప్రకటించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత నవంబర్లో మంత్రి నారాయణ పేర్కొన్న విధంగా సిఎం ఆదేశాల మేరకు రెండు నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో వున్న విలీన గ్రామాల కోర్టు వ్యాజ్యాలు పరిష్కరించే ఫైల్ ధర్మాసనం ముందుంచుతున్నామని తెలిపిన కార్యాచరణ బహిర్గతం చేయాలన్నారు. నగరానికి మూడేళ్లుగా ఆర్థిక సంఘం నిధులు రావడం లేదన్నారు. పంచాయతీ చట్టం నుండి వేరు చేసిన తూరంగి, ఇంద్రపాలెం, వలసపాకల, వాకలపూడి, చీడిగ, రమణయ్య పేట, స్వామి నగరం, టీచర్స్ కాలనీ ప్రాంతాలకు 14ఏళ్లుగా అభివృద్ధికి దూరమైన దుస్థితి ఏర్పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుమతులతో స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ గడువు పొడిగించి విలీన గ్రామాలతో కార్పొరేషన్ ఎన్నికలు పూర్తి చేయించి ప్రాజెక్ట్ మొదటి దశలో అవకాశం ఇచ్చిన 10వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు అవకాశం కల్పించాలని రమణ రాజు డిమాండ్ చేశారు.

# ఇంటింటి వైద్య సర్వేను సక్రమంగా చేయాలి : మలేరియా ఇన్చార్జి జిల్లా అధికారి వెంకటేశ్వరరావు



**అంబాజీపేట , మార్చి 28, ( ప్రభాతవార్త ) :**

గ్రామాల్లో ఇంటింటి వైద్య సర్వేను సక్రమంగా చేపట్టి,జ్వర పీడితుల వివరాలను నమోదు చేయాలని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఇన్చార్జి మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని గంగలకుర్రు అగ్రహారం దంగేటివారిపాలెంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ అధికారి బి.అప్పారావు ఆధ్వర్యంలో సబ్ యూనిట్ అధికారి ఎన్.వి.రామారావుల ఆధ్వర్యంలో యాంటీ లార్వా ఆపరేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణం కారణంగా ప్రతీ ఒక్కరూ రోగాల బారిన పడుతున్నారన్నారు. అలాగే దోమల ఉధృతి అధికంగా ఉందని వాటి నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. నివాస ప్రాంతాల్లో ఉన్న మురుగు కాలువలు, డ్రైనేజీలు, చెత్తా చెదారాన్ని, నీరు నిల్వ లేకుండా చూసుకోవా లన్నారు. దోమల ఉధృతి లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నివారించాలన్నారు. దోమల వల్ల విష జ్వరాలతో పాటు డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు వ్యాపిస్తాయన్నారు.

అనంతరం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని, దోమల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగహణ కల్పించారు. అంతకుముందు డెంగ్యూ వ్యాధి బారిన పడిన రాయుడు పద్మ కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించి వైద్య సదుపాయం అందజేశారు. అక్కడ జరుగుతున్న మెడికల్ క్యాంపును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి దొంగ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి మౌనిక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలి : డిటివో శ్రీనివాసరావు



**అమలాపురం , మార్చి 28, ( ప్రభాతవార్త ) :**

ప్రమాదాల నిరోదానికి ట్రాఫిక్ నిబంధనలు కఠిన తరం చేయనున్నామని జిల్లా రవాణాశాఖ అధికారి డి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మోటార్ బైక్ నడిపే ప్రతి విద్యార్థి హెల్మెట్ ధరించాలని అందుకు ఆయా విద్యాసంస్థల నిర్వాహకులు ముఖ్యంగా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని రోజురోజుకు పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాలు, కోల్పోతున్న ప్రాణాలు నిర్వీర్యమవుతున్న కుటుంబాలను రక్షించేందుకు జిల్లా ట్రాన్సపోర్టు అదికారి(డిటిఓ) ప్రాణాళికను రూపకల్పన చేస్తున్నారు.అందులో భాగంగా ఇప్పటికే జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్,ఎస్పీ కృష్ణారావు ల దృష్టికి తీసుకెళ్లారు.కాలేజీల ప్రిన్సిపాల్స్ లకు కూడా తగు సూచనలు చేశారు.తనకు సంబంధించిన వారు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డారు.దీంతో ఆయన మనస్సును ఎంతగానో కదిలించ గా తనకు అవకాశాలు కల్పించు కుని మరీ ప్రమాద నివారణకు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. మార్పు రావాలంటే యువతే కీలకమని రేపటి భవిష్యత్తుకు కారుకులైన యువత నుంచి ఈ మార్పు తీసుకురావాలని తద్వారా సామాజిక చైతన్యంకి సమాజంలో ప్రమాదాల నివారణ కు స్పృహ కల్పించినట్లు అవుతుందని ఆయన అభిప్రాయ పడుతున్నారు.70శాతం పైగా తలకు గాయాల పాలవుతు న్నారని అందుకు తరచు ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో క్షుణ్ణంగా పరిశీలించి సుదీర్ఘ ఆలోచన చేసి వాటి నివారణకు ప్రత్యామ్నాయ సూచనలు రూపొందిస్తున్నారు.

# మాజీ సీఎం జగన్‌ను కలిసిన జమ్మలమడక



**కాకినాడ , మార్చి 28, ( ప్రభాతవార్త ) :**

తాడేపల్లి వైసీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఉభయ గోదావరి జిల్లా వైసిపి మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్ జమ్మలమడక నాగమణి మర్యాదపూర్వకంగా కలిశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని, ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై స్థానిక నాయకులతో కలిసి పోరాడాలని జగన్ సూచించారు.

# ఉపాధి హామీలో మొక్కలను సంరక్షించాలి..కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించాలి : డ్వామా పిడి అడపా వెంకటలక్ష్మి

**గండేపల్లి , మార్చి 28 ( ప్రభాతవార్త ) :**

వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ పథకంలో ప్రతి గ్రామంలో మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని అదేవిధంగా కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేయాలని డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణ వద్ద ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ మండలస్థాయి సమావేశం ఎంపీడీవో నాతి బుజ్జి, ఏపీవో గంగాభవాని ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పిడి అడపా వెంకటలక్ష్మి హాజరై మండలంలో జరిగిన అన్ని గ్రామాల ఆడిట్ ద్వారా వచ్చిన సమస్యలపై మాట్లాడారు. కొన్ని గ్రామాల్లో చిన్న చిన్న లోపాలు ఉన్నప్పటికీ మండలంలో ఉపాధి పథకం ద్వారా అన్ని విధాల సిబ్బంది ముందుంటున్నారని ఆమె అన్నారు. త్వరలో మరింత కృషిచేసి మొక్కలు నాటడం పని దినాలు పెంచడంపై దృష్టి పెట్టాలని ఆమె సూచించారు.ఎన్ టి రాజా




పురం,మల్లేపల్లి గ్రామస్తులు ఆయా గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్లపై ఫిర్యాదు చేశారు. దీనిపై ఆమె విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు, ఏపీడి విజిలెన్స్ అధికారులు,ఏవో చందర్రావు,ఈసీ రమేష్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# నగరం ఎఎంసి చైర్మన్ గా పెనుమాల లక్ష్మి



**మామిడికుదురు , మార్చి 28, ( ప్రభాతవార్త ) :**

పి.గన్నవరం నియోజకవర్గం నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మామిడికుదురు మండలం మొగలికుదురు గ్రామానికి చెందిన పెనుమాల లక్ష్మి నియమితులయ్యారు.దీనికి సంబంధించి ప్రభుత్వం నుంచి శుక్రవారం ఆదేశాలు వెలువడ్డాయి. జనసేన పార్టీకి చెందిన లక్ష్మి వీర మహిళగా గుర్తింపు పొందారు. పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సిఫారసు మేరకు లక్ష్మిని ఎఎంసి చైర్మన్ గా నియమించారు.ఎఎంసి చైర్మన్ గా నియమితులైన లక్ష్మిని పలువురు జనసేన నాయకులు అభినందించారు.



శ్రీ సుబ్బాలమ్మ, నూకాలమ్మ మరియు రాజ్యలక్ష్మి అమ్మవార్ల జాతర, తీర్థ మహోత్సవముల ఆహ్వానము, అమలాపురం.

29-3-2025 తేది శనివారం జాతర - గ్రామోత్సవము
30-3-2025 తేది ఆదివారం తీర్థము జరుగును

దేవస్థానము వారిచే గ్రామోత్సవము, అమ్మవారి ఆలయం వద్ద గరగ నృత్యం జరుపబడును

తెలుగు సంవత్సరాది ఉగాది తీర్థము ఉగాది పచ్చడి పంపిణీ చేయబడును.

08-4-2025 తేది మంగళవారం అన్నసమారాధన

ముఖ్యఅతిథి: శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు శాసన సభ్యులు, అమలాపురం.

కావున భక్తులందరూ విచ్చేసి అమ్మవారిని దర్శించి తరించ వలసిందిగా కోరుచున్నాము

ఇట్లు: కార్య నిర్వాహణాధికారి గ్రేడ్ 1, ఆసాదులు, కార్యాలయ సిబ్బంది.



వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, TANGELLA RATNA KUMARI W/O Tangella Veera Bhoga Vasantha Rao, 9-144, High School Road Kadiyam Mandalam E.G.Dt. AP-533126 I have changed my name from VEERABHOGA VASANTHA RAO TANGELLA RATNA KUMARI PEMMANA BOYINA (old name) to TANGELLA RATNA KUMARI (new name) hence forth i am being called TANGELLA RATNA KUMARI for all purposes (Ro.No.48402)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


## నామినీ పోస్టుల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని మంత్రికి బిక్కిన వినతి



**కాకినాడ టౌన్ , మార్చి 28, ( ప్రభాతవార్త ) :**
ప్రభుత్వం ప్రకటించే నామినేటెడ్ పోస్టుల్లో బీజేపీ నే తలకు అవకాశం ఇవ్వాలని మున్సిపల్ శాఖ మంత్రి పి నారాయణకు కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు సూచించారు. కాకినాడ పర్యటనకు వచ్చిన మంత్రి నారాయణను బిక్కిన శుక్రవారం బస చేస్తున్న గదిలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణతో బిక్కిన కూటమి ప్రభుత్వంలో భాగంగా దేవాలయాలు, మార్కెట్ కమిటీలు, ఇతర కార్పొరేషన్ పదవుల్లో బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు చోటు కల్పించాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు బిక్కిన తెలిపారు.

# అవార్డుల అర్చకుడు..విజయ జనార్ధనా చార్యులు





**పిఠాపురం , మార్చి 28, ( ప్రభాతవార్త ) :**
భక్తుడికి.. దేవుడికి... మధ్య వారధిగా, ఆలయ అర్చకులు ఉంటారు.దేవాలయానికి వెళ్ళే ప్రతీ భక్తుడు, వారి సమస్యలను దేవుడికి మొర పెట్టుకోవడం పరిపాటి.దేవుడా.... నీవే దిక్కు అని, కళ్ళు మూసి తెరిచిన భక్తుడికి,ఆలయ అర్చకుడు నుండి వినపడే ఒకే ఒక మాట " శుభం భూయాత్ " అనే ఆశీర్వాదం.దీంతో సాక్షాత్తు దేవుడే ఆలయ అర్చకుడు రూపంలో తమను ఆశీర్వదించాడు అనే ప్రగాఢ విశ్వాసం, భక్తులలో నెలకొంటుంది.

అటు దేవుడి సేవలోను, ఇటు భక్తుల విశ్వాసంలోను,అర్చకులు తమ జీవితాలను ఎక్కువ సమయం గడుపుతూ ఉంటారు.ఏ శుభకార్యం తల పెట్టాలన్న ముందుగా ప్రతి వ్యక్తి కలిసేది అర్చకుడిని మాత్రమే.హిందూ సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడంలో అర్చకులు పాత్ర చాలా కీలకమైనది.అర్చకులలో ఎక్కువ శాతం అర్చకత్వానికి మాత్రమే పరిమితం అవుతారు.కొంతమంది అర్చకులు మాత్రం అర్చకత్వంతో పాటుగా, సమాజ సేవలో కూడా ముందడుగు వేస్తారు.ఆ కోవలో పిఠాపురం పట్టణానికి చెందిన అర్చకులు పి.ఎస్. విజయజ నార్ధనాచార్యులు ఉన్నారనే చెప్పాలి.

### దైవ సేవలో..

పిఠాపురం పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామివారి దేవస్థానం అర్చకులుగా, విజయ జనార్ధనాచార్యులు పనిచేస్తు న్నారు. గత 20 సంవత్సరాలుగా ఆయన పనిచేస్తున్న ఆలయంతో పాటుగా, ఇతర దేవాలయాల అభివృద్ధికి కూడా ఎంతగానో కృషి చేశారు.పిఠాపురం పరిసర గ్రామాల్లోని పలు దేవాలయాలకు ఆయన అలంకరణ సామాగ్రి, మకర తోరణాలు,దేవాలయ పూజా సామాగ్రి కూడా అందించారు. వేణుగోపాల స్వామివారి ఆలయ పునర్నిర్మాణంలో ఆయన కృషి ఎనలేనిది. సమైక్యాంధ్ర ఉద్యమ సమయంలో దేవాలయ నిర్మాణం ఆగిపోతే, భక్తులు, దాతల సహకారంతో నిర్మాణానికి ఆజ్యం పోశారు.భక్త బృందం సహకారంతో ప్రతి నెల మాస కళ్యాణం ఏర్పాటు చేసి, వివాహం కానీ యువతీ, యువకులకు సంతాన ప్రాప్తి కొరకు దంపతులకు, ప్రత్యేక పూజలు చేసి భక్తులు స్థానం దేవస్థానం అధికారుల మన్నల్ని పొందుతున్నారు.ఆలయంలో మరుగునపడిన త్యాగరాజస్వామి వేడుకలను సంగీత జనకలం సంస్థ ద్వారా పునరుద్ధరించి స్వామి ఆరాధన వేడుకలు కూడా నిర్వహిస్తూ ఉంటారు.గత 20 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం శ్రావణమాస వరలక్ష్మి వ్రతాల్లో సుమారు ఆరు వందల మందికి, ప్రతి ఏటా ఉచిత వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించి, మహిళలకు భక్తుల సహకారంతో వస్త్రాలు అందిం చడంలో ఆయన పాత్ర కీలకం. గత ప్రభుత్వ హయాంలో వేణుగోపాల స్వామి ఆలయంలో కళ్యాణ మండపం నిర్మాణం కొరకు కృషి చేసి, స్థానిక కౌన్సి లర్, ప్రజాప్రతినిధులు, దేవస్థాన అధికారులు, స్థానిక వేద పండి తుల సహకారంతో కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టారు. భక్తుల సహకారం తో వేణుగోపాల స్వామివారి ఆలయానికి వివిధ రకాల అభివృద్ధి,స్వామివారికి పలు వాహనాలు సమకూర్చడంలో ఆయన కృషి ఎనలేనిది.నిత్యం వేణుగోపాల స్వామి వారి సేవలో ఉండే జనార్ధనా చార్యులు ఆలయ అభివృద్ధి కోసమే అహర్నిశలు ఆలోచిస్తూ, స్వామివారి కళ్యాణం, విశేష చందనోత్సవ సహిత ప్రత్యేక అభిషేకాలు, సామూహిక కల్యా ణాలు, నిర్వహిస్తూ, ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి ఆయన చేశారు.

### సమాజ సేవలో..

విజయజనార్ధనాచార్యులు సమాజసేవలో కూడా తన వంతు పాత్ర పోషిస్తూ, పలువురి మన్నల్ని పొందుతున్నారు.విభిన్న ప్రతిభావంతులకు బట్టలు పంచి పెట్టడం,ప్రతి సంవత్సరం మహాశివరాత్రి వేడుకల్లో భక్తులకు ప్రసాద వితరణ చేస్తుంటారు.కరోనా సమయంలో పేద బ్రాహ్మణులకు, నిత్యవసర సరుకులు అందేసి, తన వంతు సేవను నిర్వర్తిం చారు .ప్రతి ఏటా విద్యార్థిని విద్యార్థులకు, వారు చదివే చదువులో ఉత్తీర్ణత సాధిం చాలి అనే సంకల్పంతో అట్టలు, పెన్నులు, పుస్తకాలు, పెన్సిల్లు పంచి పెడుతుంటారు.విజయ జనార్ధనా చార్యులు సేవలను గుర్తించిన, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు ఎక్సలెన్సీ అవార్డును 2024 సంవత్సరంలో అందజేశారు.అదే విధంగా కాకినాడ జిల్లాలో మొదటిసారి అర్చకులకు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్ చేతుల మీదుగా ఉత్తమ అర్చక సేవకు గాను ప్రశంసా పత్రం అందుకున్నారు.అనంతరం సర్ సి.వి.రామన్ అకాడమీ వారు ఈయన సేవలను గుర్తించి, హైదరాబాదులోని హరిహర కళాభవనంలో అర్చక సేవా వైభరత్న అవార్డుతో అర్చకులను సత్కరించారు. ఈ మూడు అవార్డులు ఆయన చేసిన సేవలకు, ప్రతీకలుగా నిలిచాయి.ఇలా అటు దైవ సేవలో, ఇటు సమాజ సేవలో తనదైన ముద్ర వేసుకుంటూ, అర్చకులు విజయ జనార్ధనాచార్యులు ఆదర్శంగా నిలుస్తున్నారు.







## మంత్రి నారాయణ కాకినాడ జిల్లా పర్యటన..ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ , మార్చి 28, ( ప్రభాతవార్త ) :**
కాకినాడ జిల్లా అభివృద్ధి పనులపై సమీక్ష కోసం రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరి నారాయణ కాకినాడ లో పర్యటించారు. కాకినాడ కు విచ్చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి నారాయణ కు కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ రూరల్ జనసేన పార్టీ కార్యాలయంలో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే నానాజీ కాకినాడ రూరల్ నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు గురించి మంత్రి నారాయణకు వివరించారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, రూరల్ మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు కరెడ్ల గోవిందు , ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి త్రిమూర్తులు, జనసేన పార్టీ నాయకులు సిరంగు శ్రీనివాస్ , మాదారపు తాతాజీ,బిజెపి నేతలు చిలుకూరి రామ్ కుమార్, రంబాల వెంకటేశ్వరరావు , పితాని లీల,కూటమి నేతలు పాల్గొన్నారు.

## నాటుసారా నిషేధంపై నవోదయం 2.0 ఉద్యమానికి శ్రీకారం

**- సారా ని విడిచిపెట్టి, ఇతర ఉపాధి, వ్యాపారాలు సాగించండి : ఎమ్మెల్యే బలరామకృష్ణ పిలుపు**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మార్చి 28 ( ప్రభాతవార్త ) :**
నవోదయం 2.0 పేరుతో రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ శుక్రవారం నాటుసారా నిషేధంపై ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ప్లకార్డులు చేత బూని సారా రక్కసిని పారద్రోలాలంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల పిలుపుమేరకు ప్రజల ఆరోగ్యాన్ని పీల్చి పిప్పి చేస్తున్న నాటు సారా మహమ్మారిపై ఉద్యమం చేపట్టినట్లు తెలిపారు. నాటుసారావద్దు– ఆరోగ్యమే ముద్దు అని నినదీస్తూ రాజానగరంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. నియోజక వర్గంలో ఐదేళ్లుగా నాటు సారా విలయతాండవం చేస్తోందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల వారికీఉపాధి అవకాశాలను మెరుగు పరుస్తోందన్నారు. ప్రజారోగ్యానికి చేటు తెచ్చే, ప్రమా దకరమైన నాటు సార తయారీని వైసిపి అత్యధికంగా ప్రోత్సహించిందన్నారు. ఇప్పటి వరకు ఎలా ఉన్నాఇకపై మాత్రం నాటుసారా తయారీని విడిచి పెట్టి, ప్రత్యామ్నాయ మార్గాల వైపు చూడాలని తయారీదారులకు ఎమ్మెల్యే సూచించారు. ఇప్పటికే కల్లుగీత కార్మికులకు ఈ నియోజకవర్గంలో 2 అధికార మద్యం షాపులు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ఇతర ఉపాధి అవకాశాలు కూడా ఆయా వర్గాలకు కల్పిస్తున్నట్లు తెలిపారు. వాటిని ఉపయోగించుకుని అభివృద్ధి లోకి రావాలన్నారు. నాటు సారా తయారీ, విక్రయాలు సాగిస్తే మాత్రం పీడీ యాక్ట్ నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు.

## ఆరుగురు చిన్నారులు అదృశ్యంపై కేసు నమోదు

**కొత్తపేట రూరల్ , మార్చి 28 ( ప్రభాతవార్త ) :**
కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలంలో ఆరుగురు చిన్నారులు అదృష్టమైన సంఘటన చోటుచేసుకుంది. ఆలమూరు ఎస్సై ఎం అశోక్ తెలిపిన వివరాలు ప్రకారం ఆలమూరు (ఖడ్రికపేట)కు చెందిన 8వ తరగతి చదువుతున్న కొమరిగిరి కరుణ (14) బాలుర పాఠశాల, కొత్తూరు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న కొమరిగిరి పృథ్వీ వర్మ (12) 6వ తరగతి, గంధం సత్యనారాయణ (13) 8 వ తరగతి, మద్రి సంతోష్(14) 7వ తరగతి, కోమరిగిరి పండు(12) 6వ తరగతి, రామచంద్రపురంలో 7వ తరగతి చదువుతున్న కోమరిగిరి మారుతి (12) అనే ఆరుగురు చిన్నారులు ఈనెల 24వ తేదీన అదృశ్యమయ్యారన్నారు. వీరందరూ విద్యార్థులేనని అన్నారు. ఇటీవల పాఠశాలకు వెళ్లకపోవడంతో తల్లిదండ్రులు మందలించారని ఇంటి నుండి వెళ్లిపోయినట్లు తల్లిదండ్రులు తెలిపిన వివరాలు ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఆచూకీ తెలిసినవారు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు తెలియపరచాలని, ఆలమూరు ఎస్సై 9440904849, రావులపాలెం రూరల్ సీఐ 9440796527 నెంబర్లకు సమాచారం అందజేయాలని తెలిపారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**మామిడికుదురు , మార్చి 28 ( ప్రభాతవార్త ) :**
మామిడికుదురు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద జాతీయ రహదారి 216 పై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన జంగాల పుంతకు చెందిన జంగమ దేవర ఇంగువ ఏడుకొండలు(48)మృతి చెందాడు.మోటార్ సైకిల్ పై ఏడుకొండలు పాశర్లపూడి వైపు వెళ్తున్నాడు.

పాలకొల్లు నుండి అప్పనపల్లి వెళ్తున్న ఆర్టీసీ బస్సు వెనుక భాగం మోటార్ సైకిల్ కు తగిలి ఏడుకొండలు బస్సు వెనుక చక్రం కింద పడిపోగా అతని తలపై నుంచి బస్సు చక్రం వెళ్ళడంతో తల నుజ్జు నుజ్జు అయ్యి అక్కడికక్కడే మృతిచెందాడు. ఏడుకొండలు మృతితో అతని భార్య వరలక్ష్మి,కొడుకు లక్ష్మణరావు,కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. నగరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## డాక్టర్ వర్మకి టిబిఆర్ ఐకాన్ అవార్డు ప్రధానం

### వర్మ ఇంట అవార్డుల పంట



**రాజమహేంద్రవరం , మార్చి 28 ( ప్రభాతవార్త ) :**
నగరానికి చెందిన ప్రముఖ మెజీషియన్ డా. చల్లగాలి శ్రీనివాస్ వర్మ ఇంట అవార్డులకు పంట పండింది. తాజా గా ఈనెల 23వ తేదీన హైదరాబాద్ లో సమత గోపాల్ కళా నిలయంలో తెలుగు ఆఫ్ రికార్డ్స్ (టీ బి ఆర్) ఐకాన్ అవార్డు తో సత్కరించారు. ఇంద్రజాల రంగంలో గత 25 సంవత్సరాలు పైగా దేశం నలుమూలల అందించిన విశేష సేవలను గుర్తించి ప్రముఖ సినీ నటులు పృథ్వీరాజ్, జబర్దస్త్ నటుడు రాకింగ్ రాకేష్ , ఎస్పీ కొండా నరసింహారావు సమక్షంలో ఈ అవార్డును అందించడం జరిగిందని నిర్వాహకులు డాక్టర్ చింతపట్ల వెంకటాచారి తెలిపారు. గత ఫిబ్రవరి నెలలో డాక్టర్ వర్మకు హైదరాబాదుకు చెందిన మేడిద సుబ్బయ్య ట్రస్ట్ వారిచే విశిష్ట సేవ రత్న అవార్డు, రాజమండ్రి లో ధర్మం చర కమ్యూనిటీ హాల్లో పాన్ ఇండియా సంస్థ వారిచే తెలుగు తేజం అవార్డును, మలికిపురంలో ఆంధ్రప్రదేశ్ భాష, సాంస్కృతిక శాఖ, గోదావరి ఉత్సవం సంయుక్తంగా కళా కిరీటి అవార్డును అందుకోవడం జరిగింది. ఇదే వేదిక పైన వర్మ అందరి ముందు బ్లేడుని నమిలి మింగారు .ఇంతటి సాహసం చూసిన సబికులు వర్మని అభినందించారు. సినీనటుడు పృద్వీరాజ్, జభర్దస్త్ నటుడు రాకేష్,పేరడి గురుస్వామి, రాజమహేంద్రవరం స్పెషల్ ప్రొటక్షన్ ఫోర్స్ ఎస్పి డా.కే.ఎన్.రావు,తెలుగు బుక్ రికార్డు అదినేత డా.చింతపట్ల వెంకటాచారి వర్మని ఘనంగా సత్కరించారు.



## నేడు సామర్లకోట కౌన్సిల్ సమావేశం

**సామర్లకోట , మార్చి 28 ( ప్రభాతవార్త ) :**
సామర్లకోట మునిసిపల్ కౌన్సిల్ సమావేశం మార్చి 29 శనివారం ఉదయం11.00 గంటలకు జరుగుతుందని మునిసిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి తెలిపారు.వార్డు సభ్యులు, అధికారులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అధికారులు చర్చించాల్సిన ఎజెండా అంశాలకు సంబంధించి పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆమె ఆదేశించారు.

## బిల్లులు కోసం దిక్కులు చూస్తున్న కాంట్రాక్టర్లు

**- విడుదల కాని ఉపాధి హామీ పథకం నిధులు**



**అంబాజీపేట , మార్చి 28 ( ప్రభాతవార్త ) :**
అభివృద్ధిని అటకెక్కించి, పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి, గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణాలను నిర్లక్ష్యం చేసి ప్రజలకు ప్రత్యక్ష నరకం చూపించారని గత వైసిపి పాలకులపై ఎన్డీఏ కూటమి నాయకులు ఎప్పటికప్పుడు దుమ్మెత్తిపోసారు. చేసిన పనికి డబ్బులు ఇవ్వకుండా కాంట్రాక్టర్లకు చుక్కలు చూపించారని, తాము (ఎన్డీఏ కూటమి ప్రభుత్వం) అలా చేయమని, చేసిన పనికి (రహదారుల నిర్మాణం) వారం వారం బిల్లులు చెల్లిస్తామని నమ్మించి కాంట్రాక్టర్లను నిట్ట నిలువునా ముంచారు. గత ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం నిధులను దారి మళ్లించడంతో రహదారులు ఛిద్రం అయ్యాయని, రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం రహదారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బంగారు బాటలు వేస్తామనే హామీని నిలబెట్టుకున్నా, కాంట్రాక్టర్లకు మాత్రం ఏ రేవుకి వెళ్ళినా ముళ్లపరిగే.. అన్నట్లు అయ్యింది. రహదారుల నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత వైసిపి ప్రభుత్వం లాగా కాంట్రాక్టర్లను ఇబ్బంది పెట్టమని వారం.. వారం.. బిల్లులు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో అప్పటికే అప్పులు పాలైపోయిన కాంట్రాక్టర్లు ఎగబడి పరిగెత్తుకుంటూ వచ్చి 90 శాతం పనులు పూర్తి చేసి మళ్ళీ గోతిలో పడ్డారు. పనులు చేయండి.. బిల్లులు తీసుకోండి.. అంటూ ఊదరగొట్టిన ఎన్డీఏ కూటమి ప్రజా ప్రతినిధులు నేడు మౌనం వహిస్తున్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో రహదారుల నిర్మాణాలు చేపడుతున్నామని,నిధులు కొరత లేదని వాగ్దానాలు చేయడంతో ముందుకొచ్చిన కాంట్రాక్టర్లు నేడు లబోదిబోమంటున్నారు. గత ఏడాది డిసెంబర్లో పి.గన్నవరం నియోజకవర్గానికి రూ.11.20 కోట్లు ఎన్ఆర్ఈజిఎస్ నిధులు మంజూరయ్యాయి.వీటిలో అంబాజీపేట మండలంలో 49 రహదారుల నిర్మాణానికి సుమారు రూ.3 కోట్లు నిధులు మంజూరయ్యాయి.90 శాతం రహదారుల నిర్మాణ పనులు పూర్తయినా బిల్లులు చెల్లించే వచ్చేసరికి నిధుల కొరత ఏర్పడింది. గత ఏడాది డిసెంబర్లో వారం వారం అంటూ రెండు బిల్లులు మంజూరు చేశారని, మూడు నెలల గడిచినా మరో బిల్లు ఇప్పటి వరకు పడలేదని కాంట్రాక్టర్లు వాపోయారు. కాంట్రాక్టు వ్యవస్థ పై విసుగు చెంది, ఆశ సన్నగిల్లిన తమకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఊతమిస్తోందని భావించిన తమను మరోసారి ఊబిలో దింపిందన్నారు. గో కులాలకు నిధులు కొరత ఏర్పడింది. షెడ్లు నిర్మించుకున్న రైతులు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# టోనింగ్‌తో తాజాదనం !



ఈ వేసవిలో టోనర్‌తో మేకప్‌ను ఎక్కువసేపు ఉంచుకోవచ్చు. చర్మ సంరక్షణ, పీహెచ్ స్థాయిలను సమన్వయం చేయగలిగే టోనర్ను తయారు చేద్దామా

**జిడ్డు చర్మానికి..** మరిగించిన కప్పు నీటిలో గుప్పెడు రేకలు వేసి చల్లార్చాలి. మేకప్ వేసే ముందు దీన్ని స్ప్రే చేస్తే చర్మం మృదువుగా, తాజాగా ఉంటుంది. కాసిని వేపాకులు నీటిలో వేసి మరగనిచ్చి చల్లార్చాలి. ఔషధగుణాలు మెండుగా ఉంటే ఈ టోనర్ ముఖంపై మొటిమలు, మచ్చలను నివారించి, జిడ్డును తొలగిస్తుంది. కప్పు నీటిలో రెండు గ్రీన్ టీ ప్యాక్స్ మరిగించి చల్లార్చాలి. క్లెన్సింగ్ తర్వాత దీన్లో ముంచిన దూదిని ముఖానికి అద్దితే ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి తేమనిచ్చి, బిగుతుగా ఉంచి వృద్ధాప్య ఛాయలను నియంత్రిస్తాయి.

**పొడి చర్మానికి...** కప్పునీళ్లలో అరకప్పు కొబ్బరిపాలు పోసి బాగా కలిపిన మిశ్రమంలో దూది ముంచి ముఖానికి రాయాలి. పొడిబారిన చర్మం తేమగా మారుతుంది. ఇందులోని విటమిన్ సి, యాంటీ ఫంగల్ లక్షణాలు చర్మ సమస్యలను దూరం చేస్తాయి. బియ్యాన్ని నానబెట్టిన నీటిని ముఖంపై స్ప్రే చేస్తే మేకప్ ఎక్కువసేపు తాజాగా కనిపిస్తుంది. కప్పు నీటిలో తులసి ఆకులు మరిగించి వడకట్టి ముఖమంతా రాయాలి. ఔషధగుణాలున్న ఈ టోనర్ చర్మంపై మచ్చలు తగ్గి, ఆరోగ్యంగా మెరిసేలా చేస్తుంది. □

# వృత్తి నైపుణ్యాలుంటే.. విజయం

అమ్మాయిలు వ్యాపారంలో అడుగు పెట్టాలంటే సవాలక్ష అడ్డంకులు. కానీ వినూత్న ఆలోచన, కష్టపడే నైజం, వృత్తినైపుణ్యాలుంటే విజయం వెతుక్కుంటూ వస్తుందనడానికి ఈ మహిళలు నిదర్శనం. వీళ్ల స్థాపించిన సంస్థలు యూనికార్న్ (బిలియన్ డాలర్ల విలువ) స్థాయిని అందుకుంటోంది... మరెందరికో స్ఫూర్తినిస్తున్నాయి.

**చిన్న ఆసుపత్రిగా మొదలై...**



నువ్వు గైనకాలజీ చదువమ్మా. అమ్మాయిలకు సంబంధించిన విభాగం కాబట్టి, నీకే సమస్యలు ఉండవు... నాన్న ఇచ్చిన సలహాతో అదే ఎంచుకున్నారు గరిమా సాహ్నీ కుటుం బంలో తొలి డాక్టర్. దీంతో ఇంట్లోవాళ్ల సలహానే అనుసరించారు. ఈమెది గురు గ్రామ్. చదువయ్యాక ప్రముఖ ఆసుపత్రుల్లో సీనియర్ రెసిడెంట్గా పనిచేశారు. తరవాత బయటికొచ్చి 'ప్రిస్టిన్ కేర్' పేరుతో ఆసుపత్రి ప్రారంభించారు. దీన్ని మరింత అభివృద్ధి చేయాలనుకుని భర్త వైభవ్, స్నేహితుడు హర్సిం బర్‌బిర్ సింగ్‌తో చేతులు కలిపారు. అప్పుడే వైద్యసేవలకు టెక్నాలజీని జోడిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన వచ్చిందామెకు. ముగ్గురికీ ఆలోచన నచ్చాక 'ప్రిస్టిన్ కేర్'కి కొత్తరూపు తీసుకొచ్చారు. టెక్నాలజీతో నాన్ ఎమర్జెన్సీ సర్జరీలను చేయడం మొదలుపెట్టారు. తక్కువ నొప్పి, త్వరితంగా కోలుకోవడం, సర్జరీ తాలూకు మచ్చలూ పెద్దగా కనపడకుండా చూడటం వంటి అంశాలతో వచ్చారు. ట్రీట్‌మెంట్ సులువుగా, రోగులకూ ఇబ్బంది లేకుండా ఉండటంతోపాటు. సర్జరీ తరవాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించీ శ్రద్ధ వహిస్తారు. దీంతో చాలామంది ప్రిస్టిన్ కేర్ సేవలపై ఆసక్తి చూపారు. పెట్టుబడులూ వచ్చాయి. దేశవ్యాప్తంగా ఆసుపత్రులతో ఒప్పందాలు చేసుకున్న ప్రిస్టిన్ కేర్ ప్రారంభించిన మూడేళ్లలోనే 2021లో యూనికార్న్ హోదాని దక్కించుకుంది. "కొత్తగా ఇంకా ఏం చేయగలం అని ఆలోచిస్తే చాలు. అద్భుతాలు సృష్టించొచ్చు అంటారు గరిమ.

**నెయ్యా... ఆలోచనలు నయా! ....** తన స్నేహితుల్లో కొందరు ప్రెగ్నెన్సీ మందూ డెలివరీ తర్వాత మెరుగైన సేవలూ సూచనలూ అందక ఇబ్బందిపడటాన్ని గమనించారు నైయ్య సగ్గీ. ఆ సమస్యలు పరిష్కారము చూపాలనుకున్నారు. అప్పటికి మెకిన్సీ ముంబయి కార్యాలయంలో పనిచేస్తున్నారామె. 2010లో హార్వర్డ్‌లో చదివేందుకు వెళ్లి.. తిరిగిఒచ్చాక 2014లో 'బేబీచక్ర'ను ప్రారంభించారు. ఇది అమ్మల సోషల్ నెట్‌వర్క్. దీన్లో తల్లులు తమ అనుభవాలను పంచుకోవచ్చు. వైద్యుల సలహాలు తీసుకోవచ్చు, తనకు కావాల్సిన వస్తువులు కొనొచ్చు తల్లి అయిన మహిళకు సమయం తక్కువగా ఉంటుంది. ఆ సమయంలో ఆమెకు కావాల్చింది. నమ్మకం. ఈ అంశంపైన ఇంకుపైన దృష్టి పెట్టారు నైయ్యా. ఒక దశలో ఇది 2.5కోట్ల తల్లులకూ, 10వేల డాక్టర్లకూ చేరువైంది. 'పెట్టుబడులకు వెళ్తే సహ వ్యవస్థాపకుల్లో అబ్బాయిలు లేరా. అని అడిగేవారు. ఆ మాటలు చాలా ఇబ్బందిగా ఉండే. ఉండేది కానీ అవి నన్ను మరింత దృఢపరిచాయి' అంటారు నైయ్యా తర్వాత కాలంలో బేబీచక్ర హార్వర్డ్ బివిజస్ స్కూల్ పాఠమైంది. 2021లో బేబి చక్ర మరికొన్ని సంస్థలతో కలిసి గుడ్ గ్లామ్ గ్రూప్‌గా ఏర్పడింది. అదే సంవత్సరం యూనికార్న్ స్థాయిని అందు కుందా సంస్థ. ఈ గ్రూవులో 65 శాతం మహిళా ఉద్యోగులే. మీడియా కంటెంట్‌ను రూపొందించడంతోపాటు, విదేశాలకూ సౌందర్య ఉత్పత్తుల్ని ఎగుమతి చేస్తోందీ సంస్థ ఇటీవల సొంతంగా 'ఎడిషన్ సంస్థను ప్రారంభించారు నైయ్యా కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్‌లో భారత సత్తాను ప్రపంచానికి తెలియజేసేలా ఈ కుపెనీని తీర్చుదిద్దుతున్నారీ సీరియల్ ఆంత్రప్రెన్యూర్ నైయ్యా ఇద్దరు పిల్లలకు తల్లి మాతృ త్వం కెరియర్‌కు అడ్డకి కాదు, నిజానికి ప్రయాణాన్ని వేగవంతం చేసే అవకాశం అంటా రీమె. ఏంజిల్ ఇన్వెస్టర్‌గానూ మారారు.



**నచ్చిన తిండి దొరకలేదని...**



అమెరికా నుంచి అప్పుడే చెన్నైకి మకాం మార్చారు రాజోషి ఘోష్ స్థానిక వంటకాలు ఆన్‌లైన్‌లో వెతికితే సరైనవి దొరికలేదు. . అసలే ఫుడీ, తనకు నచ్చిన ఆహారం వెతికే క్రమంలో ఒక ఆలోచన తట్టింది. అదే... ఇంటి భోజనం అందించే వాటితో ఓ సంస్థను స్థాపించడం. ఆ సమయంలో తనలాగే ఆహారంపై ఆసక్తి ఉన్న తన్మయ్ పరిచయమయ్యాడు. ఇద్దరూ కలిసి యాప్‌ని రూపొందించారు. ఈ ఎదురైన సమస్యలను సులువుగా పరిష్కరించారు రాజోషి ఈమె స్వస్థలం బెంగళూరు. నేషనల్ యూని వర్సిటీ ఆఫ్ సింగ నుంచి కంప్యుటేషనల్ జీనోమిక్స్‌లో డిగ్రీ, స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్స్ ప్రోగ్రామ్ చేశారు. అవెలింక్, టెక్ సెలూన్, ఫైండ్ ఎ కడాయి, 34 క్రాస్ వంటి స్టార్టప్‌లనూ ఉన్నాయి. తన యాప్కోసం రాజోషి పనిచేసిన తీరును చూసిన ఓ స్నేహితుడు సాయమడిగాడు. అది విజయవంతం కావడంతో ఇతర డెవలపర్లూ సాయంతో. కొన పనిచేశాక దీన్నే వ్యాపారంగా మలచాలన్న ఆలోచన వచ్చింది రాజోషికి అలా 2017లో 'హసుర' ప్రారంభమైంది. కన్సల్టేషన్, అప్లికేషన్ తయారీ వంటివన్నీ చేసిస్తుందీ సంస్థ. యాప్ డెవలప్‌మెంట్‌ని సులభతరం చేయడం అన్న వీళ్ల కాన్సెప్ట్ చాలా సంస్థలను ఆకర్షించింది. దీంతో వాళ్ల సేవలకు డిమాండ్ పెరిగింది. టెక్ రంగంలో అమ్మాయి. సందేహాలు సాధారణమే దీంతో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు రాజోషి. వాటన్నింటికీ ఓపికగా సమాధానాలు చెప్పుకొంటూ వచ్చారు. సంస్థల నమ్మకం సంపాదించారు. అలా చాలా సాదాసీదాగా ప్రారంభమైన హసుని ఇన్నోవేషన్ విభాగంలోనే అత్యుత్తమ ఆలోచనగా తీర్చిదిద్దారు. ఎన్నో అవార్డులు అందుకోవడమే కాదు, 2022లో 'యూనికార్న్' హోదాకీ చేర్చారు. □

# వేసవిలో అందం సౌకర్యం

ఫ్యాషన్ ఫ్యాషన్




వేసవి కాలంలో వేడికి వదులైన దుస్తులు ఇచ్చే హాయే వేరు. ఎంత సంప్రదాయాలకు విలువిచ్చే అమ్మాయైనా ఈ సమయంలో షార్ట్ హ్యాండ్స్, స్లీవ్‌లెస్‌ని మెచ్చక మానడం అంటే అతిశయోక్తి కాదు. ఈ హాయి అవసరాన్ని సూచించింది కాబట్టే, ఫ్యాషనిస్టులు ఈ లేయర్డ్ కుర్తీలు, డ్రెస్‌లను తీసుకొచ్చారు. నెట్, జార్జెట్, ఆర్గాంజా... ఇలా పలుచగా ఉంటే వస్త్రాలతో దుస్తులను కుట్టించుకోవాలంటే ఏం చేస్తాం? శాటిన్, కాటన్ రకాలను లైనింగ్ వేసుకుంటాం అవునా? ఇక్కడ అలాగే ఉంటుంది. దారాలు లేదా సన్నని పట్టీతో ఇన్నర్ స్లిప్‌ని ఇస్తారు. పైన ట్యూనిక్ తరహాలో టాప్ ఉంటుంది. ఇంట్లో హాయిగా గడిపేందుకు వీలుగా ఉండటంతోపాటు... ఆఫీసు, వేడుకకు సిద్ధమయ్యేటప్పుడు అనువుగా ఉండటం వీటి ప్రత్యేకత. ఆర్గాంజ, చందేరి, కాటన్... ఇలా అనేక వస్త్రశ్రేణుల్లో ఇవి దొరుకుతున్నాయి. స్ట్రెయిట్‌కట్, అనార్కలీ, ఫ్లోర్ లెంత్... అంటూ భిన్న డిజైన్లలో కూడా వస్తున్నాయి. పర్లేదు అనిపించిందా... స్లిప్ మీద గడిపేయొచ్చు. బయటికి అడుగు పెడుతున్నప్పుడు టాప్ని వేసుకుంటే సరి. నిమిషాల్లో లుక్కే మారిపోతుంది. ఆఫీసు, వేసవి సాయంత్రాల వేడుకలు, పిక్నిక్‌లు చాలా చక్కగా నప్పేస్తాయి. సౌకర్యానికి ప్రతిరూపంలా అనిపించట్లేదూ ఈ దుస్తులను చూస్తోంటే? అందానికి అందం అదనం. మరి మీరూ ప్రయత్నించారా... ఈ ఓవర్లీ డ్రెస్... లేయర్డ్ డ్రెస్‌లను? !











# క్యాబేజ్ మంచి పోషకాహారం

క్యాలీఫ్లవర్ లానే క్యాబేజ్ మంచి పోషకాహారం. ఇందులో విటమిన్లు, ఫొలేట్, మాంగనీస్, క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, పీచు, గ్లూకోజ్, ఫ్రక్టోజ్, ఐరన్, భాస్వరం, సోడియం, జింక్, కాపర్, మాంగనీస్, ఇలా అనేక పోషకాలు ఉన్నాయి. క్యాబేజ్ రోగనిరోధకశక్తిని పెంచుతుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు నొప్పి, వాపుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఇది మంచి బ్యాక్టీరియాను వృది చేస్తుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. రక్త పోటును నియంతించి, కలెస్ట్రాల్ స్థాయిని క్రమబద్ధం చేస్తుంది. రక్తం గడ్డకట్టకుండా, ఇతరత్రా గుండె జబ్బులు రాకుండా కాపాడుతుంది. ఊబకాయం రానివ్వదు. రేడియేషన్ థెరపీ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఎముకలను దృఢంగా ఉంచుతుంది. క్యాన్సర్‌ను సైతం నిరోధిస్తుంది. క్యాబేజ్ రుచికరమే అయినపనపటికీ.. ఒక్కో సీజన్‌లో కాస్త వెగటు వాసన వస్తుంది. అలాంటప్పుడు కూర దించే ముందు అరకప్పు పాలు పోస్తే ఆ వాసన పోవడమే కాకుండా అదనపు రుచి వస్తుంది. కొందరు కూరల్లో గ్రేవీ కోసం ఉల్లికి బదులుగా క్యాబేజ్ వాడుతున్నారు. దీన్ని కూరగానే కాదు.. సలాడ్, సూప్ రూపాల్లోనూ తినొచ్చు. దీంతో చేసే పకోడీ సూపర్‌గా ఉంటుంది. క్యాబేజ్‌లో బ్రసెల్స్, కింగ్ క్యాబేజ్, ఆకుపచ్చ, ఎరుపు, ఊదా రంగుల క్యాబేజ్ ఇలా చాలానే రకాలున్నాయి. బలాన్నీ ఆరోగ్యాన్ని ఇచ్చే క్యాబేజ్‌ని తరచూ తిందామా మరి! □

# కండరాల క్షయ

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

మస్కులార్ ట్యూబర్క్యులోసిస్ (ఎంటి)

మన శరీరంలో 600 కంటే ఎక్కువ కండరాలున్నాయి. ఒక కండరం వేలకొద్దీ సాగే ఫైబర్‌లతో కలిసి గట్టిగా ఉండి పెరిమిసియం అనే సన్నని పారదర్శక పొరతో చుట్టబడి ఉంటుంది. ప్రతి కండరానికి కండర తంతువులు నిర్మాణాత్మక ప్రమాణాలని చెప్పవచ్చు. ఇవి శరీరానికి మద్దతు, రక్షణ, వేడి, రక్త ప్రసరణ అందిస్తాయి. ఇది లాటిన్ పదం మస్కులస్ నుండి వచ్చింది. దీని అర్థం మౌస్. మన శరీరంలో కండరాలు 3 రకాలుగా ఉంటాయి.

**అస్థి కండరాలు :** వీటినే మస్క్యులో స్కెలిటల్ సిస్టమ్, లోకోవోటర్ సిస్టమ్ కండరాలు, స్ట్రైటెడ్ కండరాలు, స్వచ్ఛంద కండరాలు, చారల కండరాలు, సంకల్ప కండరాలు అని అంటారు. ఇవి ఎముకలకి కలుపబడి / అతకబడి ఉండడం వల్ల దీన్ని అస్థికండరాలంటారు. ఇవి శరీర బరువులో 40–50% దాకా ఉంటాయి. **మృదువైన కండరాలు :** వీటినే అసంకల్పిత కండరాలు, విసరల్ కండరాలు, నున్నని కండరాలంటారు. ఇవి మన చేతన అవగాహన లేకుండానే వీటి కదలిక ఉంటుంది. వీటితో మూత్రాశయం, జీర్ణాశయం, గర్భాశయం, ధమనులు, సిరలు, రక్త నాళాలు ముఖ్యమైనవి.

**గుండె కండరాలు :** వీటినే కార్డియాక్ కండరాలు అంటారు సంకోచ వ్యాకోచాలికి అనుగుణంగా, అసంకల్పితంగా ఇవి పనిచేస్తాయి. ఈ కండరాల్లో ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ కండరాలకి క్షయవ్యాధి సోకితే దాన్ని కండరాల క్షయ లేదా మస్కులార్ క్షయ అంటారు. ఇది అరుదుగా అంటే 1–3% కేసుల్లో కీళ్లు, వెన్నెముక, ఎముకలు,లింఫ్‌నోడ్ ఇన్ఫెక్షన్ నుండి వ్యాపిస్తుంది. ఇది పురుషులకన్నా స్త్రీలలో ఎక్కువగా (2:17) కన్పిస్తుంది. ఇది 34–58 సంవత్సరాల మధ్య వయస్కుల్లో ఎక్కువగా కన్పిస్తుంది. ఇది ఆసియా, ఆఫ్రికవంటి దేశాల్లో 73.68% మందిలో కన్పిస్తుంది. ఇది ఎక్స్‌ట్రా పల్మోనరీ టి.బి. వల్ల వస్తుంది. కండరాలలో లాక్టిక్ ఆసిడ్ ఎక్కువగా ఉండడం, అధిక రక్త సరఫరా, రెటిక్యులూ ఎండోథిలియల్ మరియు లింఫాటిక్ కణజాలం తక్కువగా ఉండడం వల్ల కండరాల క్షయ వచ్చే ఆస్కారముంది. ఇది 1–5% మందిలో ఎక్కువగా ఛాతీ కండరాల్లో కన్పిస్తుంది. అంతేగాకుండా తొడలు, చేతులు, ఛాతీ,నుదురు, పిక్క కండరాలు, పిరుదులు ఎఫెక్ట్ అవుతాయి. ఇది ఒక చోట లేదా అనేక చోట్ల కన్పిస్తుంది. ఇది శరీరంలో ఒక ప్రక్కన లేదా రెండు ప్రక్కలా కన్పించవచ్చు. క్షయ కండరాల వ్యవస్థని ప్రభావితం చేసినప్పుడు కొత్త ఎముక ఏర్పడకుండా (ఫ్లీరోసిస్) చేయడమే కాకుండా ఇన్ఫెక్షన్ కండర తంతువులకి వ్యాపించడం వల్ల పారాస్పైనల్, కండరాల్లో గడ్డలు ఏర్పడతాయి. ఇవి చూడ డానికి ఒక్కోసారి మస్కులాల్ ట్యూమర్‌లాగా కన్పిస్తాయి. దీన్నే మస్కులాల్ టి.బి. ఎమ్‌టిమజిల్ టి.బి. మస్కులోసెనకలిటల్ టి.వి. స్కెలిటల్‌మజిల్ టి.బి. ట్యూబర్క్యులర్ మయోసైటిస్, ట్యూబర్క్యులార్ పాలీ మయోసైటిస్, ట్యూబర్క్యులార్ పయో మయోసైటిస్, అస్థిపంజర కండర క్షయ అని వివిధ పేర్లతో వ్యవహరిస్తారు. యుఎస్‌లో వీరిశాతం 10 దాకా ఉంటుంది. దాదాపు 40,000 కేసుల్ని యుక్తవయస్సు వారిలో ఎక్కువగా గుర్తించడం జరిగింది. భారత్‌లో 194 కేసుల్ని గుర్తించడమైనది వీటిలో 54% వెన్నెముక, 26% కీళ్ళు, 13%



పిక్కలు, 8 తుంటి, 9% మణికట్టు, 4% మృదు కండరాలలో గుర్తించడమైనది.

**కారణాలు :** ఎండమిక్ ఏరియాలో వలసలు పోయే వారిలో విదేశీ ప్రయాణాలు చేసేవారిలో, రోగనిరోధకశకినత తకునకవగా ఉన్న హెచ్‌ఐవి కొవిడ:-19, కేన్సర్, డయాబెటిస్, కిడ్ని వ్యాధిగ్రస్తుల్లో ఎక్కువగా కన్పిస్తుంది. పోషకాహార లోపం ఉనననవారిలో ఇమ్యూనిటీని దెబ్బతీసే స్టీరాయిడ్స్, ఆంటి బయాటిక్ మందుల వల్ల,ఆటో ఇమ్యూన్ డిసీజెస్, రుమటాలజికల్ వ్యాధులతో బాధ పడేవారిలో, ఉపరి తిత్తుల వ్యాధులునన్నవారిలో కండరాలక్షయ ఎకునకవగా వచ్చే ఆస్కార ముంది. □

# జ్ఞానప్రదాత

జ్ఞానప్రదాత దత్తాత్రేయుని రూపం అపురూపమైంది. అది సచ్చిదానంద రూపం. జడలు కట్టడం, పులిచర్మాన్ని ధరించటం వైరాగ్యం, తపస్సు, ధ్యానాలకు గుర్తు, భూమాతకు, ధర్మానికి ప్రతీక అయిన గోవు ఆయనను వెన్నంటే ఉంటుంది. అటే దత్తాత్రేయుడు ధర్మరక్షకుడని, గోరక్షకుడని తేటతెల్లమవుతుంది. వారి వెంట ఉండే నాలుగుశునాకాలు చతర్వేదాలకు నిదర్శనం.అలాగే స్వామి భస్మధారణ నిరాడంబరత్వానికి, అక్షమాల జప ప్రాధాన్యానికి చిహ్నాలు. అందుకే ఆ దివ్యమూర్తిని మన మహర్షులు, భక్తులు. సకల ధర్మాలూ అడు గంటి పోయి, ఏం చేయాలో తెలియని అయోమయ స్థితి ఆవరించిన కలియుగంలో దత్తాత్రేయుని ఆశ్ర యించి శరణు వేడటమే కర్తవ్యమని గ్రహిస్తారు. పురాణ కథను అనుసరించి ఒకసారి చతుర్ముఖ బ్రహ్మ వేదాలను మర్చిపోతే దత్తాత్రేయుడే ఆయనకు వేదదానం చేశాడు. మరొకప్పుడు జంభాసురుడనే రాక్షసుడి బాధ నుంచి దేవతలను ఆ స్వామే రక్షించాడు. కార్త వీర్యార్జునుడు దత్తుడి కోసం తపస్సు చేసి వెయ్యి చేతులు, నిత్యయౌవనం వరాలుగా పొందాడు. అదే విధంగా ప్రహ్లాదుడికి ముని రూపంలో ప్రత్యక్షమై ఆత్మజ్ఞానాన్ని బోధించాడు. ఇలా అనంత కరుణాసముద్రడై భక్తులకు జ్ఞానం, ఆనందం ప్రసాదించిందే దత్తాత్రేయ అవతారం. అందుకే అన్నమయ్య కూడా తిరుమల కొండపై ఏడుకొండల స్వామిలో దత్తాత్రేయుని దర్శంచుకుని కీర్తనలతో స్తుతించాడు. దత్తాత్రేయుని రెండో అవతారం శ్రీనరసింహ సరస్వతి. అంబ అనే భక్తురాలికి కుమారుడిగా ఆవిర్భవించిన రూపమిది. ఆ మహానుభావుడి మూడో అవతారం మాణిక్‌ప్రభు. దత్తుడి మరో రెండు అవతారాలు అక్కల్‌కోట మహారాజు, శిరిడీ సాయిబాబా. ఈ రెండు అవతారాల నుంచే దత్తావతారులు అవధూత మార్గాన్ని అనుసరించటం ఆరంభమైంది. అవధూత అంటే శరీరం మీద ఆచ్ఛాదనతో సహా లౌకిక బంధాలన్నీ వదిలిన సన్యాసి. అందుకే వీరి తల్లి దండ్రుల వివరాలు, పుట్టిన తేదీ, ప్రదేశం తదితర వివరాలు అలభ్యం. ఇది దత్తాత్రేయ స్వామి అవతార లీల. □

ఆధ్యాత్మికం

# మధ్య రాత్రి ఆకలా ?

మధ్య రాత్రిలో ఎక్కువగా ఆకలేస్తుంటుంది. లేచి ఏదో ఒకటి తినాల్సిందే. కొన్నిసార్లయితే భోజనం చేసిన గంటకే మళ్లీ తినాలనిపిస్తుంది. కొందరికి చాక్లెట్లూ, స్వీట్లూ తినందే నిద్రపట్టదు. దీనంతటికీ జీవనశైలిలో మార్పులే కారణం అంటున్నారు నిపుణులు.

✦. ఆకలికి కారణమైన హార్మోన్లలో లెప్టిన్ ఒకటి నిద్రలేమితో బాధపడుతున్న వారిలో ఇది ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. దాంతో పెరుగుతుంది. మెలటోనిన్, కార్టిసాల్ స్థాయలు పెరగడం లేదా కొన్ని అకలిని ప్రభావితం చేస్తాయి. దీనివల్లే కాన్నో హైడ్రిల్స్ తినాలనే కోరికా పెరుగుతుందట. అందుకే కొందరికి స్వీట్ తింటే కానీ నిద్రపట్టదు.

✦ చాలామంది ఉదయం అల్పాహారం తినరు: మధ్యాహ్న భోజనమూ అరకొరే సరైన సమయాన్నీ పాటించను. జంక్ లేదా పోషకాలు తక్కువ ఉండే ఆహారాన్ని తింటారు. అలాంటి వారికి రాత్రుళ్లు ఎక్కువగా ఆకలి అనిపిస్తుంది.



✦ నిద్రపోయేముందుస్క్రోలింగ్ చేయడం కూడా రాత్రివేళ ఎక్కువగా తినడానికి కారణమవుతుంచు కాబట్టి ఈ అలవాట్లని సరిచేసుకుంటే ఆకలిని నియంత్రించుకోగలం. □

# నిమ్మగడ్డితో అజీర్తి దూరం !

టీ, కాఫీల స్థానంలో ఏదైనా మేలు చేస్తే పానీయం తాగాలనుకుంటున్నారా? అయితే నిమ్మగడ్డిని మించిన ప్రత్యామ్నాయం లేదు. ఎందుకంటే దీనితో చేసిన టీ.. వేసవిలో చక్కని ఉపశమనం ఇవ్వడంతోపాటు అనేక ప్రయోజనాలను అందిస్తుంది..నిమ్మగడ్డిని నీళ్లలో వేసి మరిగించి ఆ టీ తీసుకుంటే. అజీర్ణం, కడుపు నొప్పి, గ్యాస్ట్రిక్, అల్సర్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణాశయంలోని సున్నితమైన పొరల్ని రక్షిస్తుంది. . వేసవిలో చెమట రూపంలో శరీరం కోల్పోయిన పోషకాలను ఈ టీ తిరిగి అందించి వికారం వంటి సమస్యలు రాకుండా చూస్తుంది. అధిక బరువుతో బాధపడేవారు నిమ్మరసంతో కలిపి తీసుకుంటే ప్రయోజనం ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయులను పెరగకుండా చూస్తుంది.. నిమ్మగడ్డిని మరిగించి ఆ నీటిని తల స్నానానికి వాడితే చుండ్రు అదుపులో ఉంటుంది.. అయితే గర్భధారణ సమయంలో, పాలిచ్చే తల్లులు ఈ నిమ్మగడ్డిని తీసుకోకపోవడమే మంచిది. □



# 'లవ్ యువర్ ఫాదర్' ప్రిరిలీజ్ ఈవెంట్

దివంగత లెజెండరీ సింగర్ ఎస్పి బాలసుబ్రహ్మణ్యం తనయుడు సింగర్ ఎస్పి చరణ్ చాలా ఏళ్ళ తర్వాత లైఫ్ (లవ్ యువర్ ఫాదర్) అనే సినిమాతో మళ్ళీ రీ ఎంట్రీ ఇస్తున్నారు. మనీషా ఆర్ట్స్, అన్నపరెడ్డి స్టూడియోస్ బ్యానర్స్ పై కిషోర్ రాఠీ, మహేష్ రాఠీ, రామస్వామి రెడ్డి నిర్మాతలుగా పవన్ కేతరాజు దర్శకత్వంలో ఈ లైఫ్ (లవ్ యువర్ ఫాదర్) సినిమా రాబోతుంది. శ్రీహర్ష, కషిక కపూర్ జంటగా ఎస్పి చరణ్, నవాబ్ షా, ప్రవీణ్, భద్రం, రఘుబాబు, షకలక శంకర్, రియా.. వంటి నటీ నటులు ఈ సినిమాలో ముఖ్య పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమాకు సీనియర్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించారు. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్‌కి ముఖ్య అతిధిగా



ఎంఎల్ఎ మల్లా రెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా హీరో శ్రీ హర్ష మాట్లాడుతూ, ముందుగా ముఖ్య అతిధి మల్లా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మల్లా రెడ్డి ఈ సినిమాలో నటించి ఉంటే బాగుండని కోరారు. ఆయన ఈ సినిమాలో నటించి ఉంటే, పాన్ వరల్డ్ సినిమా అయ్యేదని, ఆయన నటించకపోవడం వల్ల పాన్ ఇండియా సినిమా అయ్యిందని అన్నారు. అలాగే శ్రీ హర్ష ఈ సందర్భంగా తన తల్లిదండ్రులను గుర్తు చేసుకున్నారు. ఈ సినిమాని నిర్మించిన తన తండ్రి రామస్వామి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సినిమాని ఇంత అద్భుతంగా తీసిన డైరెక్టర్ పవన్ కేతరాజుకి ఎంతో రుణపడి ఉంటానని అన్నారు. మణి శర్మ లాంటి మ్యూజిక్ డైరెక్టర్ తన సినిమాకి సంగీతం ఇవ్వడం తన అదృష్టమని అన్నారు. ఇక ఎంఎల్ఎ మల్లా రెడ్డి మాట్లాడుతూ, ముందుగా ప్రేక్షకులకు నమస్కారాలు తెలిపారు. ఈ సినిమాని పాన్ ఇండియా భాషల్లో తీశారని తెలిసి ఆశ్చర్యపోయా అన్నారు. హీరో శ్రీ హర్ష తమిళ హీరో విజయ్ కంటే స్మార్ట్‌గా ఉన్నారని అన్నారు. హీరోయిన్ కషిక కపూర్ మంచి కసి కసిగా బాగుందని సరదాగా అన్నారు. శ్రీ హర్ష తమ కాలేజీ స్టూడెంట్ అని, వాళ్ళ తండ్రి తమ కాలేజీ ప్రిన్సిపాల్ అని, వీళ్ళు సినిమా చెయ్యడం తనకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. అలాగే ఈ సినిమాలో పని చేసిన నటినటులకి అభినందనలు తెలిపారు. డైరెక్టర్ ప్రవీణ్ కేతరాజుని ఇంత అద్భుతమైన సినిమా తీసినందుకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఈవెంట్ కోసం తాను అసెంబ్లీ పనులు మానుకొని మరీ వచ్చానన్నారు. ఈ సినిమా కచ్చితంగా చాలా పెద్ద హిట్ అవ్వాలని, ప్రేక్షకులు ఈ సినిమాని ఆదరించి పాన్ ఇండియా హిట్ చెయ్యాలని ఎంఎల్ఎ మల్లా రెడ్డి కోరారు. ఇక డైరెక్టర్ పవన్ మాట్లాడుతూ, తమని దీవించడానికి వచ్చిన ముఖ్య అతిధి మల్లా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశం ఇచ్చినందుకు నిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చరణ్ ఈ సినిమా చేయబట్టే చాలా అద్భుతంగా వచ్చిందన్నారు. బాల సుబ్రహ్మణ్యం, చరణ్‌ని మనకు గిఫ్ట్‌గా ఇచ్చారని ఆయన్ని పొగడ్తలతో ముంచెత్తారు. బాల సుబ్రహ్మణ్యం ఎక్కడున్నా కూడా చరణ్‌ని, మమ్మల్ని దీవిస్తూ ఉంటారని అన్నారు. బాలులేని లోటు చరణ్‌తో తీరిపోయిందని అన్నారు. చరణ్‌ఇచ్చిన కోపరేషన్ వల్లే ఈ సినిమా ఇంత బాగా వచ్చింది అన్నారు. అలాగే నటుడు ప్రవీణ్‌కి కూడా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రఘుబాబు, ఇతర నటినటులకి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకాఈసినిమాకి పని చేసిన సీనియర్ టెక్నీషియన్స్ శ్యామ్, మణి శర్మకి కృతజ్ఞతలు తెలిపారు.

# అభిమన్యు సింగ్ ప్రతీ నటనలోనూ కొత్త కోణం

నటుడు అభిమన్యు సింగ్ ఎల్2: ఎంపురాన్‌తో మలయాళ సినిమాలో అరంగేట్రం చేశారు. ఆయన మొదటి సినిమానే ఇంత విస్తృత స్థాయి, బిగ్ స్కేల్ ఉన్న చిత్రం కావడంతో ఆయన్ను అదృష్టం వరిం చిందనే చెప్పాలి. గబ్బర్ సింగ్ చిత్రంతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకొని పలు సూపర్ హిట్ చిత్రాల్లో నటించారు. ఇప్పుడు సూపర్‌స్టార్ మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్, కరోలిన్ కోజియోల్ వంటి హాలీవుడ్ నటులతో కలిసి ఎంపురాన్ చిత్రంలో మెయిన్ విలన్‌గా నటించారు. ఈ సినిమాలో అభిమన్యు సింగ్ నటన చాలా బాగుందని, ఎంతో ప్రత్యేకంగా ఉందని ప్రేక్షకులు మాట్లాడం విశేషం. ఈ సందర్భంగా నటుడు అభిమన్యు.. ఎంపురాన్ సినిమాలోని తన పాత్రను ప్రజలు ఆదరిస్తున్నందుకు చాలా కృతజ్ఞుడిని తెలిపారు. దేశవ్యాప్తంగా మంచి ప్రశంసలు అందుతున్నాయి. ఒక నటుడికి ఇంతకంటే ఎక్కువ ఏమీ కావాలి అని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అభిమన్యు సింగ్ ప్రస్తుతం ఒజి చిత్రంలో నటిస్తున్నారు. పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తుండగా అభిమన్యు విలన్‌గా నటిస్తున్నాడు. తెలుగు సినిమాల్లో ఉండే రెగ్యూలర్ విలన్ లా కాకుండా వీబిలో తన పాత్ర సరికొత్తగా ఉంటుందని చెప్పాడు. ఈ పాత్రకు భిన్నమైన షేడ్స్ ఉన్నాయి. పాత్ర ప్రారంభం ఎంత భిన్నంగా మొదలౌతుందో అంతే భిన్నంగా ముగుస్తుందని పేర్కొన్నారు. ఈ పాత్రను తెరమీద చేస్తున్న ప్రేక్షకులు కొన్నిసార్లు ద్వేషిస్తారు, కొన్నిసార్లు ఇష్టపడతారు అన్నారు. అలాగే డైరెక్టర్ సుజిత్ ఒక మంచి విజన్ ఉన్న దర్శకుడు అని పేర్కొన్నారు. ఓజీ సినిమా చాలా బాగా రూపొందుతుందని పవన్ కల్యాణ్‌తో రెండోసారి కలిసి పనిచేసే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఓజీతో పాటు ఆమిర్ ఖాన్ నిర్మాణంలో రాజ్‌కుమార్ సంతోషి దర్శకత్వంలో లాహోర్ 1947 అనే చిత్రంలో నటిస్తున్నట్లు చెప్పారు. ఇది భారీ బడ్జెట్ బాలీవుడ్ చిత్రం. ఈ మూవీలో కూడా చాలా భిన్నమైన పాత్రను పోషిస్తున్నట్లు తెలిపారు. ఈ సినిమా ప్రేక్షకులకు కను విందుగా ఉంటుందని ఖచ్చితంగా చెప్పగలను అని అభిమన్యు అంటున్నారు. దేవర చిత్రంలో కూడా విలన్‌గా మంచి పేరు వచ్చింది. నేను నా రాక్షసి చిత్రంతో తెలుగులో అరంగేట్రం చేసిన ఈ నటుడు, తెరపై అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టాడు. తెలుగు సినిమాలో అన్ని మంచి పాత్రలే చేశారు. ఈ సందర్భంగా ప్రతీ సినిమా తనకు కొత్త సినిమే అని, నిజానికి తన ప్రయాణం ఇప్పుడే మొదలైందని, ఇంకా చాలా దూరం వెళ్లాలని భావిస్తున్నట్లు చెప్పారు. ప్రతీ పాత్ర తనకు ఛాలెంజ్ అని, ఏ పాత్ర చేసినా నటుడిగా తనను తాను నిరూపించు కోవడానికి ప్రయత్నిస్తానని చెప్పారు. నటన అనేది కేవలం రెండు సంవత్సరాల్లో పరిపూర్ణంగా సాధించే విషయం కాదు. నటన ఒక కళ, కొన్నిసార్లు జీవితకాలం సరిపోదు సంపూర్ణంగా చేయడానికి అని తెలిపారు. ఇప్పుడు సినిమా చాలా మారిందని ప్రపంచ సినిమాలను ప్రేక్షకులు చూస్తున్నారని, అందుకే ప్రతీ సారి ఒకేలా చేస్తే కుదరదు అని అభిమన్యు సింగ్ అంటున్నారు. పాత్రకు తగ్గట్లు ఒదిగిపోవడం నేర్చుకున్న నటులే ఎక్కువకాలం ఈ పరిశ్రమలో రాణిస్తారు అని చెప్పారు. ప్రస్తుతం విలన్ పాత్రలో పాటు కొన్ని కీలకమైన పాత్రలు చేస్తున్నట్లు.. ఏ దానికి అదే ప్రత్యేకంగా ఉండేలా చూసుకుంటానని అభిమన్యు సింగ్ చెప్పారు. విలన్‌గా ఎన్ని సార్లు తెరమీద కనిపించినా ప్రేక్షకులకు బోర్ కొట్టకపోవడానికి కారణం ఆయన తీసుకునే జాగ్రత్తలే అని అభిమన్యు సింగ్ వెల్లడించారు.



# జపాన్‌లో తెలుగు మాట్లాడిన అభిమాని..

ప్రస్తుతం మన తెలుగు సినిమా ఖ్యాతి, తెలుగు హీరోల స్థాయి ప్రపంచ దేశాలకు విస్తరించిన సంగతి తెలిసిందే. ఇక మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ తన దేవర సినిమాను జపాన్‌లో భారీ ఎత్తున ప్రమోట్ చేశారు. ఆర్‌ఆర్‌ఆర్ తరువాత అక్కడ మ్యాన్ ఆఫ్ మాసెస్‌కు విపరీతమైన క్రేజ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. అందుకే అక్కడి అభిమానుల్ని అలరించేందుకు దేవరను జపాన్‌లో రిలీజ్ చేశారు. ఈ క్రమంలో అక్కడి మీడియా, అభిమానులతో ఎన్టీఆర్ ముచ్చటించారు. ఈ క్రమంలో ఓ అభిమాని ఎన్టీఆర్ వద్దకు వచ్చి తెలుగులో మాట్లాడారు. జపాన్‌లో ఇలా తెలుగు మాట్లాడటం ఏంటి? అని ఎన్టీఆర్ ఆశ్చర్యపోయారు. దీంతో ఆ ఎమోషనల్ వీడియోనిపంచుకున్నారు. ఆర్‌ఆర్‌ఆర్ చూసిన తర్వాత ఒక జపనీస్ అభిమాని తెలుగు నేర్చుకోవడం ప్రారంభించారట. ఆ అభిమాని గురించి చెబుతూ ఎన్టీఆర్ ఓ పోస్ట్ వేశారు. సిని మా అనేది భాషా సరిహద్దుల్ని చెరిపేస్తుందని, అందరినీ ఏకం చేస్తుందని చెప్పడానికి ఇదొక ఉదాహరణ అన్నారు. 'నేను జపాన్‌కి వచ్చిన ప్పుడల్లా అందమైన జ్ఞాపకాలే గుర్తొస్తాయి. అయితే ఈ సారి మాత్రం కాస్త భిన్నమైన అనుభూతి కలిగింది. ఒక జపనీస్ అభిమాని ఆర్‌ఆర్‌ఆర్ చూసిన తర్వాత తాను తెలుగు నేర్చుకున్నానని చెప్పడం విని నిజంగా నన్ను కదిలించింది. సంస్కృతుల మధ్య వారధిగా ఉండటానికి సినిమా అనేది ఓ శక్తిలా ఉంటుందని చాటి చెప్పారు. సినిమా, భాషల ప్రేమికుడిగా ఒక అభిమానిని భాష నేర్చుకోవడానికి ఆ సినిమా ప్రోత్సహించింది అని చెప్పడం నేను ఎప్పటికీ మర్చిపోలేను. ఇలాంటి వాటి కోసమే మన ఇండియన్ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నామ'ని ఎన్టీఆర్ అన్నారు.



# 'మ్యాడ్ స్క్వేర్' సక్సెస్ మీట్

తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూసిన మ్యాడ్ స్క్వేర్ సినిమా థియేటర్లలో అడుగుపెట్టింది. బ్లాక్ బస్టర్ చిత్రం మ్యాడ్‌కి సీక్వెల్‌గా రూపొందిన మ్యాడ్ స్క్వేర్‌లో నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించారు. కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మించారు. ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ సమర్పకులు. భీమ్స్ సిసిరోలియో పాటలను స్వరపరచగా, తమన్ నేపథ్య సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ మ్యాడ్ స్క్వేర్ చిత్రం, నేడు(మార్చి 28) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వులు పూయిస్తున్న ఈ చిత్రానికి మొదటి షో నుంచే విశేష స్పందన లభిస్తోంది. మొదటి భాగానికి రెట్టింపు వినోదం మ్యాడ్ స్క్వేర్‌లో ఉందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. దీంతో షో షోకి వసూళ్లు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ప్రెస్‌మీట్ నిర్వహించిన చిత్ర బృందం, తమ ఆనందాన్ని పంచుకుంది. చిత్ర సమర్పకులు సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, "మా మ్యాడ్ స్క్వేర్ సినిమా తెలుగు రాష్ట్రాలలో ఉదయం 8 గంటల షోతో మొదలై, సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకుంది. అన్ని షోలు హౌస్ ఫుల్ అవుతున్నాయి. భారీ ఓపెనింగ్స్ వస్తున్నాయి. కొన్ని ఏరియాల్లో మ్యాడ్ క్లోజింగ్ కలెక్షన్స్, మొదటిరోజే మ్యాడ్ స్క్వేర్‌కి వచ్చే



అవకాశముంది. మేము ముందు నుంచి చెబుతున్నట్టు, ప్రేక్షకులను నవ్వించడమే లక్ష్యంగా ఈ సినిమాని రూపొందించాము. ఆ విషయంలో విజయం సాధించాము. ఈ వేసవిలో ప్రేక్షకులు మా సినిమా చూసి బాగా నవ్వుకోవాలని కోరుకుంటున్నాము. కుటుంబ ప్రేక్షకులకు కూడా ఈ సినిమా బాగా నచ్చుతుంది" అన్నారు. నిర్మాత హారిక సూర్యదేవర మాట్లాడుతూ, "మా సినిమాని ఆదరిస్తున్న ప్రేక్షకులకు ముందుగా కృతజ్ఞతలు. మాకష్టానికి తగ్గ ఫలితం దక్కడం చాలా సంతోషంగా ఉంది. కాలేజ్ స్టూడెంట్స్ మాత్రమే కాకుండా, ఫ్యామిలీ ఆడియన్స్ కూడా సినిమాకి వస్తున్నారు. సినిమా చూస్తూ అందరూ నవ్వుతూనే ఉన్నారు. అన్ని థియేటర్లలోనూ ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది అన్నారు. దర్శకుడు కళ్యాణ్ శంకర్ మాట్లాడుతూ, "సీక్వెల్ కదా మొదటిభాగంతో పోలుస్తారనే టెన్షన్‌తోనే థియేటర్‌కి వెళ్ళాము. ప్రేక్షకులంతా ఎంజాయ్‌చేస్తుంటే, దీనికోసమే కదామనం సినిమా తీసింది అనే ఫీలింగ్ వచ్చింది. సంగీత దర్శకులు భీమ్స్‌కి, థమన్‌కి థాంక్స్. ఎడిటర్ నవీన్ నూలి క్రిస్పీరన్ టైంతో సినిమాకి బ్యాక్ బోన్‌గా నిలిచారు. మేము సర్‌ప్రైజ్‌లా దాచిన సునీల్ పాత్రకి మంచి స్పందన.

# 'కర్మణ్యే వాధికారస్తే' టీజర్ లాంచ్


వర్తమాన నేర ప్రపంచంలో జరుగుతున్న ఘటనల ఆధారంగా వైవిధ్యభరితమైన కథాంశంతో తెరకెక్కిన చిత్రం "కర్మణ్యేవాధికారస్తే". ఈ నేర ప్రపంచంలో జరిగే ఉదంతాలను కర్తవ్యమే దైవంగాభావించే ఒక పోలీసు అధికారుల బృందం ఏవిధంగా ఎదుర్కొంది అనేది ఈ చిత్రం యొక్క కథాంశం. అమర్ దీప్ చల్లపల్లి దర్శకత్వం వహించారు. తొలి ప్రయత్నంలోనే తన దర్శకత్వ శైలితో ఆకట్టుకున్నారు. ఉషస్విని ఫిలిమ్స్ పతాకంపై డి ఎస్ ఎస్ దుర్గా ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్. భాస్కర్ సామల సినిమాటోగ్రఫీ అందించారు. గ్యానీ సంగీతం సమకూర్చారు. కథ సంభాషణలు శివకుమార్ పెళ్లూరు అందించారు. శత్రు, బ్రహ్మాజీ, మాస్టర్ మహేంద్రన్ ప్రధాన పాత్రల్లో నటించగా, పృథ్వీ, శివాజీ రాజా, శ్రీ సుధా, బెనర్జీ, అజయ్ రత్నం తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఐరా దయానంద్ రెడ్డి ఈ చిత్రంతో పరిచయమవుతున్నారు. విశాఖ పట్నం, హైదరాబాద్‌లలో చిత్రీకరణ జరుపుకున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రసాద్ ఫిలిం ల్యాబ్, సారధి స్టూడియోస్‌లో నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సన్నద్ధమవుతోంది. తాజాగా ఈ విభిన్నమైన యాక్షన్ ఎంటర్టైనర్ నుంచి టీజర్ విడుదలై ఆద్యంతం ఉత్కంఠభరితంగా నిలిచి చిత్రంపై మరింత ఆసక్తిని రేకెత్తించింది.



నటినటులు: బ్రహ్మాజీ, శత్రు, మాస్టర్ మహేంద్ర, బెనర్జీ, పృథ్వీ, శివాజీ రాజా, అజయ్ రత్నం, శ్రీ సుధా, కృష్ణ భట్ (నూతన పరిచయం). ఇరా దయానంద్(నూతన పరిచయం),అయేషా(నూతన పరిచయం), రెహానా ఖాన్ (నూతన పరిచయం), జయ రావు, బాహు బలి మధు, తదితరులు.

# 'ఆదిత్య 369' రీరిలీజ్ ఫంక్షన్!

1991లో విడుదలై సంచలన విజయాన్ని సాధించిన ఈ సినిమా రీరిలీజ్ సందర్భంగా మార్చి 30, ఉగాది రోజున నందమూరి బాలకృష్ణతో సహా చిత్రంలోని నటీనటులు, సాంకేతిక నిపుణులతో హైదరాబాద్‌లో రీరిలీజ్ ఫంక్షన్ ఏర్పాటు చేశారు శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్. ఈ సందర్భంగా శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ రెండు విభిన్న పాత్రల్లో అలరించి, మా సంస్థకి భారీ విజయాన్ని, చిరస్మరణీయ గుర్తింపుని అందించిన "ఆదిత్య 369" చిత్రాన్ని ఏప్రిల్ 4న రీరిలీజ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఆ సంతోషాన్ని పంచుకోవడానికి మా నటీనటులు, సాంకేతిక నిపుణులు, మీడియా సమక్షంలో ఈ ఉగాదికి రీరిలీజ్ ఫంక్షన్ ఏర్పాటు చేశాము. దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు ఈ సినిమాను తెలుగు చలనచిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా తీర్చిదిద్దారు. చక్కని థియేటర్లు కూడా లభించడంతో వైభవంగా రీ రిలీజ్ చేస్తున్నాం" అన్నారు.



# నయన తార న్యూ లుక్



# 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ' ఫస్ట్ లుక్

మత్తువదలరా, సూపర్ హిట్ సిరీస్ వికటకవిలో తన అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న హీరో నరేష్ అగస్త్య తన నెక్స్ట్ ప్రాజెక్ట్ సైన్ చేశారు విపిన్ దర్శకత్వంలో సునేత్ర ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై ఉమా దేవి కోట నిర్మించిన ఈ మూవీ కంటెంట్‌రిచ్ మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా. కూల్, బ్రీజీ ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా మేకర్స్ ఈ సినిమా టైటిల్‌ను రివిల్ చేశారు. ఈ సినిమాకు మేఘాలు చెప్పిన ప్రేమ కథ అనే ప్లజెంట్ టైటిల్ పెట్టారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో నరేష్ అగస్త్య చీర్ ఫుల్ అవతార్‌లో ఆకట్టుకున్నారు. రబియా ఖటూన్ ఛార్మింగ్‌గా కనిపించింది. వారి మధ్య పొగమంచు కొండ ప్రాంతం, ప్రశాంతమైన నేపథ్యం మధ్య ఉంచబడిన గిటార్ మూవీ మ్యూజిక్ బ్యాక్ డ్రాప్ ని సూచిస్తుంది. ఇది లవ్, డ్రీమ్స్, బ్యూటీఫుల్ కథని తెలియేస్తోంది. సుమన్, ఆమని ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో రాధిక శరత్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ మూవీకి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. మోహన కృష్ణ సినిమాటోగ్రఫీ, జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి, వెటరన్ తోట తరణి ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటర్. మేఘాలు చెప్పిన ప్రేమ కథ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌తో చాలా క్యూరియాసిటీ క్రియేట్ చేసింది. సినిమా షూటింగ్ పూర్తయింది. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలో సినిమా విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్ చేస్తారు. తారాగణం: నరేష్ అగస్త్య, రబియా ఖాతూన్, రాధిక శరత్ కుమార్, తనికెళ్ల భరణి, వెంకటేష్ కాకుమాను, విద్యుల్లేఖ, సుమన్, ఆమని, తులసి, చైల్డ్ ఆర్టిస్ట్ మాస్టర్ కార్తికేయ, మోహన్ రామన్, సాంకేతిక సిబ్బంది: రచన,దర్శకత్వర్: విపిన్, నిర్మాత: ఉమాదేవి కోట, బ్యానర్: సునేత్ర ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, సినిమాటోగ్రాఫర్:మోహనకృష్ణ, సంగీతం:జస్టిన్ ప్రభాకరన్, ఆర్ట్: తోట తరణి, ఎడిటర్:మార్తాండ్ కె వెంకటేష్. పీఆర్వో: వంశీశేఖర్.



# జోరు పెంచిన రితికా నాయక్

సినీరంగంలో స్టార్ డమ్ రావాలంటే ప్రతిభతోపాటు కాసింత అదృష్టం కూడా ఉండాలి. అందం, అభినయంతో వెండితెరపై సందడి చేసిన పలువురు హీరోయిన్ కాలం కలిసిరాక తక్కువ సమయంలోనే ఫెడవుట్ అయిపోతుంటారు. కానీ కొందరికి మాత్రం చాలా కాలం తర్వాత సరైన బ్రేక్ వస్తుంది. ఇప్పుడు ఈ హీరోయిన్ సైతం అలాంటి జాబితాలోకి వస్తుంది. రితిక నాయక్.. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో జోరు మీద దూసుకుపోతున్న హీరోయిన్. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. కానీ ఈ సినిమా తర్వాత అమ్మడుకు అంతగా ఆఫర్స్ రాలేదు. నాని నటించిన హాయ్ నాన్న మూవీలో చిన్న పాత్రనే కానీ ఈ సినిమా తర్వాత అమ్మడుకు అంతగా ఆఫర్స్ రాలేదు. అలాగే మెగా హీరో వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ కాంబోలో రాబోతున్న కొరియన్ డ్యాక్ డ్రాప్ హారర్ కామెడీ మూవీలోనూ ఈ అమ్మడు ఛాన్స్ దక్కించుకున్నట్లు సమాచారం. అలాగే గోపిచంద్ 33వ సినిమాలోనూ ఈ బ్యూటీ కనిపించనుందని టాక్. డైరెక్టర్ సంకల్ప్ రెడ్డి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారట.ఏడో శతాబ్దంలో జరిగిన ఓ యథార్థ సంఘటన ఆధారంగా ఈ సినిమాను రూపొందిస్తున్నారని సమాచారం. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో జోరు మీద దూసుకుపోతుంది హీరోయిన్ రితికా నాయక్. ఇప్పుడిప్పుడే తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ బిజీగా ఉంది. ఈ అమ్మడుకు మరిన్ని ఆఫర్స్ రావడం ఖాయమని తెలుస్తోంది.



# దుర్గమ్మ ఆలయంలో ఉగాది నాడు 9 గంటలకు దర్శనం ప్రారంభం

**ఇంద్రకీలాద్రి, మార్చి 28, ప్రభాత'వార్త'** దుర్గమ్మ వారి ఆలయంలో ఈనెల 30 నుండి ఏప్రిల్ 7 వరకు వసంత నవరాత్రోత్సవాలు నిర్వహిస్తామని ఇఒ కె రామచంద్రమోహన్ శుక్రవారం తెలిపారు. ఉగాది పర్వదినం మార్చి 30న ప్రారంభయ్యే ఈ ఉత్సవాల్లో దుర్గమ్మవారిని వర్ణమయ పుష్పాలతో ప్రత్యేక పుష్పార్చన నిర్వహిస్తామన్నారు. ఈనెల 30న ఉదయం 3 గంటలకు శ్రీ అమ్మవారికి ఉపాలయాలలోని దేవతామూర్తులకు స్నపనాభిషేకం, అలంకారం, అర్చన, నివేదన, హారతి నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఉగాది పర్వదినాన ఉదయం 9 గంటలకు శ్రీ అమ్మవారి దర్శనం ప్రారంభమవుతుందన్నారు. ఉగాది పర్వదినాన (ఒక్కరోజు మాత్రమే) శ్రీ అమ్మవారి ఆర్జిత సేవలు ఉదయం 9 గంటల నుండి జరుగుతాయన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి బ్రహ్మశ్రీ చల్లా శ్రీనివాస శర్మ పంచాంగం శ్రవణం చేస్తారని, మధ్యాహ్నం 4 గంటలకు మండప పూజ, అగ్ని ప్రతిష్టాపన, రుద్ర హోమం (యాగశాలలో), సాయంత్రం 6 గంటలకు వెండి రథోత్సవం ( శ్రీ మల్లిఖార్జున మండపం నుండి ప్రారంభం) జరుగుతాయన్నారు. ఏప్రిల్ 5వ తేదీన చైత్రమాసం శుద్ధ అష్టమి రోజున ఉదయం 6 గంటలకు ఇంద్రకీలాద్రి స్థిత క్షేత్రపాలక హనుమకు, ఘాట్‌రోడ్డు నందు శ్రీ అభయాంజనేయ స్వామివార్లకు అభిషేకం, నాగవల్లీ దళార్చన (తమలపాకు అర్చన), ఏప్రిల్ 6న శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఉదయం 10 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. ఏప్రిల్ 7న ఉదయం 9 గంటలకు పూర్ణాహుతి, ఉదయం 10.30 గంటలకు శ్రీ రాముల వారి పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తామన్నారు. పుష్పార్చన టికట్లు భక్తులు ఆన్‌లైన్లో, దేవస్థానం ఆర్జిత సేవా టికెట్ల కౌంటర్లో పొందవచ్చన్నారు.

- దుర్గమ్మ వారికి ఉగాది పర్వదినాన నృత్యకైంకర్యం:
- సంగీతనాటక అకాడమి పురస్కార గ్రహీతలు నిరుపమ, రాజేంద్ర ల ప్రదర్శన

దుర్గమ్మ వారి ఆలయంలో ఉగాది పర్వదినాన సంగీత నాటక అకాడమి పురస్కార గ్రహీతలు నిరుపమ, రాజేంద్ర ప్రదర్శించే రెండు నృత్య సంప్రదాయాల అద్వితీయ నృత్యకైంకర్యం వుంటుందని ఈఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. దేశవ్యాప్తంగా వున్న దక్షిణోత్తరం (దక్షిణం, ఉత్తరం మేలు కలయిక)పలు నృత్య సంప్రదాయాలను అందులో లబ్ధప్రతిష్టులైన కళాకారులతో ప్రదర్శించడమే భారతీయ సంస్కృతికి, సనాతన ధర్మమునకు మూలాధారాలను ఆయా నృత్య కైంకర్యములను రక్షించడం కర్తవ్యంగా నృత్య కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ఇఓ వివరించారు.

- నిత్యాన్నదాన పథకానికి విరాళం:

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన కెవిఆర్ చౌదరి రు.1లక్ష విరాళాన్ని కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం ఆలయాధికారులకు అందించారు. అలాగే బెంగుళూరుకు చెందిన పి లక్ష్మి నారాయణ రు.1లక్ష పదివేల విరాళాన్ని నిత్యాన్నదాన ప థకానికి విరాళంగా అందించారు. ఆయా దాతలకు, వారి కుటుంబసభ్యులకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి శేషవస్త్రం, మెమొంటో, ప్రసాదాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

- వీల్‌చైర్లు అందించిన పంజాబ్ నేషనల్‌బ్యాంక్:

శుక్రవారం దుర్గమ్మ వారి ఆలయానికి పంజాబ్ నేషనల్ బ్యాంక్ అధికారులు వీల్‌చైర్లను డిప్యూటి ఇఓ ఎం రత్నరాజుకు అందించారు. వారికి దుర్గమ్మ వారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మవారికి శుక్రవారం కళావేదికపై జరిగిన భరతనాట్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. తిరుపతికి చెందిన శ్రీ సాయి నటరాజ ఆర్ట్స్ అకాడమికి చెందిన నృత్యాచార్య శరత్‌చంద్ర నేతృత్వంలో 20 మంది శిష్యబృందం పలు నృత్యరీతులతో ఆహుతులను ఆకట్టుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు.



వీల్‌చైర్లు అందిస్తున్న పంజాబ్‌నేషనల్‌బ్యాంకు అధికారులు

# ఎమ్మెల్యే కొలికపూడి వ్యవహారంపై తెలుగుదేశం పార్టీ సీరియస్.. నివేదిక కోరిన అధిష్ఠానం..

**విజయవాడ మార్చి 28 ప్రభాతవార్తప్రతినిధి:** తిరువూరు తెలుగుదేశం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్‌పై పార్టీ అధిష్ఠానం సీరియస్ అయ్యింది. కొలికపూడి వ్యవహారంపై అధిష్ఠానం నివేదిక కోరింది. ఎంపీ, జిల్లా అధ్యక్షుడు, సమన్వయకర్త కలిసి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. తిరువూరులో గత 10 నెలలుగా జరిగిన ఘటనలపై పూర్తి నివేదిక ఇవ్వాలని తెలిసింది. అందరినీ కలుపుకొని వెళ్లాలని చెప్పినా ఎమ్మెల్యే తీరులో ఏమాత్రం మార్పు రాలేదని, బహిరంగ విమర్శలకు తావివ్వొద్దని చెప్పినా ధోరణి మార్చుకోలేదని అధిష్ఠానం అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. పార్టీ నేత రమేష్‌రెడ్డిపై చర్యలు తీసుకోకుంటే 2 రోజుల్లో రాజీనామా చేస్తానని కొలికపూడి పేర్కొన్నారు.కొలికలపూలిపై రాయడానికి సైతం వీలులేని అంశాలకు సంబంధించి ఫిర్యాదులున్నాయని,గతంలో ఆయన జర్నలిస్టులపై ఒక మహిళ పట్ల అనుచితంగా వ్యవహరించారనే అభియోగాలున్నాయి.అంతేకాకుండా ఆయన ఎస్సీ సామాజికవర్గాలో వర్గీకరణ అనంతర పరిణామాలు రెచ్చగొట్టే రీతిలో ప్రసంగించారంటున్నారు.నిజానికి అమరావతి ఉద్యమ సందర్భంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై విరుచుకుని పడ్డారు.అదే సందర్భంలో ఆయన పార్టీ మహిళా కార్యకర్తలపై అనుచితంగా వ్యవహరించారనే అభియోగాలు తీవ్రంగా వచ్చాయి.ఆ కారణంగానే ఆయన తిరువూరు ఎస్సీల్లోని మేజార్టీ సామాజిక వర్గానికి చెందిన వారిని కాదని,మాజీ మంత్రులను పక్కప పెట్టి సీటు ఇచ్చారు.టీడీపీ కూటమి వేవ్‌లో ఆయన ఆశ్చర్యంగా గెలిచారు.ఈ క్రమంలో పార్టీ సీనియర్ నేత రమేష్‌రెడ్డిని అనేక ఆరోపణలు చేసారు.48 గంటల్లో రమేష్‌పై చర్యలు తీసుకోకుంటే పదవికి రాజీనామ చేస్తానని హెచ్చరించారు .

# రాష్ట్రంలోని13 కొత్త జిల్లాల్లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీల నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని 13 నూతన జిల్లాల్లో ఏర్పాటు చేయబోయే చైల్డ్ వెల్ఫేర్ కమిటీలలో ఛైర్ పర్సన్లు, మెంబర్లు, జువైనల్ జస్టిస్ బోర్డులలో (బాలల న్యాయ మండలులలో) సోషల్ వర్కర్ మెంబర్లుగా సేవలు అందించుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తునట్లు బాలల సంక్షేమము, సంస్కరణల సేవలు మరియు వీధి బాలల సంక్షేమ శాఖ సంచాలకులు ఎం. వేణుగోపాల్ రెడ్డి ఐఏఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను నిర్దేశిత ప్రొఫార్మాలో వారి అర్హత ధృవీకరణ పత్రాల నకళ్ళతో పాటు 9 ఏప్రిల్ 2025 లోపు విజయవాడలోని ఈ శాఖ డైరక్టర్ కార్యాలయానికి పంపాలన్నారు. విద్యార్హతలు, అనుభవము, ఎంపిక విధానం, ఇతర వివరాలకు సంబంధిత వెబ్ సైట్ ను సందర్శించాల్సిందిగా సూచించారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్ పోస్టుల ద్వారా మాత్రమే పంపాలని, ఈ మెయిల్స్ ద్వారా పంపిన దరఖాస్తులు లేదా అసంపూర్తి దరఖాస్తులు అంగీకరింపబడవన్నారు.

# ఐఅండ్ పి ఆర్ మాజీ కమిషనర్ విజయకుమార్‌కు మళ్లీ నోటీసులు

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కొన్ని ప్రచురణ,ప్రసార మాధ్యమాలుకు సొమ్ముదోచిపెట్టిన కేసులో ఐ అండ్ పీఆర్ మాజీ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్ రెడ్డికి ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేశారు. అయితే ఈసారి నోటీసులో విచిత్రాలు బయటపడ్డాయి. ఏప్రిల్ 2న గుంటూరు ఏసీబీ ప్రాంతీయ కార్యాలయంలో విచారణకు రావాలని ఆదేశాలు జారీ చేశారు ఏసీబీ అధికారులు. ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్‌లో ప్రస్తుత దశలో మిమ్మల్ని అరెస్ట్ చేయబోమని నోటీసులో పేర్కొంది. 2024 నవంబర్ 14న అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 7 ప్రకారం నమోదైన కేసులో విచారణకు రావాలని ఆదేశాలు జారీ చేసింది. కేసు విచారణ సందర్భంగా అవసరమైన డాక్యుమెంట్లు అన్ని తీసుకురావాలని తెలిపింది. ఈసారి విచారణకు రాని పక్షంలో బీఎన్ఎస్ఎస్‌లో సెక్షన్ 35 (6) కింద అరెస్ట్ చేస్తామని ఏసీబీ పేర్కొంది. అయితే విజయ్‌ను అరెస్ట్ చేయబోమంటూ నోటీసులో ఏసీబీ చేర్చిన అంశంపై హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదులు, న్యాయవాదులు, తెలుగుదేశం పార్టీ వర్గాలు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. గతంలో విచారణకు హాజరుకావాలి అని ఏసీబీ నోటీసులు ఇవ్వగా.. తనకు తీరిక లేదని విజయకుమార్ రెడ్డి దుమ్మా కొట్టినట్లు ఆరోపణలున్నాయి. జగన్ మీడియాతో పాటు, బ్లూ మీడియాకు నిబంధనలు ఉల్లంఘించి వందల కోట్లు ప్రకటన రూపంలో దోచిపెట్టిన విజయ్ కుమార్‌కు ఇదివరకే ఏసీబీ నోటీసులు ఇచ్చింది. కొందరు మీడియా వ్యక్తులకు వారు ఏ పత్రికా,ప్రచురణ సంస్థో తెలియకుండా రూ.లక్షలు విలువ చేసే వస్తువుల ఇచ్చినట్లు అభియోగాలున్నారు.కొన్ని ఛానల్ యాంకర్స్ ఆయన పదుగురి పాత్రికేయుల ముందు ఏక వచనంతో పిలుస్తూ హావా సాగించారనే ఘటనపై ఆరోపణలున్నాయి.అటువంటి వారికి ప్రభుత్వం పేరిట ప్రత్యేక గిఫ్టులు ఇవ్వడం చర్చాంశంగా మారాయి.ప్రస్తుతం వారికి ఐఅండ్‌పీఆర్ శాఖ పక్కన పెట్టింది.ఆయన ఆదేశాల మేరకు అటువంటి వారికి గ్రోసరీ పంపారంటున్నారు.ఈ ఆరోపణల నేపథ్యంతో తుమ్మా విజయకుమార్ రెడ్డిన విచారణకు రావాల్సిందిగా సీబీఐ నోటీసుల్లో పేర్కొంది. ఆయన అందుబాటులో లేకపోవడంతో మెయిల్‌తో పాటు హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి కూడా ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఏసీబీ విచారణకు మాజీ కమిషనర్ దుమ్మా కొట్టారు. తాను బిజీగా ఉన్నానని.. వీలు చూసుకుని వస్తానంటూ సమాధానమిచ్చారు. అంతేకాకుండా విజయ్‌కుమార్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. తొలిసారి నోటీసులకు విజయ్‌కుమార్ హాజరుకాకపోవడంతో ఏసీబీ మరోసారి ఆయనకు నోటీసులు జారీ చేసింది. పైగా అరెస్ట్ చేయమంటూ కూడా నోటీసులో ఏసీబీ పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది.

గత ప్రభుత్వ హయాంలో జగన్ సొంత మీడియాతో పాటు అనుకూల మీడియాకు కూడా ప్రభుత్వ ప్రకటనల రూపంలో వందల కోట్లు దోచిపెట్టారు విజయ్ కుమార్.

దీనిపై దృష్టిసారించిన కూటమి ప్రభుత్వం .. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశాలు జారీ చేసింది. విజిలెన్స్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే బాధ్యతను ఏసీబీకి అప్పగించింది. దీంతో ఏసీబీ అధికారులు విజయ్‌కుమార్‌పై గుంటూరులో కేసు నమోదు చేయడమే కాకుండా విచారణకు రావాల్సిందిగా నోటీసులు జారీ చేశారు.

అయితే తొలిసారి నోటీసులకు తనకు తీరిక లేదంటూ సమాధానమిచ్చిన విజయ్‌కుమార్.. ఇప్పుడు ఇచ్చిన నోటీసులకు ఎలా స్పందిస్తారు.. విచారణకు హాజరవుతారా లేదా అనేది ఉత్కంఠంగా మారింది.

# రాష్ట్రంలో మరమ్మతులు చేయడానికి వీల్లేని రహదారుల అభివృద్ధికి రూ. 600 కోట్లు కేటాయింపులు : మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:**ముఖ్యమంత్రి సూచనల మేరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో మెరుగైన రహదారులే లక్ష్యంగా నిధులు కేటాయింపులు చేసామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.ఆయన మంత్రిత్వశాఖ విడుదల చేసిన సమాచార పత్రికలో జిల్లా ప్రధాన రహదారులు , రాష్ట్ర హైవేలు పథకం కింద రోడ్లు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించామన్నారు.ఈ క్రమంలో ఇప్పటికే రూ. 861 కోట్లతో దాదాపు 20 వేల కి.మీ రోడ్లను గుంతల రహితంగా నిర్ణీత కాల వ్యవధిలో తీర్చిదిద్దాం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ప్రజలకు మెరుగైన రహదారులను అందించాలనే సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారి ఆధ్వర్యంలో రోడ్ల అభివృద్ధిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం ఇప్పటికే రూ. 861 కోట్లతో దాదాపు 20 వేల కి.మీ రోడ్లను గుంతల రహితంగా నిర్ణీత కాల వ్యవధిలో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రస్తుతం గుంతలు పూడ్చడానికి వీలులేని విధంగా పూర్తిగా ధ్వంసమైన రాష్ట్ర హైవేలు, జిల్లా ప్రధాన రహదారులను తిరిగి పునర్ నిర్మించేందుకు నిధులు కేటాయించాలనే ప్రతిపాదనలు స్థానికంగా ఆయా నియోజకవర్గాల నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నుంచి పెద్ద ఎత్తున రావడం జరుగుతుందన్నారు.. ఈ క్రమంలో సీ కేటగిరీ (బాగా దారుణంగా దెబ్బ తిన్న రోడ్లు) కింద ఈ రోడ్లను అభివృద్ధి చేసేందుకు రూ. 600 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు.ఇందులో భాగంగా జిల్లా ప్రధాన రహదారుల కు సంబంధించి 64 నియోజకవర్గాల్లో 86 పనులను చేపట్టి, రూ. 200 కోట్ల వ్యయంతో 536 కి.మీ మేర రోడ్లను అభివృద్ధి చేయనున్నామన్నారు. రాష్ట్ర హైవేలకు సంబంధించి 99 నియోజకవర్గాల్లో 139 పనులను చేపట్టి, రూ. 400 కోట్ల వ్యయంతో 896.41 కి.మీ మేర రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. మొత్తంగా 225 పనులను చేపట్టి, రూ. 600 కోట్ల వ్యయంతో 1432.41 కి.మీ మేర రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలియజేశారు.

# ఎస్వీయూ బడ్జెట్‌లో... అంశాలకు ఆమోద ముద్ర

**తిరుపతి విద్య, మార్చి 28 ప్రభాతవార్త :** ఎస్వీయూ వీసీ సిహెచ్ అప్పారావు అధ్యక్షతన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. అంతకముందు వర్సిటీ ఆర్థిక కమిటీ సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలకు ఈసీ ఆమోద ముద్ర పడింది. ఇందులో ప్రధానంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి చెందిన సాధారణ బడ్జెట్‌కు సంబంధించిన జీతభత్యాలు పెన్షన్లకు సంబంధించి రూ. 226 కోట్ల రూపాయలు అనుమతులు,వర్సిటీలో ప్రతిష్టాత్మక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమం రూసాకు చెందిన రూ.100 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలలో రెండవ స్టేజ్ నిధుల కేటాయింపుకు అనుమతులు మంజూరు చేశారు. అదేవిధంగా వర్సిటీలో ఫార్మసీ కళాశాలలో నిర్మాణం, కొన్ని అత్యవసర ఇంజనీరింగ్ పనులకు అనుమతులు మంజూరు,పరీక్ష పేపర్ల మూల్యాంకనం రెమ్యూనరేషన్ పెంపుపై అనుమతులు మంజూరుకు ఈసీ ఆమోదం తెలిపింది. దీంతో పాటు కళాశాలలకు సాధారణంగా మంజూరు చేసే అఫిలియేషన్లకు ఆమోదం తెలిపారు.ఈ సమావేశంలో కౌన్సిల్ కార్యదర్శి,రిజిస్ట్రార్ భూపతి నాయుడు, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి తరపున ప్రభుత్వ కళాశాల డైరెక్టర్ భరత్ గుప్తా, ఆప్సీ చైర్మన్ ఆచార్య మధు మూర్తి,రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ సంయుక్త కార్యదర్శి అల్లాడ గౌతమ్,ఈసీ సభ్యులు ఆచార్య జి పద్మనాభం రెడ్డి,సుగుణ రెడ్డి,సీకామ్ అధినేత డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి, ఆచార్య కే సుమకిరణ్, డాక్టర్ కె.మంజుల,డాక్టర్ మొహిద్దిన్ భాష,డాక్టర్ సంధ్యారాణి, నారాయణబాబు,జ్యోతి, పాల్గొన్నారు.

# 11 ఏళ్ల టెక్ పిడుగు అఖిల్‌ను అభినందించిన మంత్రి లోకేశ్



**విజయవాడ మార్చి 28 ప్రభాతవార్త ప్రతినిది:** యూకేలో విద్యను అభ్యసిస్తున్న అఖిల్ చిన్న వయసు నుంచే టెక్నాలజీ రంగంలో అద్భుత ప్రతిభ కనబరుస్తున్నాడు. మైక్రోసాఫ్ట్ ధ్రువీకరించిన అజ్యూర్, డేటా సెక్యూరిటీతోపాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫౌండేషన్ కోర్సుల్లో సర్టిఫికెట్లు పొందాడు. యూకే నిర్వహించిన పలు టెక్ సమిట్‌లలో పాల్గొన్నాడు. అమరావతిలో జరగనున్న సమాచార. సాంకేతికాభివృద్ధిలో భాగస్వామి అయ్యేందుకు అఖిల్ ఆసక్తి చూపించడంతో గతంలో మంత్రి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అఖిల్‌ను కలిశారు. టెక్నాలజీలో అద్భుత ప్రతిభ కనబరుస్తున్న ఆ చిన్నారిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.యూకేలో నిర్వహించిన పలు టెక్ సమ్మిట్‌లలో చిన్నారి పాల్గొన్నారు. అమరావతిలో జరుగనున్న సమాచార, సాంకేతిక అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు అఖిల్ ఆసక్తి కనబర్చడంతో త్వరలోనే కలుస్తానని గతంలో మంత్రి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అఖిల్‌ను కలిసిన మంత్రి.. టెక్నాలజీలో అద్భుత ప్రతిభను కనబరుస్తున్నందుకు చిన్నారిని అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

# సజ్జలకు ఆయన కుమారుడికి ముందస్తు బెయిల్...

**విజయవాడ మార్చి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు, దూషణలపై అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీసులు నమోదు చేసిన కేసులో వైకాంగ్రెస్‌పార్టీ నేత, రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆయన కుమారుడు భార్గవరెడ్డికి హైకోర్టు ముందస్తు బెయిలు మంజూరు చేసింది. దర్యాప్తునకు సహకరించాలని స్పష్టంచేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి గురువారం ఈ మేరకు తీర్పు ఇచ్చారు. సజ్జల రామకృష్ణారెడ్డి ఇచ్చిన స్క్రిప్ట్ ఆధారంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాన్, వారి కుటుంబ సభ్యులు, ఓ సామాజిక వర్గంపై తాను ప్రెస్‌మీట్‌లో, సామాజిక మాధ్యమాల్లో బూతులు తిట్టడం, విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడానని నటుడు పోసాని కృష్ణమురళి నేరాన్ని అంగీకరిస్తూ పోలీసులకు వాంగ్మూలం ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో సజ్జల రామకృష్ణారెడ్డి, వైకాపా సోషల్ మీడియా అప్పటి కన్వీనర్ భార్గవరెడ్డి ముందస్తు బెయిలు కోసంహైకోర్టును ఆశ్రయించారు. గురువారం జరిగిన విచారణలో పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు.

# రామగిరి, గాండ్లపెంట ఎంపిపి ఎన్నికలు వాయిదా

**అనంతపురం, మార్చి 28 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయి జిల్లాలో రామగిరి, గాండ్ల పెంట ఎంపిపి ఎన్నికలు శుక్రవారం కూడా వాయిదా పడ్డాయి. వైసిపి ఎంపిటిసిలు అందరూ సమయానికి రాకపోవడం కోరం లేకపోవడంతో అధికారులు ఎన్నికలను వాయిదా వేశారు. మళ్లీ ఎలక్షన్ కమిషన్ అనుమతి ఇచ్చినప్పుడే ఎన్నికలు జరుగుతాయి. మండల ప్రజాపరిషత్ ఎంపిపి ఉప ఎన్నికల మళ్లీ వాయిదా పడింది. 12 గంటల్లోగా హాజరు కావాల్సిన సభ్యులు నలుగురు మాత్రమే హాజరు కావడంతో కోరంలేక వాయిదా పడింది. ఉదయం వైసిపికి చెందిన ఎంపిటిసి సభ్యులు హాజరవుతారా కారా అంటూ పోలీసులు, ప్రజలు ఉత్కంఠతో ఎదురుచూశారు. 12 గంటలు కావస్తున్నా వారు హాజరు కాలేదు. తాము రామేశ్వరంలో ఉన్నామని ఎంపిపి ఉప ఎన్నికకు రాలేకపోతున్నామని ఎంపిటిసిల వీడియోలు హల్‌ఛల్ చేశాయి. ఈ వీడియోలు రావడంతో టిడిపి నాయకులు, పోలీసులు వైసిపి ఎంపిటిసిలు ఇక రారంటూ తెలిసిపోయింది. అయితే ఎన్నికల అధికారి 12 గంటలు సమయం దాటేంత వరకు ఉండి ఆయన మాట్లాడుతూ.. ఎంపిటిసి సభ్యులు పూర్తిగా హాజరు కాకపోవడం కోరం లేదని ఎంపిపి ఉప ఎన్నికను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. తాము రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు, జడ్పి సిఈఓకు ఎంపిపి ఉప ఎన్నికల వాయిదా జాబితాను పంపనున్నట్లు తెలిపారు. ఎన్నిక వాయిదా పడిందని తెలపడంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు బాణాసంచాలు కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. సభ్యుల బలం ఉండి వారు రాలేకపోయారన్నారు. టిడిపి నాయకులు రామ్మూర్తి నాయుడు, సుధాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి చూసి వైసిపి సభ్యులు టిడిపికి ఆకర్షితులయ్యారన్నారు. వారి వద్ద ఉన్న ఐదు మంది సభ్యులలో తమవైపు వస్తారన్న అనుమానంతో వారిని ఎన్నికకు హాజరు కాకుండా చేశారన్నారు. మాజీ ఎమ్మెల్యేప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉండి చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. పేరూరు డ్యాం గేట్లు విరగట్టి వాటి మరమ్మత్తులు కూడా చేయించలేదన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత పేరూరు డ్యాం అభివృద్ధికి నిధులు తీసుకువచ్చి మరమ్మత్తులు చేపట్టారని,గ్రామాలలో రోడ్డు, అభివృద్ధిని చూసి ఎంపిటిసి సభ్యులే టిడిపికి ఆకర్షితులయ్యారన్నారు. ప్రకాష్‌రెడ్డి చేత కాని వ్యక్తి అని అందుకే ఆయన సభ్యులను ఎన్నికకు దూరంగా తీసుకెళ్లారని ఆరోపించారు. కాగా ఎన్నిక సమయంలో ధర్మవరం డిఎస్పీ హేమంత్‌కుమార్, రామగిరి సిఐ శ్రీధర్, ఎస్ఐ సుధాకర్‌యాదవ్, పర్యవేక్షణలో పటిష్టబందోబస్తు నిర్వహించారు.

# ఇంజినీర్లు వారంలో నాలుగు రోజులు క్షేత్రస్థాయిలో ఉండాలి



## మిషన్ భగీరథ కార్యాలయంలో పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవికాలాన్ని దృష్టిలో ఉంచకుని అధికారులు వారంలో 4 రోజులు క్షేత్ర స్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నివేదికలను అందచేయాలని పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఎర్ర మంజిల్ లోని మిషన్ భగీరథ కార్యాలయంలో సిఈ,ఎస్ఈ,ఈఈ,డిఇలతో మంత్రి సీతక్క జిల్లాల వారీగా తాగు నీటి సరఫరా పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ.. ఒక మండాలాన్ని యూనిట్‌గా తీసుకుని ఎంపిడివో, ఇంట్రా ఏఈ,గ్రిడ్‌ళ ఏఈ, మండల స్పెషల్ ఆఫీసర్లతో కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కమిటీలు ఎక్కడా తాగు నీటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. వరుసగా పండగలు వస్తున్న నేపథ్యంలో ప్రజలంతా ఊర్లలోనే ఉంటారని,మూడు రోజుల పాటు తాగు నీటి సరఫరాకు ఇబ్బందులు రావద్దుఅత్యవసర పరిస్థితుల్లో వినియోగన్నుకునే విధంగా ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయిస్తున్నట్లు తెలిపారు.పంచాయతీరాజ్ రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లు, ఎలక్ట్రిసిటీ పనుల వల్ల ఎక్కడెక్కడ మిషన్ భగీరథ పైపులు దెబ్బతింటున్నాయని,దీంతో అక్కడక్కడ తాత్కాలికంగా కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. జిల్లా కలెక్టర్లతో, వర్క్ ఇన్స్పెక్టర్లతో సమన్వయం చేసుకొని అభివృద్ధి పనుల సందర్భంగా మిషన్ భగీరథ పైపులు డ్యామేజ్ కాకుండా చూసుకోవాలన్నారు.ఏదైనా ఆవాసాల్లో నీటి సరఫరా లో ఏదైనా సమస్యలు తలెత్తితే.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలన్నారు. స్థానికంగా నీటి వనరులు అందుబాటులో ఉన్నచోట బోర్ వెల్స్ ను హైర్ చేసుకోవాలన్నారు.గత పది సంవత్సరాల్లో వేల సంఖ్యలో బోర్లను పట్టించుకోలేదు మేము వాటన్నిటిని మరమత్తులు చేసారు.

# కేంద్ర నిధుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పోరాటం చేయాలి

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పోరాటం చేయాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు సూచించారు. ఈసారి జరిగిన అసెంబ్లీ సమావేశాలను చాలా బాగా నిర్వహించారని.. టూరిజంపై తాను మాట్లాడిన వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని హిమాయత్ నగర్‌లో ఉన్న పార్టీ రాష్ట్ర కార్యాలయం మగ్ధూంభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాగం హేమంత్, ప్రధాన కార్యదర్శి పశ్య పద్మలతో కలిసి సాంబశివరావు మాట్లాడారు. ఉత్తర్‌ప్రదేశ్‌కు 15 శాతం వాటా ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం.. తెలంగాణ రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన నిధులను విడుదల చేయడంలేదని కూనంనేని విమర్శించారు. రాష్ట్రానికి రావాల్సిన వాటా నిధులు కేంద్రం ఇవ్వాల్సిందేనని, కేంద్రం ఇవ్వకపోతే అందరం కలిసి పోరాటం చేద్దామ న్నారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలు చాలా బాగా నిర్వహించారని ప్రభు త్వాన్ని కూనంనేని అభి నందించారు. కేంద్రం నుంచి రావల్సిన బకాయి లు రూ.25 వేల కోట్లు ఉన్నాయని, జిడిపి రూ పంలో ఎక్కువ పోతుం దని, ఈ అంశాలపై చర్చ జరగకుండా ఎవరు ఎంత తిన్నారనే అంశంపైనే చర్చ జరిగిందని అన్నారు. ఇది పేదలకు అనుకూలమైన బడ్జెట్ కాదని.. ప్రభుత్వం జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని సాంబ శివరావు హెచ్చరించారు. పెన్షన్‌ను రూ.2 వేల నుంచి రూ.4 వేలు, మహిళలకు రూ.2500, ఆడపిల్లలకు తులం బంగారం ఈ హామీలను నెరవేర్చాలన్నారు. బడ్జెట్ పెట్టిన దాంట్లో పూర్తి స్థాయిలో ఖర్చు చేసి.. అన్ని అమలు చేసేవిధంగా చూడాలన్నారు. జర్నలిస్టులకు పేదల కేటగిరిలో సంక్షేమ పథకాలు అమలు చేయాలని సాంబశివ రావు అన్నారు. జర్నలిస్టులు అసంఘటిత రంగంలోనే ఉన్నారని అన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో ఎసిబికి పట్టుబడిన వైద్యశాఖ అధికారి

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లాలో వైద్య శాఖ అధికారి ఒకరు 30 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడ్డారు. శుక్రవారం ఉదయం జరిగిన ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపింది. ఆదిలాబాద్ జిల్లా ఎక్స్‌టెన్షన్ మెడికల్ ఆఫీసర్, మీడియా ఆఫీసర్‌గా వున్న మాచర్ల పోశెట్టి రవి శంకర్‌పై అవినీతి ఆరోపణలకు సంబంధించి ఎసిబికి అనేక ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో ఎసిబి అధికారులు ఆయనపై నిఘా వుంచారు. ఇదే సమయంలో జిల్లాలోని గుడిహత్నూరు మండలం మన్నూరులో ఓ మెడికల్ షాప్ యజమాని వైద్యుల సిఫార్సు లేకుండా ఓ మహిళకు అబార్షన్ మందులు విక్రయించడంతో ఆ దు కాణాన్ని ఎక్స్‌టెన్షన్ మెడికల్ ఆఫీసర్ రవి శంకర్ మూసి వేయించారు. ఈ దుకాణం తిరిగి తెరవాలంటే 50 వేల రూపాయలు లంచం ఇవ్వాలని రవి శంకర్ మెడికల్ షాప్ యజమానిని డిమాండ్ చేశారు. బాధితుడి విజ్ఞప్తి మేరకు చివరకు 30 వేల రూపాయలకు రవి శంకర్ అంగీకరించాడు. దీనిపై బాధితుడు ఎసిబిని ఆశ్రయించగా ఎసిబి అధికారులు పక్కాగా వ్యవహరించి శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో జిల్లా వైద్య శాఖ కార్యాలయంలో మారు వేషంలో లుంగీలు ధరించి వెళ్లారు. బాధితుడి నుంచి రవిశంకర్ 30 వేల రూపాయలు తీసుకుంటుండగా మారువేషంలో వున్న ఎసిబి డిఎస్‌పి విజయ్ కుమార్, ఇన్‌స్పెక్టర్ కిరణ్ తమ బృందంతో ఒక్కసా రిగా దాడిచేసి రవిశంకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతని వద్ద వున్న 30 వేల రూపాయల లంచం డబ్బులను జప్తు చేశారు. నిందితుడిని అరెస్టు చేసి ఎసిబి కార్యాలయానికి తరలించారు. దీని తరువాత జిల్లా వైద్య శాఖ కార్యాలయంలో, రవి శంకర్ ఇంట్లోనూ ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించి పలు పత్రాలను జప్తు చేశారు. నిందితుడిని శనివారం కరీంనగర్ కోర్టులో హాజరు పరిచి జైలుకు తరలించనున్నారు.

# 66 మంది గల్ఫ్ మృతుల వారసులకు రూ.3.3 కోట్లు ఎక్స్ గ్రేషియా విడుదల

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు 66 మంది గల్ఫ్ మృతుల వారసులకు రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం శుక్రవారం రూ.3 కోట్ల 30 లక్షల ఎక్స్ గ్రేషియాను వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేశారని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఒక ప్రకటనలో తెలిపారు. సిఎం సూచన మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఆర్థిక, ప్రణాళిక) కె. రామకృష్ణారావుతో సమన్వయము చేసి నిధులు విడుదల చేయించానని అనిల్ తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో 28 మంది, జగిత్యాల 19, కామారెడ్డి 9, నిర్మల్ 7, మెదక్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలలో ఒక్కొక్కటి చొప్పున 66 మంది ఖాతాల్లో డబ్బులు జమ అయినట్లు తెలిపారు. గతంలో 103 మందికి రూ.5 కోట్ల 15 లక్షలు విడుదల చేసినట్లు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 169 మందికి రూ.8 కోట్ల 45 లక్షలు చెల్లింపు జరిగినట్లు ఆయన పేర్కొన్నారు.

# ఐపిఎల్‌లో బ్యాటింగ్ దూకుడు



## 4 బంతుల్లో బౌండరీలు

## ఒక్కో ఓవర్లలో 20 కంటే మించి రన్స్

## గత సీజన్ కంటే మించిన రికార్డులు

**న్యూఢిల్లీ:** గత ఐపిఎల్‌లో కనిపించిన అద్భుత రికార్డులు, ఉత్కంఠ మ్యాచ్‌లు ఈ కొత్త సీజన్ లోనూ దానికి మించిన నమోదవుతున్నాయి. ప్రస్తుత సీజన్‌లోని మొదటి 5-6 మ్యాచ్‌లలో ఇది నిజమని నిరూపితమైంది. ఈ 2025 ఐపిఎల్‌లో, గత సీజన్ కంటే తక్కువ బంతుల్లో సిక్సర్లు, ఫోర్ల మెత మోగుతోంది. దీంతో పాటు, పవర్‌ప్లేలో రన్ రేట్ కూడా టోర్నమెంట్ చరిత్రలో అత్యధికంగా మారింది. కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య మ్యాచ్‌తో ఐపిఎల్ ప్రారంభమైంది. బెంగళూరు జట్టు 175 పరుగుల లక్ష్యాన్ని కేవలం 98 బంతుల్లోనే ఛేదించింది. ఈ మ్యాచ్‌లో 15 సిక్సర్లు, 39 ఫోర్లు వచ్చాయి. ఈ సీజన్‌లో రెండో మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 286 పరుగులుచేసింది. ఇదిటోర్నమెంట్ చరిత్రలో రెండవ అత్యధిక స్కోరు. ఇషాన్ కిషన్ కేవలం 45 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ కూడా 240కి పైగా పరుగులు చేసింది. ప్రతి 4 బంతులకు ఓ బౌండరీ, ప్రతి 10 బంతు లకు సిక్స్ టోర్నీ రికార్డుల మోత మోగుతుం డటంతో, గత ఏడాది కంటే బ్యాట్స్‌మెన్‌కు మరింత మెరుగ్గా ఉందని వెల్లడవుతోంది. ఐపీఎల్ 2024, 2025 మొదటి 5 మ్యాచ్‌లను పోల్చి చూస్తే, ఈ సంవత్సరం దాదాపు ప్రతి నాల్గవ బంతి బౌండరీని తాకుతోంది. గత సీజన్‌లో ప్రతి 5.3 బంతులకు ఒక బౌండరీ కొట్టగా, ఈ ఏడాది అది ప్రతి 3.9 బంతులకు ఒక బౌండరీగా మారిందని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అలాగే ఈసారి ప్రతి 9.7 బంతులకు ఒక సిక్సర్ కొడుతున్నారు. అయితే 2024లో ప్రతి 13.7 బంతులకు ఒక సిక్సర్ బాదేస్తున్నారు. గత సీజన్‌లో 5వ మ్యాచ్ వరకు 87 సిక్సర్లు కొట్టగా, ప్రస్తుత ఐపిఎల్‌లో అదే సమయానికి ఈ సంఖ్య 119 సిక్సర్లకు చేరుకుంది. మరోపక్క 2024లో 136 ఫోర్లు కొట్టగా, ఈసారి 146 ఫోర్లుకొట్టబడ్డాయి. అలాగే పవర్‌ప్లేలో అద్భుతమైన బ్యాటింగే కాకుండా, రన్ రేట్ కూడా చాలా పెరిగింది. ముఖ్యంగా మొదటి 6 ఓవర్లలో అంటే పవర్ ప్లేలో రన్ రేట్‌లో విపరీతమైన పెరుగుదల కనిపించింది. గత సీజన్ మొదటి 5 మ్యాచ్‌ల్లో పవర్ ప్లే సగటు రన్ రేట్ 8.76గా ఉంది. కానీ ఈసారి అది నేరుగా 11.35కి పెరిగింది. దీంతో ఈసారి బ్యాట్స్‌మెన్స్ మరింత దూకుడుగా వ్యవహరిస్తుండటంతో, బౌలర్లకు మార్గం చాలా కష్టంగా మారుతోందనేది అర్థమవుతోంది. ఇక మిడిల్ ఓవర్లలో కూడా రన్ రేట్ 7 నుంచి 16కి పెరిగింది. గత సీజన్‌లో ఇది 8.25గా ఉండేది. కానీ, ఇప్పుడు అది ఓవర్‌కు 9.64 పరుగులుగా మారింది.

కాగా ఇప్పుడు చాలా తక్కువ బంతుల్లోనే సిక్సర్లు, ఫోర్లు బాదుతుంటే, రన్ రేట్ పెరగడం సహజం. ఇది ఒక ఓవర్ నుంచి వచ్చే పరుగుల సంఖ్యను కూడా ప్రభావితం చేస్తోంది. ఈ 18వ సీజన్‌లో, కేవలం 5 మ్యాచ్‌ల్లోనే ఇలా 20 సార్లు జరిగింది. బ్యాట్స్‌మెన్ ఒకే ఓవర్‌లో 20 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ సంఖ్య గత సీజన్‌లో 5 మ్యాచ్‌ల్లో 8 ఓవర్లకు మాత్రమే ఉంది. ఈ క్రమంలో బౌలర్లు ఎలాంటి ప్లాన్స్‌తో సిద్ధమవుతారో చూడాలి.



రితికా ముస్కాన్ మాన్సీ

## రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో..

# దుమ్ము రేపిన మహిళా రెజ్లర్లు

## రితికాకు రజతం, ముస్కాన్, మాన్సీకి కాంస్యాలు

**న్యూఢిల్లీ:** ఏషియన్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్ మహిళా రెజ్లర్లు దుమ్మురేపారు. జోర్డాన్‌లోని అమ్మాన్‌లో జరిగిన మహిళల 76 కిలోల విభాగంలో యువ రెజ్లర్ రీతికా హుడా రజతం దక్కించుకోగా, 59 కిలోల కేటగిరీలో ముస్కాన్, 68 కిలోల విభాగంలో మాన్సి కాంస్యాలు నెగ్గి భారత్‌కు ఒకే రోజు మూడు పతకాలు అందించారు. 22 ఏండ్ల రీతికా సెమీస్‌లో 10-0తో జపాన్ రెజ్లర్ నొడొక్ యమమొటొను మట్టి కరిపించి పసిడి పోరుకు అర్హత సాధించింది. హోరాహోరిగా జరిగిన ఫైనల్ పోరులో రీతికా 6-7తో కిర్గిస్థాన్ రెజ్లర్ ఐపెరి మెడెట్ చేతిలో ఓటమిపాలై రజతంతో సరిపెట్టుకుంది. ఇక మరో భారత్ రెజ్లర్ ముస్కాన్ విషయానికి వస్తే ఆరంభ బౌట్‌లో ఫిలిప్పీన్స్‌కు చెందిన అరియన్‌ను ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరింది. క్వార్టర్స్ ఫైనల్స్‌లో ఆమె జపాన్ రెజ్లర్ సకురా ఒనిషి చేతిలో ఓడినా రెపిచేజ్ ద్వారా కాంస్య పోరుకు దూసుకెళ్లింది. కీలక నిర్ణయాత్మక పోరులో ముస్కాన్ 4-0తో మంగోలియాకు చెందిన అల్జిజిన్‌ను ఓడించి కాంస్యం సాధించింది. ఇంకో భారత్ రెజ్లర్ మాన్సి కాంస్య పోరులో 12-2తో కజకిస్థాన్‌కు చెందిన ఇరినా కజ్యులినాపై టెక్నికల్ సుపిరియారిటీతో గెలిచి పతకం సొంతం చేసుకుంది.



## ఆసియా కప్ మహిళల ఫుట్‌బాల్..

# గ్రూప్ బిలో భారత్ టీమ్

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ మహిళల ఫుట్‌బాల్ క్వాలిఫయింగ్ టోర్నమెంట్ డ్రా విడుదలైంది. భారత జట్టుకు గ్రూప్ బి లో చోటు లభించింది. మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో డ్రా కార్యక్రమం జరిగింది. ఆసియా కప్ క్వాలిఫయింగ్ టోర్నీలో గ్రూప్ బి మ్యాచ్‌లకు జూన్ 23 నుంచి జూలై 5 వరకు థాయ్‌లాండ్ ఆతిథ్యమిస్తుంది. భారత్ తో పాటు, థాయ్‌లాండ్, మంగోలియా, తిమోర్లెస్తె, ఇరాక్ జట్లు గ్రూప్ బి లో ఉన్నాయి. గ్రూప్ విజేతవచ్చే ఏడాది ఆస్ట్రేలియాలో జరిగే ఆసియా కప్ ప్రధాన టోర్నమెంట్‌కు అర్హత సాధిస్తుంది. మొత్తం 34 జట్లను ఎనిమిది గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్ ఎ, గ్రూప్ బి లలో ఐదు జట్ల చొప్పున ఉన్నాయి. మిగతా ఆరు గ్రూపుల్లో నాలుగు జట్ల చొప్పున ఉన్నాయి. మొత్తం ఎనిమిది గ్రూప్‌ల విజేత జట్లు ఆసియా కప్ మహిళల ఫుట్‌బాల్ ప్రధాన టోర్నమెంట్‌కు అర్హత సాధిస్తాయి. ఆతిథ్య ఆస్ట్రేలియాతో పాటు, 2022 ఆసియా కప్‌లో తొలి మూడుస్థానాల్లో నిలిచిన చైనా, కొరియా, జపాన్ జట్లు ఇప్పటికే ఆసియా కప్-2026 టోర్నమెంట్‌కు నేరుగా అర్హత పొందాయి.

## పోరాడి ఓడిన యూకీ జోడీ



**న్యూఢిల్లీ:** రెండు వారాల క్రితం ఇండియన్ వెల్స్ మాస్టర్స్ సిరీస్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్ చేరిన భారత అగ్రశ్రేణి ఆటగాడు యూకీ బాంబ్రీ ఆఅడ్డంకిని అధిగమించలేక పోయాడు.

ఫ్లోరిడాలో జరిగిన పురుషుల డబుల్స్ విభాగం క్వార్టర్ ఫైనల్లో యూకీ బాంబ్రీ (భారత్)-పోర్చుగల్‌కు చెందిన నూనో బోర్జెస్ ద్వయం 6-7 (1/7), 6-3, 8-10తో సూపర్ టైబ్రేక్‌లో ఆరో సీడ్, బ్రిటన్‌కు చెందిన లాయిడ్ గ్లాస్‌పూల్-జూలియన్ క్యాష్ జోడీ చేతిలో పోరాడి ఓడిపోయింది. 90 నిమిషాల పాటు జరిగిన ఈమ్యాచ్‌లో యూకీ-బోర్జెస్ నాలుగు ఏస్‌లుసంధించి, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేశారు. తమ సర్వీస్‌ను ఒక్కసారి కూడా కోల్పోకుండా రెండో సెట్లో ప్రత్యర్థి జంట సర్వీస్‌ను ఒక్కసారి బ్రేక్ చేశారు. మరోవైపు గ్లాస్పూల్-జూలియన్ క్యాష్ తొమ్మిది ఏస్‌లు సంధించడంతో పాటు, నిర్ణాయక సూపర్ టైబ్రేక్‌లో కీలక దశలో పాయింట్లు నెగ్గి సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకున్నారు. ఇక క్వార్టర్ ఫైనల్లో ఓడిన యూకీ-బోర్జెస్ జోడీకి 65,000 డాలర్ల (రూ.55లక్షల73 వేలు) ప్రైజ్ మనీతో పాటు 180 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.



## ఓపెన్ టెన్నిస్ టోర్నీలో..

# అలెగ్జాండ్రా సంచలనం

## వరల్డ్ 2వ ర్యాంకర్ స్వియాటెక్‌పై విజయం

**న్యూఢిల్లీ:** అనామకురాలిగా బరిలోకి దిగి, రౌండ్ రౌండ్‌కూ సంచలనాలు సాధిస్తున్న ఫిలిప్పీన్స్ టీనేజర్ అలెగ్జాండ్రా ఇయాలా, మయామి ఓపెన్ ఉమెన్స్ టెన్నిస్-1000 ప్రీమియర్ టోర్నీలో సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. ఫ్లోరిడాలో జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 140వ ర్యాంకర్ ఇయాలా 6-2,7-5తో ప్రపంచ రెండో ర్యాంకర్, ఐదు గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గిన పోలాండ్ స్టార్ ప్లేయర్ ఇగా స్వియాటెక్‌ను బోల్తా కొట్టించి సంచలనం సృష్టించింది. 1 గంట 37 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఇయాలా ప్రత్యర్థి సర్వీస్‌ను ఎనిమిది సార్లు బ్రేక్ చేసి, తన సర్వీస్‌ను ఐదుసార్లు కోల్పోయింది. 19 ఏళ్ల ఇయాలా గత ఏడేళ్లుగా స్పెయిన్‌లోని రాఫెల్ నాదల్ అకాడమీలో శిక్షణ తీసుకుంటోంది. ఈ టోర్నీలో వైల్డ్ కార్డుతో అడుగుపెట్టిన ఇయాలా రెండో రౌండ్‌లో 2017 ఫ్రెంచ్ ఓపెన్ చాంపియన్ జెలెనా ఒస్టాపెంకో (లాత్వియా)పై 7-6 (7/2), 7-5తో గెలుపొందగా, మూడో రౌండ్‌లో 6-4, 6-2తో ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ చాంపియన్, ఐదో సీడ్ మాడిసన్ కీస్ (అమెరికా)ను కంగుతినిపించింది. ప్రిక్వార్టర్ ఫైనల్లో ఇయాలాకు పదో సీడ్ పౌలా బదోసా (స్పెయిన్) నుంచి వాకోవర్ లభించింది.

ఈ సందర్భంగా ఇయాలా మాట్లాడుతూ నమ్మశక్యంగా లేదు. నా సంతోషాన్ని మాటల్లో వర్ణించలేను. నా జీవితంలోనే ఇది గొప్పవిజయం అని వ్యాఖ్యానించింది. కాగా సెమీఫైనల్లో ఐదో సీడ్, అమెరికాకు చెందిన జెస్సికా పెగూలాతో ఆడనున్న ఇయాలా ఇందులో కూడా విజయం సాధిస్తే మయామి ఓపెన్లో వైల్డ్ కార్డుతో బరిలోకి దిగి ఫైనల్ చేరుకున్న తొలి క్రీడాకారిణిగా గుర్తింపు పొందుతుంది.

# వాట్సప్ మేసేజ్‌లతో రూ.90 కోట్లు రికవరీ

**న్యూఢిల్లీ, మార్చి 28:** పన్ను ఎగవేతదారులు, ఆర్థిక నేరగాళ్లపై ఉక్కు పాదం మోపేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అందులో భాగంగా ఎన్‌క్రిప్టెడ్ సందేశాలు, ఇ-మెయిల్స్‌ను యాక్సెస్ చేసే వెసులుబాటును పన్ను అధికారులకు కల్పించే ఆదాయపు పన్ను బిల్లు 2025ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్థించారు. అక్రమ సిండికేట్ నుంచి రూ.90 కోట్లకుపైగా క్రిప్టోకరెన్సీకి సంబంధించిన ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి వాట్సాప్ సందేశాలను డీక్రిప్ట్ చేయడం ఎంతో తోడ్పడిందని గుర్తుచేశారు. కొత్త ఆదాయ పన్ను బిల్లులోని నిబంధనలపై పార్లమెంట్‌లో ఆమె మాట్లాడారు. ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్ ఛానళ్ల దుర్వినియోగం పెరుగుతోందని, మనీలాండరింగ్, పన్ను ఎగవేత వంటి కార్యకలాపాల కోసం నేరగాళ్లు వాట్సాప్ వంటి ప్లాట్‌ఫామ్‌లను ఎక్కువగా ఆశ్రయిస్తున్నారని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. 1961 ఆదాయపు పన్ను చట్టంలో ఫిజికల్ బుక్స్ ఆఫ్ అకౌంట్, లెడ్జర్లు, మాన్యువల్ రికార్డుల గురించే ప్రస్తావించారు. డిజిటల్ రికార్డులను ప్రస్తావించలేదు. ఫిజికల్ లెడ్జర్లను చూపించినప్పటికీ డిజిటల్ రికార్డులు ఎందుకు అవసరమని కొందరు ప్రశ్నించవచ్చు. అయితే ఇది ఎంతో అవసరం. ఈ రెండింటి మధ్య లోటును పూడ్చడమే కొత్త బిల్లు లక్ష్యం అని ఆమె పార్లమెంట్‌లో అన్నారు. ఎన్‌క్రిప్టెడ్ మెసేజ్‌లు, మొబైల్ ఫోన్లలోని వివ రాలు స్కాన్ చేయడం ద్వారా ఆదాయపు పన్ను అధికారులు ఇప్పటికే రూ.250 కోట్లు లెక్కల్లోకి రాని నిధులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. రూ.200 కోట్ల బోనస్ బిల్లులకు పాల్పడిన సిండికేట్లు, తప్పుడు పత్రాలతో భూముల అమ్మకంలో మూలధన లాభాలను తారుమారు చేసిన ఉదంతాలున్నాయి. ఇవి వాట్సాప్ ద్వారా బట్టబయల య్యాయి. లెక్కల్లోకి రాని లావా దేవీలను ట్రాక్ చేయడానికి గూగుల్‌మ్యాప్స్ హిస్టరీలను కూడా ఉపయోగించాం. బినామీ ఆస్తులను గుర్తించడానికి ఇన్‌స్టాగ్రామ్‌లోని ప్రొఫైల్స్ సహాయపడ్డాయి అని ఆమె అన్నారు. అయితే ఎన్‌క్రిప్టెడ్ సందేశాలు ఎలాయాక్సిస్ అయ్యాయో మాత్రం ఆమె వివరించలేదు. ప్రపంచవ్యాప్తంగా మూడు బిలియన్ల మంది యూజర్లు ఉన్నారని చెప్పుకునే మెటా యాజమాన్యంలోని వాట్సాప్ కేంద్ర ప్రతిపాదిత చట్టంపై స్పందించలేదు. మెటా ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ సందేశాలను షేర్ చేసుకునేందుకు వీలు కల్పిస్తుంది. అంటే మీరు కమ్యూనికేట్ చేస్తున్న వ్యక్తికి, మీకు మధ్య వ్యక్తిగత సందేశాలను షేర్ చేస్తుంది. దీన్ని సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఎవరూ చదవలేరు. వినలేరు. షేర్ చేయలేరని కంపెనీ గతంలోతెలిపింది. కానీ ఈడేటాను ప్రభుత్వం ఎలా ఉపయోగించిందో తెలియాల్సి ఉంది.



# బ్రిటన్‌కు లక్ష్మీ మిట్టల్ గుడ్‌బై!

**లండన్, మార్చి 28:** ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్సెలార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్ మూడు దశబ్దాలుగా అక్కడే నివసిస్తోన్న ఆయన కొత్త ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో బ్రిటన్‌ను వీడాలని అనుకుంటున్నట్లు సమాచారం. ఆయనతో పాటు పలువురు సంపన్నులు కూడా అదే యోచనలోఉన్నారు. నాన్‌డోమ్ పన్ను విధానాన్ని రద్దు చేయాలని బ్రిటన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ పన్ను విధానం కింద యూకే నివాసితులు విదేశాల్లో సంపాదించిన ఆదాయంపై బ్రిటన్ ప్రభుత్వానికి ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. 226సంవత్సరాల నుంచి ఈ పన్ను వెసులుబాటు ఉంది. అయితే ఇప్పుడు ఈవిధానాన్ని తొలగించాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. ఇది అక్కడ నివాసం ఉంటున్న సంపన్నులను ఆలోచనలో పడేసింది. వారు యూకేను వీడి పన్ను మినహాయింపులకు స్వర్గధామంగా ఉండే ఇతర దేశాలపై దృష్టిసారించేలా చేసింది. ఈ జాబితాలో ఉన్న స్టీల్‌దిగ్గజం లక్ష్మీమిట్టల్ ఈ ఏడాదిలోపు తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని మీడియా కథనం పేర్కొంది. సండే టైమ్స్ రిచ్ లిస్ట్ గత ఏడాది విడుదల చేసిన జాబితా ప్రకారం మిట్టల్ సంపద 14.9 బిలియన్ పౌండ్లుగా ఉంది. ఆ జాబితాలో ఆయన ఏడో స్థానంలో నిలిచారు. ఐరోపా,అమెరికాలో ఆయనకు ఎన్నో విలువైన ఆస్తులు ఉన్నాయి. లండన్‌లోని ప్రఖ్యాత కెన్సింగ్టన్ ప్యాలెస్ గార్డెన్స్ ప్రాంతంలో ఆయనకు ఒక విలాస భవంతి ఉంది. ప్రస్తుతం ఆయన దుబాయ్‌లో పెట్టుబడులు పెడుతున్నారని ఆ కథనం వెల్లడించింది. ప్రస్తుతం యూకేలో పన్నుమినహాయింపులు రద్దు చేయదంతో ఇప్పుడు లక్ష్మీ మిట్టల్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, స్విట్జర్లాండ్, ఇటలీలో ఏదోఒకదానికి మకాం మార్చాలనుకుంటు న్నారని తెలుస్తోంది. స్టీల్ ఉత్పత్తిలో ఆర్సెలార్ మిట్టల్ ప్రపంచంలోనే రెండోస్థానంలో ఉంది. 24బిలియన్ యూరోలవిలువైన ఆ సంస్థలో మిట్టల్ కుటుంబానికి 40శాతం వాటాఉంది. 2021లోలక్ష్మీమిట్టల్ సీఈఓగా దిగిపోవడంతో ఆయన కుమారుడు ఆదిత్య మిట్టల్ ఆ బాధ్యతలు స్వీకరించారు. అయితే సంపన్నులు దేశాన్ని వీడటం ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుందని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే, బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సునాక్ అక్షతా మూర్తికి ఈపన్నుల సెగతగిలిన సంగతి తెలిసిందే. ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు నారాయణమూర్తి కుమార్తె అయిన అక్షతామూర్తి, బ్రిటన్‌కు వెలుపల సంపాదించిన సొమ్ముపై పన్నులు చెల్లించట్లేదని సునాక్‌పై ఆయన ప్రత్యర్థులు ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే.



## సోమవారం ప్రత్యేక క్లియరింగ్ సెషన్

**న్యూఢిల్లీ, మార్చి 28:** ఏప్రిల్ ఒకటి నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానున్న వేళ బ్యాంకులకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక ఆదేశాలు జారీచేసింది. మార్చి 31న ఆర్థిక సంవత్సరం ముగింపు నేపథ్యంలో ఆ రోజు నిర్వహించే ప్రత్యేక క్లియరింగ్ కార్యకలాపాల్లో అన్ని బ్యాంకులు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించింది. ఆర్థిక సంవత్సరం ముగితంపు రోజే ప్రభుత్వ ఆదాయం, చెల్లింపులు పూర్తవ్వాల్సి ఉంటుంది. అందుకే ఆ లావాదేవీలు నిర్వహించే బ్యాంకులు విధులు నిర్వర్తించేలా ఆర్‌బిఐ నిర్ణయం తీసుకుంది. ఒక్క బ్యాంకులే కాదు, ఈ నెల 29, 30, 31వ తేదీల్లో దేశవ్యాప్తంగా ఆదాయపు పన్ను విభాగం, సిజిఎస్‌టి కార్యాలయం పనిచేయనున్నాయి. సోమవారం రంజాన్ ఉన్నప్పటికీ, ఈ నెల 31తో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఆయా కార్యాలయాలు పనిచేస్తాయి. పెండింగ్‌లో ఉన్న పన్ను సంబంధిత లావాదేవీలను చెల్లింపుదార్లు పూర్తి చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్యాంకింగ్ వర్గాలు తెలిపాయి.



# వాణిజ్యం

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

## ఈ ఏడాది 5% లాభాలు పంచిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, మార్చి 28:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి ట్రేడింగ్ రోజును దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగించాయి. సెన్సెక్స్ 191 పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ 72 పాయింట్లు కోల్పోయింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై ప్రకటన చేయనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ముఖ్యంగా ఐటి, ఆటో మొబైల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలపై ప్రభావం చూపించింది. సెన్సెక్స్ ఉదయం 77,690.69 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 77,185.62-77,766.70 పాయింట్ల వద్ద ట్రేడయింది. చివరికి సెన్సెక్స్ 191.51 పాయింట్లు నష్టపోయి 77,414.92 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 72.60 పాయింట్లు నష్టపోయి 23,519.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.85.48గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, మారుతి సుజుకీ, ఇన్ఫోసిస్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా మోటార్స్, నెస్లే ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3077 డాలర్ల వద్ద కొనసాగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివర్లో సూచీలు నష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, ఇన్వెస్టర్లకు మాత్రం 5శాతానికిపైగా రెండు సూచీలు ప్రతిఫలాన్ని ఇచ్చాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 7.48శాతం, నిఫ్టీ స్మాల్ క్యాప్ 5.4శాతం చొప్పున లాభాలను నమోదు చేశాయి. శని, ఆదివారాలతో పాటు రంజాన్ సందర్భంగా సోమవారం మార్చి 31 మార్కెట్లకు సెలవు.



# 3% తగ్గిన హోమ్ లోన్స్

**ముంబై, మార్చి 28:** గృహ రునాలు డిసెంబరు త్రైమాసికంలో సంఖ్యాపరంగా చూస్తే 9శాతం తగ్గాయి. విలువపరంగా చూస్తే 3శాతం క్షీణించినట్లు క్రెడిట్ బ్యూరో సంస్థ ట్రాన్స్ యూనియన్ సిబిల్ వెల్లడించింది. ఎక్కువ రిస్క్‌తో కూడిన వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డుల్లోనూ రుణాల సంఖ్య తగ్గినట్లు తన తాజా నివేదికలో పేర్కొంది. అన్ సెక్యూర్డ్ రుణాల విషయంలో దూకుడు తగ్గించి, నిదానంగావెళ్లాలంటూ ఆర్‌బిఐ బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలను కొన్ని త్రైమాసికాలుగా సూచించడాన్ని ఈ నివేదిక ప్రస్తావించింది. అదే సమయంలో సెక్యూర్డ్ రుణ విభాగం, ఆర్థిక వ్యవస్థలో ముఖ్య పాత్ర పోషిస్తూ, బ్యాంక్‌లకు కీలకంగా ఉన్న గృహరుణాల్లోనూ స్తబ్దత నెలకొనడాన్ని ఈ నివేదిక ప్రముఖంగా ప్రస్తావించింది. గృహ రుణాల్లో బాకీలు క్రితం యేడాది ఇదే త్రైమాసికానికి 15 శాతంగా ఉంటే, అవి 2024 డిసెంబర్ త్రైమాసికం చివరికి 13శాతానికి తగ్గినట్లు తెలిపింది. రుణవితరణపరంగా 2024 అక్టోబరు- డిసెంబరు కాలం రెండేళ్లలోనే అతి తక్కువ డిమాండ్‌ను చూసినట్లు పేర్కొంది. మెట్రోల్లో రుణ విచారణలు తగ్గాయి. చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో పెరిగాయి. మొదటిసారి రుణ గ్రహీతలు, ప్రధాన కస్టమర్లకు రుణ వితరణ 2023 డిసెంబరు త్రైమాసికంలో 21శాతం ఉంటే, 2024 డిసెంబరు చివరికి 17శాతానికి తగ్గింది. ఎన్‌టిసి రుణ గ్రహీతల్లో 41శాతం మంది జెనరేషన్ జెడ్ వారు కావడం విశేషం. క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత రుణాలు, కన్జ్యూమర్ డ్యూరబుల్స్ రుణాలను వీరు ఎక్కు వగా తీసుకున్నారు.



# బిఎస్ఇ షేర్లు 17% జంప్

**ముంబై, మార్చి 28:** ప్రముఖ స్టాక్ ఎక్స్ఛేంజీ బిఎస్ఇ షేర్లు శుక్రవారం ట్రేడింగ్ సెషన్‌లో పరుగులు పెట్టాయి. ఎఫ్అండ్ఓ కాంట్రాక్ట్‌ల గడువు రోజును మార్చాలనే నిర్ణయాన్ని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ) వాయిదా వేస్తున్నట్లు ప్రకటించడమే ఇందుకు కారణం. దీంతో బిఎస్ఇ షేర్లు ఇంట్రాడేలో ఏకంగా 17 శాతం పెరిగాయి. వారాంతపు, నెలవారీ, త్రైమాసిక కాంట్రాక్ట్‌ల గడువును గురువారం నుంచి సోమవారానికి మార్చాలని ఎన్ఎస్ఇ తొలుత నిర్ణయించింది. ఈ నేపథ్యంలో సెక్యూరిటీ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) కన్సల్టేషన్ పేపర్‌ను విడుదల చేసింది. గడువు తేదీని మార్చే ప్రణాళికను కొనసాగించవద్దని, ప్రస్తుతానికి యథాతథ స్థితిని కొనసాగించాలని సూచించింది. దీంతో తాజా ప్రణాళికను వాయిదా వేయాలని ఎన్ఎస్ఈ నిర్ణయించుకుంది. ఈ ప్రకటనతో బిఎస్ఇ షేర్లు లాభాల బాట పట్టాయి. ఈ షేర్లు 16.6 శాతం లాభంతో రూ.5,466 వద్ద ట్రేడవుతున్నాయి. ఎఫ్అండ్ఓ కాంట్రాక్ట్‌ల గడువు సోమవారానికి మార్చాలనే ప్రణాళికను ఎన్ఎస్ఈ ప్రకటించిన సమయంలో బిఎస్ఇలో లిక్విడిటీ తగ్గిపోతుందనే భయాందోళనలు నెలకొన్నాయి. ఈ కారణంగా ఆ రోజు ట్రేడింగ్ సెషనల్లో షేర్లు 9 శాతం కుప్ప కూలాయి. ప్రస్తుతం బిఎస్ఇ కాంట్రాక్ట్ గడువు మంగళవారం ఉండగా, ఎన్ఎస్ఇ ఎక్స్‌పైరీ గురువారంగా ఉంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.